# జీసస్ అసలు సందేశం

## ( رسالة عيسى الصحيحة )

[ తెలుగు – Telugu – تلغو ]

Dr. ఎ. బి. ఫిలిఫ్స్ Ph.D.

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్

2010 - 1431

islamhouse.com

# ( رسالة عيسى الصحيحة )

« باللغة التلغو »

د. بلال فليبس

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

2010 - 1431

islamhouse.com

رسالة عيسى الصحيحة

# జీసస్ అసలు సందేశం


రచయిత

## డాక్టర్ ఎ. బి. ఫిలిప్స్

**(PhD Theology, University of Wales, U.K.)**

1428h
1546

First Edition, 1428/2007

© Copyright. All rights reserved for the author. This book may be reproduced for charitable purpose only.

We would like to express our sincere appreciation to those who contributed to the publication of this book. May Allah reward them for their efforts. If you have any corrections, commments or questions about this publication, please feel free to contact us to the below email address:

teluguwebmaster@gmail.com

**Written by:** Dr A.B. Phillips Ph.D (Theology, U.K.)

**Translated by:** **Muhammed Kareemullah**

**Reveiwed by:** Divya Quran Educational Foundation

**Published by:**

The Islamic Propagation Office in Rabwah

Tel. +4454900 - 4916065

Email: **teluguwebmaster@gmail.com**

**www.islamhouse.com**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | పరిచయం | 5 |
| 1 | దివ్యగ్రంథాలు | 8 |
| | ప్రామాణిక వ్రాత పత్రాలు | 9 |
| | ఇంగ్లీషు బైబిల్ సవరణలు | 13 |
| | గ్రంథకర్తృత్వం | 18 |
| | తౌరాహ్ | 18 |
| | అపోక్రైప | 22 |
| | గోస్పెలు | 23 |
| | పరస్పర వ్యతిరేక వచనాలు | 27 |
| | పాత నిబంధన | 28 |
| | క్రొత్త నిబంధన | 30 |
| | దివ్యఖుర్ఆన్ | 35 |
| | శాస్త్రీయ అధ్యయనం | 37 |
| | ఖుర్ఆన్ వచనాల ప్రామాణికత | 38 |
| 2 | జీసస్ - వ్యక్తిత్వం | 42 |
| | జీసస్ - ఒక సందేశహరుడు, ఒక ప్రవక్త | 42 |
| | జీసస్ – ఒక మానవుడు | 43 |
| | అద్భుత జన్మ | 47 |
| | మహిమలు | 48 |
| | జీసస్ దైవత్వానికి నిదర్శనం? | 51 |
| | అల్ఫా మరియు ఒమెగా | 51 |
| | భూలోకంలో రాకముందే ఉనికిలో ఉండటం | 52 |
| | దేవుడి కుమారుడు | 54 |
| | దేవుడి అవతారం | 59 |
| | జీసస్ ఆరాధనలు స్వీకరించటం | 61 |
| | ఆరంభంలోని ‘వాక్కు’ | 64 |
| | పురాతన ఆలోచనలు | 69 |
| | ఆధునిక ఆలోచనలు | 73 |

3 దివ్యసందేశం 78
సమర్పణ 78
ధర్మశాసనం 79
ఏకదైవత్వం 82
ముస్లిమేగాని 'ముహమ్మదీయుడు' ఏమాత్రం కాదు 88
విగ్రహం – చిత్రపటం 89
భవిష్యవాణి 91

4 జీసస్ జీవిత విధానం 96
యేసు జీవితం 98
సుంతి (ఒడుగులు) 99
పందిమాంసం 101
రక్తము 103
మద్యపానం 105
పరిశుభ్రం చేసుకోవటం 107
సజ్దా చేయటం 108
మేలి ముసుగు 109
సలాం – అభివాదం 113
విధిదానం 115
ఉపవాసం 116
వడ్డీ 118
బహుభార్యాత్వం 119
ముగింపు 122
యేసు పునరాగమనం 124

Bibliography 127

# పరిచయం

నేటి ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజలు అనుచరిస్తున్న ధర్మాలు రెండు - అవి క్రైస్తవ ధర్మం మరియు ఇస్లాం ధర్మం. ఈ రెండింటి మధ్య ఏసుక్రీస్తు ఉమ్మడి అనుసంధానం (common link) గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాబోయే పేజీలలో ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశం మరియు ఆయన వ్యక్తిత్వం గురించి జరగే చర్చ ప్రత్యేకంగా ఈ అనుసంధానం (link) పైనే ఆధారపడి ఉన్నది. దీని ద్వారా ముస్లింలు మరియు క్రైస్తవులు, ఉమ్మడిగా ఏసుక్రీస్తు యొక్క మహత్యాన్ని మరియు ఆయన సందేశం యొక్క ప్రాధాన్యతను సరిగ్గా అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాము.

అయితే, ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశాన్ని ఖచ్చితంగా గుర్తించాలనే ఈ లక్ష్యాన్ని మధ్యలో వదిలివేయక, ఈ పరిశోధన చివరి వరకూ ఏకాగ్రతతో అనుసరించ వలెను. భావోద్వేగాలకులోనై, సత్యాన్ని గుర్తించలేని అంధులుగా మారకుండా జాగ్రత్త పడవలెను. మనం అన్ని విషయాలను తప్పకుండా నిష్పక్షపాత న్యాయదృష్టితో పరిశీలించి, సర్వలోక సృష్టికర్త సహాయంతో అసత్యాల నుండి అసలు సత్యాన్ని గ్రహించటానికి శాయశక్తులా ప్రయత్నించుదాము.

మొత్తం ప్రపంచంలోని రకరకాల అసత్య ధర్మాలను, మూఢ విశ్వాసాలను మరియు వాటికి రక్షణ కల్పిస్తున్న వాటి అనుచరుల ఉత్సాహాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే, తమ విశ్వాసాలకు గ్రుడ్డిగా అంకితం చేసుకోవటం వలన, ఈ ప్రజలు తాము అనుసరిస్తున్న ధర్మం గురించిన మూలాంశాల్ని అసలు గుర్తించలేక పోతున్నారనే యదార్థం మన ముందుకు వస్తుంది. అంతేకాక, మొండితనంతో కూడిన వారి పిడివాదం సాధారణంగా జ్ఞానబోధనల వివేచనాత్మక అవగాహనపై ఆధారపడక, బలమైన సంస్కృతీ - సంప్రదాయాలు

మరియు భావోద్వేగపు ప్రాబల్యాలపై ఆధారపడి ఉంటుంది. ఒక ప్రత్యేక వంశంలో లేక సమాజంలో క్రమంగా పెరగటమనేది, వాటి ప్రభావం అంత బలంగా ఉండటానికి ఒక కారణంగా భావించ వచ్చును. ఆ సామాజిక మూఢవిశ్వాసాలనే గట్టిగా విశ్వసించటం మరియు ఆచరించటం ద్వారా తాము సత్యమార్గాన్ని అనుసరిస్తు న్నామని వారి దృఢనమ్మకం.

ఏదైనా విషయంలోని సత్యాసత్యాలు కనిపెట్టాలంటే దానిని న్యాయంగా, తర్కబద్ధంగా క్రమపద్ధతిలో పరిశోధించ వలెను. మొదట దాని సాక్ష్యాధారాల ప్రామాణికతను పరిశీలించవలెను. ఆ తరువాత సర్వలోక సృష్టికర్త ప్రసాదించిన బుద్ధీ, వివేకంతో దానిలోని వాస్తవాన్ని గుర్తించవలెను. ఇదే సత్యాన్వేషణ యొక్క అసలైన పద్ధతి. భౌతిక ప్రపంచంలో మానవులకూ మరియు జంతువులకూ మధ్యనున్న ముఖ్యమైన భేదం - సహజ సిద్ధంగా, స్వచ్ఛంగా వ్యవహరించే వారి బుద్ధీ, వివేకములే. కాబట్టి, అసలు నిజం ఏమిటో నిర్ధారించుకున్న తరువాత, మనం విధిగా, ఉత్సాహంగా దానికి అంకితం చేసుకోవలెను. అవును! ఉత్సాహంగా అంకితం చేసుకోవ డానికి కూడా ఒక స్థానం ఉన్నది. అసలు నిజం గురించి సరైన అవగాహన కలిగిన తరువాతనే భావోద్రేకపు అంకితభావం కలుగు తుంది. అలాంటి ప్రోత్సాహకర అంకితభావం అవసరమైనదే. ఎందుకంటే విషయాన్ని సరిగ్గా గ్రహించారనే దానికి అది ఒక సాక్ష్యం. ఎపుడైనా ఎవరైనా ఏదైనా విషయంలోని నిజాన్ని పూర్తిగా మరియు సరిగ్గా అర్థం చేసుకుంటారో, అపుడే వారు ఆ నిజాన్ని మానసికంగా మరియు ఆధ్యాత్మికంగా బలపరచటానికి సిద్ధపడతారు.

రాబోయే పేజీలలో ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశం మరియు ఆ ఏకైక సృష్టికర్త సందేశాన్ని మాత్రమే అనుసరించాలని కోరుకునే వారితో ఆయన యొక్క సంబంధం గురించి, బుద్ధి-వివేకం మరియు ఆధ్యాత్మికతల దృష్టికోణాలలో క్షుణ్ణంగా పరిశీలించటం జరుగుతుంది.

**డాక్టర్ ఎ. బి. ఫిలిప్స్.**

1989.

# 1. దివ్యగ్రంథాలు

'ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశం' అనే ఈ విషయంలో రెండు ముఖ్యభాగాలున్నాయి. 1. ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశం మరియు 2. ఏసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వం. ఈ రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉన్నది. ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశాన్ని అర్థం చేసుకోవాలంటే, ముందుగా ఆయనెవరో తెలుసు కోవాలి. అలాగే ఆయనెవరో అర్థం చేసుకోవాలంటే, ఆయన యొక్క సందేశాన్ని గుర్తించటం మరియు గ్రహించటం తప్పనిసరి.

ఏసుక్రీస్తును మరియు ఆయన సందేశంలోని అసలు విషయాన్నీ గుర్తించడానికి వీలు కల్పించే మార్గాలు రెండు; మొదటిది – ఆ కాలపు లిఖిత పత్రాలు మరియు అవశేషాల ఆధారంగా ఆధునిక చరిత్రకారులు తయారు చేసిన చారిత్రక రికార్డులపై ఆధారపడి ఉన్నది. రెండోది – దివ్యగ్రంథాలలో తెలుప బడిన సమాచారం పై ఆధారపడి ఉన్నది.

వాస్తవానికి, ఏసుక్రీస్తు అంటే ఎవరో మరియు ఆయన బోధించిన సందేశం ఏమిటో తెలియజేసే చారిత్రక ఆధారాలు అతి తక్కువగా ఉన్నాయి. ఆనాటి అధికారిక చరిత్ర పుటలలో ఏసుక్రీస్తు గురించి అస్సలు లిఖించబడలేదు. బైబిలు పండితుడైన ఆర్. టి. ఫ్రాన్సు ఇలా వ్రాసినారు "మొదటి శతాబ్దపు ఏ శాసనంలోనూ ఆయన గురించి పేర్కొనబడలేదు. ఆయనతో ప్రత్యేక సంబంధం ఉన్న ఏ వస్తువూ లేక ఏ భవనమూ మిగల లేదు."[1] ఈ వాస్తవికత కొందరు పాశ్చాత్య చరిత్రకారులను 'ఏసుక్రీస్తు అసలేనాడూ ఈ భూమిపై జీవించి ఉండలేదు' అనే తప్పుడు వాదన వైపు తీసుకొని

---

[1]. Time, డిసెంబరు 18, 1995, 46వ పేజీ.

పోయినది. కాబట్టి, ఏసుక్రీస్తునూ మరియు ఆయన యొక్క బృహత్కార్యాన్నీ సంబోధించిన దివ్యగ్రంథాలపైనే ముఖ్యంగా ఈ పరిశోధన ఆధారపడ వలసి వచ్చినది. ఇస్లాం మరియు క్రైస్తవ ధర్మాలు గుర్తించిన దివ్యగ్రంథాలు మాత్రమే ఇక్కడ పరిగణలోనికి తీసుకోబడినాయి. అయితే, ఈ దివ్యగ్రంథాలలోని విషయాలను పరిశీలించే ముందు వాటి ప్రామాణికతను నిర్ధారించు కోవలసి ఉన్నది – ఆ లిఖిత నిదర్శనాలు విశ్వసనీయ మూలాధారాలేనా లేక మానవులు రచించిన గాథలు, బూటకాలా - లేక రెండూ కలిసున్న కలుషిత మిశ్రమములా? పాతనింబంధనలు మరియు క్రొత్త నిబంధనలు దివ్యంగా అవతరించిన గ్రంథాలేనా? అవి అవతరించిన అసలు రూపంలోనే నేటికీ మిగిలి ఉన్నాయా? ఖుర్ఆన్ ప్రామాణికమైనదేనా?

బైబిలు మరియు ఖుర్ఆన్ లు సృష్టికర్త యొక్క దివ్యవచనాలుగా గుర్తించబడాలంటే, అవి ఎలాంటి వ్యత్యాసములూ లేనివై ఉండటం తప్పనిసరి. వాటిలోని విషయాల గురించి మరియు వాటి గ్రంథకర్తల గురించి ఎలాంటి సందేహాలకూ తావివ్వనివై ఉండవలెను. ఇలాంటి పరిపూర్ణత ఆధారంగానే పాత నిబంధనలలో, క్రొత్త నిబంధనలలో మరియు ఖుర్ఆన్ లో తెలుపబడిన ఏసుక్రీస్తు యొక్క అసలు సందేశం మరియు ఏసుక్రీస్తు వ్యక్తిత్వం గురించిన విషయాలు ప్రామాణికమైన మూలాధారాలుగా పరిగణించబడతాయి.

## ప్రామాణిక వ్రాతపత్రాలు (authentic manuscripts)

బైబిలులోని అనేక విషయాల ప్రామాణికత సందేహాస్పదంగా ఉందని క్రైస్తవ ధర్మంలోని వివిధ శాఖలకు, వివిధ వర్గాలకు చెందిన చాలా మంది పండితులు బహిరంగంగానే ఇలా ప్రకటించియున్నారు.

"The Myth of God Incarnate" అనే పుస్తక పీఠికలో దాని ఎడిటరు ఇలా వ్రాసినారు: "మానవ పరిజ్ఞాన అభివృద్ధికి జవాబుగా 19వ శతాబ్దంలో పాశ్చాత్య క్రైస్తవం క్రొత్తగా రెండు ప్రధాన సవరణలు చేసింది – 1. మానవుడిని ప్రకృతిలోని ఒక భాగంగా మరియు జీవిత పరిణామ సృష్టి సిద్ధాంతాన్ని అనుసరించి ఈ భూమిపై ఉనికిలోనికి వచ్చిన వానిగా స్వీకరించినది. 2. బైబిలు గ్రంథాలు వేర్వేరు మానవులచే వివిధ పరిస్థితులలో వ్రాయబడినవి అనీ మరియు వాటిని ప్రామాణికమైన దివ్యవాణులుగా ఆమోదించ లేమనీ అంగీకరించినది.[1]"

న్యూస్ వీక్ Newsweek[2] లోని 'O Lord Who Wrote Thy Prayer?' వ్యాసం ఇలా తెలుపుతున్నది - అమెరికాలోని ప్రసిద్ధ రోమన్ కాథలిక్ బైబిలు పండితులతో సహా ప్రధాన ప్రొటెస్టెంటు వర్గాలకు చెందిన ధార్మిక పండితుల ఒక సమూహం క్రొత్త నిబంధన యొక్క మొదటి చేతివ్రాత ప్రతిని క్షుణ్ణంగా పరిశీలించి, చివరికి ఇలా తీర్మానించినది – "Lord's prayer"[3] అనే పదాలలో "ఫాదర్" అనే పదం మాత్రమే ఏసుక్రీస్తుకు ఖచ్చితంగా వర్తించబడగలదు. బాగా అధ్యయనం చేసిన ఈ చర్చ్ పండితుల అభిప్రాయం ప్రకారం క్రైస్తవుల అత్యంత ముఖ్యమైన ప్రార్థనలోని "our father (మా తండ్రీ)" అనే ఆరంభపు పదసమూహం తరువాత వచ్చిన పదాలన్నీ అనేక శతాబ్దాల తర్వాత తొలి గోస్పెలు[4] వ్రాతప్రతులను నకలు చేసిన చర్చ్ లేఖకులచే జతచేయబడినాయి.

---

[1]. The Myth of God Incornate, p.ix
[2]. October 31, 1988, p.44.
[3]. Luke 11:2 and Matthew 6:9-10.
[4]. గోస్పెల్ (gospel) అనే పదం ఆంగ్లో – సాక్సన్ పదమైన god - spell నుండి ఉద్భవించినది. దీని అర్థం - మంచి కథ. లాటిన్ ఎవాంజెలియమ్ మరియు గ్రీకు ఎవాంజెలియమ్ ల వ్యాఖ్యానం ప్రకారం దీని అర్థం శుభవార్త లేక మంచి పలుకు. (The New Encyclopedia Britanica, vol. 5, p. 379).

ఒక బైబిల్ పండితుల సమూహపు ప్రకటనను U.S.News & World Report ఇలా ఉల్లేఖించినది – గోస్పెల్ లో జీసస్ సంభోదింపబడిన విశేష పదాలలో 80% కంటే ఎక్కువ పదాలు అసత్యపు పదాలు, కట్టుకథలు (apocryphal)[1] కావచ్చు. వాటిలో అంతిమ రాత్రి భోజన సమయంలోని జీసస్ పలుకులు Eucharistic[2] speech (తీసుకో, తిను, ఇది నా శరీరం....) కూడా ఉన్నాయి మరియు ప్రతి పదాన్ని ఆయన శిలువ పైనుండే పలికాడని అంటారు.[3]

లీడ్స్ విశ్వవిద్యాలయంలోని ధర్మశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జె.కె. ఎల్లియట్ (Dr. J.K. Elliott) వ్రాసిన 'checking the Bible's Roots' అనే వ్యాసం ఇంగ్లండుకు చెందిన 'ది టైమ్స్' (The Times, London) పత్రికలో ప్రచురించబడినది. అందులో ఆయన ఇలా పేర్కొన్నారు: "మొత్తం క్రొత్త నిబంధన లేదా దానిలో అధిక భాగం - దాని అసలు మాతృ భాషలో 5,000 కంటే ఎక్కువ వ్రాత పత్రాలలో ఉన్నది. వీటి కాలం 2వ శతాబ్దం నుండి ప్రింటింగు కనుగొనబడినంత వరకు వ్యాపించి ఉన్నది. వీటిలోని ఏ రెండు ప్రతులూ పూర్తిగా ఒకదాని నొకటి పోలి, సమంగా లేవు. చేతివ్రాత పత్రాల నుండి నకలు చేయటంలో కాకతాళీయంగా తప్పులు దొర్లటం సహజం. ఏదేమైనా, సజీవంగా ఉన్న ధార్మిక వ్రాతల నుండి నకలు చేసిన వారు తమకు మంచిగా అనిపించని వాటిని బుద్ధిపూర్వకంగా కావాలని వదిలివేయడం గానీ లేదా మార్చివేయడం గానీ

[1]. Apocryphal: సిసలైనది కాకపోవచ్చు, స్వచ్ఛమైనది కాకపోవచ్చు. అసత్యమైనది, అబద్ధమైనది, కల్పితమైనది. (oxford Advanced Learner's Dictionary, p. 45).

[2]. Eucharist యూకరిష్టు అంటే ఏసుక్రీస్తు యొక్క అంతిమ రాత్రి భోజనాన్ని ఆధారంగా చేసుకుని క్రైస్తవులు జరుపుకునే పండుగలోని రొట్టె మరియు మద్యపానం.

[3]. July 1, 1991, p. 57.

చేయడమనేది ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. అంతేగాక, నకలు చేసేవారిలో వివరణాత్మక వ్యాఖ్యలు (glosses[1]) జతచేసే ధోరణి ఎలాగూ ఉంటుంది. క్రొత్త నిబంధన తొలిదశలో అది ప్రామాణికంగా ఇంకా నిలదొక్కుకొనక ముందే, దానిలో అనేక బుద్ధిపూర్వక మార్పులు చేర్పులు జరిగినవి."

ఆ వ్యాస రచయిత ఇంకా ఇలా తెలిపినారు "ఏ చేతివ్రాత ప్రతిలోనూ మార్పులు, చేర్పులకు గురికాని అసలు సంపూర్ణ మూలవాక్యం లేదు." మరియు "ఎవరైనా ఈ వ్రాత పత్రాలలో నుండి ఏ వ్రాత ప్రతినీ అసలు సిసలైనదిగా ఎంచుకోలేరు మరియు దాని వాక్యాల పదాలపై 'అవి పూర్తిగా అసలు రచయిత యొక్క అసలు మూలపదాలే' అని అస్సలు నమ్మలేరు."

ఆయన ఇంకా ఇలా వ్రాసినారు: "నేటికీ సజీవంగా ఉన్న వేలకొలది వ్రాత పత్రాలలో (extant manuscripts[2] లలో) దేనిలోనో ఒకదానిలో అసలు మూలవాక్యాలు ఇంకా మిగిలి ఉన్నాయని ఒకవేళ ఎవరైనా వాదిస్తే, అలాంటి వారిని అలా మిగిలి ఉన్న ఒక్కో వ్రాత ప్రతిని క్షుణ్ణంగా పరిశీలించమనీ, వాటి మధ్యనున్న భేదాలను ఒక క్రమపద్ధతిలో ఒకచోట చేర్చమనీ మరియు వాటిలో నుండి ఏ యే వ్రాతప్రతులు అసలు సిసలైన మూలవాక్యాలు కలిగి ఉన్నాయో మరియు ఏ యే వ్రాత ప్రతులు మార్చబడిన రెండో రకం వాక్యాలు కలిగి ఉన్నాయో కనిపెట్టమనీ, వారిని సవాలు చేయవలసి ఉంటుంది. అయితే, తొలికాలపు గ్రంథాలను నమ్ముతూ, సంతృప్తి చెందే అనేక బైబిలు పండితులను వాటి ప్రామాణికత నిరుత్సాహ

---

[1]. Gloss అంటే మూలవాక్యమునకు జతచేయబడే వివరాణ్మక వ్యాఖ్యలు, టిప్పణులు (Oxford Advanced Learner's Dictionary, p.528)
[2]. Extant అంటే ఇంకా మిగిలి ఉన్న

పరచినది. ఎందుకంటే, తొలి గ్రంథాలలో ప్రత్యేకంగా ఆదరించబడిన కొన్ని వ్రాత పత్రాల సాక్ష్యాధారాలను మాత్రమే తీసకోవటం జరిగినది. అంతేకాక, ఇటీవలే ముద్రించబడిన అనేక గ్రీకు క్రొత్త నిబంధనలు మరియు ఆధునిక అనువదాలు కూడా వాటిపైనే ఆధారపడి ఉన్నాయి. అక్కడితో ఆగక, అలాంటి సంకుచిత ఆధారాలపై తమ గ్రంథాన్ని తయారు చేసే అలవాటును అనుసరించటం సాధారణమై పోయినది. అలా తయారైన గ్రంథం పూర్తిగా అసలు మూలగ్రంథం ఎలా అవుతుంది? అలా జరగటం పూర్తిగా అసాధ్యం.”

## ఇంగ్లీషు బైబిల్ సవరణలు:

{RSV (1946) ← ASV (1901) ← English Revised Version (1885) ← KJV (1611) ← Geneva Bible (1560) ← - - - - - ....}

అత్యధికంగా వాడుకలో ఉన్న Revised Standard Version (RSV) అనే ఆంగ్లేయ బైబిల్ పీఠికలో దాని గ్రంథకర్తలు ఇలా వ్రాసినారు:

“RSV అనే బైబిలు 1901వ సంవత్సరంలో ప్రచురించబడిన American Standard Version (ASV) అనే బైబిలు యొక్క అసలైన సవరణ ప్రతి. అయితే ASV అనేది 1611లో ప్రచురించబడిన King James Version (KJV) యొక్క సవరణ ప్రతి.”

ప్రజలను ఆకర్షించడంలో KJV బైబిలు Geneva Bible (1560) తో గట్టిగా పోటీపడవలసి వచ్చినది. అయితే, చివరికి అది విజయం సాధించినది. దీని ప్రాచుర్యం కారణంగా, దాదాపు రెండున్నర శతాబ్దాల కంటే ఎక్కువ కాలం వరకు ఇంగ్లీషులో ఏ ఇతర అధికార అనువాదమూ రాలేదు. ఇంగ్లీషు భాష మాట్లాడే ప్రజల కొరకు KJV బైబిల్ యే అధికార ప్రతిగా మారిపోయినది.

అయితే, దీనిలో అనేక ఘోరమైన, గంభీరమైన తప్పులు ఉన్నాయి 19వ శతాబ్ద మధ్య కాలం నాటికి బైబిలు అధ్యయనంలో జరిగిన అభివృద్ధి కారణంగా మరియు KJV బైబిల్ ఆధారపడిన వ్రాత పత్రాల కంటే ప్రాచీనమైన అనేక వ్రాత పత్రాలు కనుగొన బడటం వలన, ఈ గంభీర తప్పుల అధిక మోతాదు మరియు వాటి తీవ్రతా బహిర్గతమై, KJV యొక్క సంస్కరణ తప్పక జరగాలనే పిలుపు ఇవ్వబడినది. 1870లో ఈ పనిని చర్చ్ ఆఫ్ ఇంగ్లండు యొక్క అధికార బృందం చేపట్టి, తుదకు 1881 – 1885లలో The English Revised Version బైబిలు ప్రచురించినది. అయితే ఆ పనిలో పాలుపంచుకున్న అమెరికా దేశస్థుల కోరిక ప్రకారం 1901లో దాని మరో ప్రతి American Standard Version ప్రచురించబడినది.[1]

"వ్రాతపత్రాల నకళ్ళలో 14 శతాబ్దాల పాటు దొర్లిన తప్పులతో నిండిపోయి ఉన్న గ్రీకు గ్రంథమే ఆధారంగా, క్రొత్త నిబంధన యొక్క The King James Version బైబిల్ తయారు చేయబడినది. కొన్ని మధ్యయుగ వ్రాతపత్రాల ఆధారంతో 1516-1535 కాలంలో ఎరాస్మస్ (Erasmus) ఒక గ్రీకు గ్రంథాన్ని ప్రచురించినాడు. దానిని చాలా దగ్గరగా అనుసరిస్తూ, 1589లో బెజా (Beza) చేసిన దిద్దుబాట్లతో తయారైనదే గ్రీకు భాషలోని ఆ కొత్త నిబంధన. ఎరాస్మస్ (Erasmus) సంప్రదించిన వాటిలో శ్రేష్ఠమైనవి మరియు మొదటివి అయిన ఆ 8 వ్రాతపత్రాలు 10వ శతాబ్దానికి చెందినవి. అయితే వాటిలోని విషయాలను అతను అతి తక్కువగా తీసుకున్నాడు. ఎందుకంటే, అవి సామాన్యంగా స్వీకరించబడే విషయాలకు విభిన్నంగా ఉండడమే. 5వ మరియు 6వ శతాబ్దాలకు చెందిన అమూల్యమైన రెండు వ్రాతపత్రాలు బెజా (Beza) చేతికి చిక్కినవి. కానీ, వాటిలోని

[1]. బైబిలు: Revised Standard Version, p.iii

విషయాలను అతను చాలా తక్కువగా తీసుకున్నాడు, ఎందుకంటే అవి ఎరాస్మస్ (Erasmus) ప్రచురించిన దానికి భిన్నంగా ఉండటమే.[1] ”

RSV: “.....అనధికార మార్పులు చేర్పుల నుండి కాపాడటానికి, గ్రంథ ప్రచురణ హక్కుల సంస్థలో ASV బైబిలు నమోదు (కాపీ రైట్) చేయబడినది. అయితే 1928లో ఈ కాపీ రైట్ హక్కులను International Council of Religious Edcuation అనే సంస్థ చేజిక్కించుని, ఆ హక్కులను విద్యా మరియు ప్రచురణ నిర్వాహక సంఘాలలో తనకు సహచర్యులైన అమెరికా మరియు కెనడా చర్చీల యాజమాన్యానికి కూడా సభ్యత్వమున్న ఒక కూటమికి (కౌన్సిల్ కు) బదిలీ చేసినది. ASV బైబిలును ప్రచురించ టానికి మరియు ఇంకా ఏవైనా సవరణలు అవసరమా కాదా అనే విషయం తేల్చటానికి, ఆ కౌన్సిలు పండితులతో కూడిన ఒక కమిటీని నియమించినది. (రెండేళ్ళ తరువాత)1901వ సంవత్సరపు ఈ బైబిలును క్షుణ్ణంగా మరియు సంపూర్ణంగా పున:పరిశీలించి, అది Tyndale-King James traditionకు వీలయినంత దగ్గరగా ఉండటం కొరకు, అనేక సవరణలు చేయవలసిన అవసరం ఉన్నదని ఆ కమిటీ దృఢంగా నిర్ణయించినది. 1937లో కౌన్సిలు సమ్మతితో బైబిలు సవరణలకు అధికారిక అనుమతి లభించినది.”[2]

“32 మంది పండితులు ఈ సవరణ కమిటీలో సభ్యులుగా ఎన్నుకోబడినారు. 50 మంది సహకార ప్రతినిధుల సలహా మండలి చేసిన పునర్విమర్శలను మరియు సంప్రదింపులను వారు క్షుణ్ణంగా పరిశీలించి, చివరికి 1946లో కొత్త నిబంధన యొక్క RSV సవరణ

---

[1] . Ibid, p.v.

[2]. The Holy Bible: Revised Standard Version, p. iii – iv.

ప్రతిని ప్రచురించినారు."[1] ఆ పిదప "పాత, కొత్త నిబంధనలతో కూడిన RSV బైబిలు సెప్టెంబరు 30, 1952లో ప్రచురించబడి, ప్రజల మెప్పు సంపాదించినది."[2]

తరువాతి శతాబ్దాల బైబిలు విద్వాంసులు KJV యొక్క కొత్త మరియు పాత నిబంధనలలో చేర్చబడిన అనేక ముఖ్య వచనాలను, RSV బైబిలులోని ప్రధాన అంశాల నుండి తొలగించి, పాద సూచిక (ఫుట్ నోటు) స్థానంలో ఉంచినారు. ఉదా – యోహాను 8.7 గోస్పెలులోని 'రాళ్ళతో కొట్టడం ద్వారా చంపబడే మరణశిక్ష' విధించబడిన ఒక వ్యభిచారిణి గురించిన సుప్రసిద్ధ వచనాలు. ఆ సందర్భంలో జీసస్ ఇలా పలికి ఉండవచ్చు – "మీలో ఏ పాపమూ చేయని వ్యక్తి ఆవిడపై మొట్టమొదట రాయి విసరవలెను". అయితే RSV (1952) బైబిలు యొక్క పాదసూచికలలో దీని గురించి ఇలా పేర్కొనబడినది. "అతి ప్రాచీన అధికార వర్గాలు 7.53-8.11 వచనాలను తొలగించివేసినాయి".[3] వాటికన్ ప్రాచీన గ్రంథం (Vatican manuscript) నెం. 1209 మరియు 4వ శతాబ్దపు సైనైటిక్ ప్రాచీన గ్రంథం కోడెక్సు (Sinaitic manuscript codex) లలో ఈ పన్నెండు వచనాలు లేకపోవటం వలన, ఈ పదాలను 'జీసస్ పలికిన పదాలుగా చెప్పలేమని' ఆ బైబిలు విద్వాంసులు తీర్మానించారు. మరొక ఉదాహరణ: జీసస్ పలికినట్లుగా చెబుతున్న మరియు పవిత్ర గ్రంథాలలో త్రైత్వం (ట్రినిటీ) కు ఆధారమైన ప్రమాణంగా వాడుతున్న ఈ వచనాలు 1 యోహాను 5.7 లో, జీసస్ ఇలా పలికి ఉండవచ్చు: "స్వర్గంలోని నమోదు గ్రంథాన్ని మోసేది ముగ్గురు, తండ్రి, వాక్కు మరియు పవిత్రాత్మ: మరియు ఈ మూడూ

---

1. Ibid., p.iv
2. Ibid., p.vi
3. The Holy Bible: Revised Standard Version, p.96.

ఒకటే."[1] అయితే, 15వ శతాబ్దం కంటే ముందు గ్రీకులో వ్రాయబడిన ఏ ప్రాచీన చేతివ్రాత గ్రంథంలోనూ ఈ వచనానికి "స్వర్గ సాక్షి (heavenly witness)" లేదని ప్రసిద్ధ బైబిలు పండితుడు బెన్‌జామిన్ విల్సన్ వ్రాసినాడు. ఫలితంగా ఈ వచనం RSV బైబిలులో పాదసూచికలో కూడా లేకుండా పూర్తిగా తొలగించబడినది. అయితే, దానిలోని మొత్తం వచనాల సంఖ్యను KJV వచనాల సంఖ్యతో సమానంగా ఉంచటానికి గాను బైబిలు సవరణకర్తలు 6వ వచనాన్ని రెండు వచనాలుగా విభజించినారు.

మొదటిసారి RSV New Testament (1946) విడుదల చేయబడిన తరువాత జరిగిన మూలవాక్కు మరియు భాషాశాస్త్ర అధ్యయనాల నుండి, కొత్త నిబంధన అనువాదపు రెండో ప్రచురణ (1971) లాభం పొందినది. ఫలితంగా, అంతకు ముందు తొలగింపబడిన కొన్ని అంశాలు మరల చేర్చబడినాయి మరియు అంతకు ముందు చేర్చబడిన కొన్ని అంశాలు తొలగింపబడినాయి. "మార్కు బైబిలులోని ఒక పెద్ద పేరా (16.9-20) మరియు వ్యభిచారంలో పట్టుబడిన మహిళ వృత్తాంతం (యోహాను 7.53-8.11) ఖాళీ స్థలం ద్వారా వేరు చేయబడుతూ మరియు వాటి వివరాణ్మక టిప్పణులతో మరల బైబిలులో చేర్చబడినాయి....నూతన వ్రాత ప్రతుల సమర్ధనతో, లూక 22.19b-20 మరియు 24.51b పేరాలు రెండు మరల బైబిలులో చేర్చబడినాయి మరియు లూక 22.43-44 పేరా, లూక 12.39 యొక్క భాగంగా పాదసూచికలోనికి మార్చబడినది."[2]

---

1. పవిత్ర బైబిలు:(King James Version)
2. Ibid., p.vii

## గ్రంథకర్తృత్వం - Authorship

*“పాత నిబంధన గ్రంథాలను మరియు గోస్పెలులను రచించినది ఎవరు?”* - అనే అసలు విషయమే సందేహాస్పదమైనదని బైబిలు పండితుల అభిప్రాయం.

### తౌరాహ్

సాంప్రదాయికంగా బైబిలు యొక్క మొదటి ఐదు గ్రంథాలు (the pentateuch)[1] ప్రవక్త మూసా[2] రచించినవని అంటారు. కానీ, వీటిలోని ప్రతి విషయాన్ని ప్రవక్త మూసాయే వ్రాసి ఉండకపోవచ్చని సూచించే వచనాలు ఈ గ్రంథాలలో చాలా ఉన్నాయి. ఉదాహరణకు, ద్వితీయోపదేశకాండము (Deuteronomy) 34.5-8 ఇలా తెలుపు తున్నది: “అప్పుడు యెహూవా సేవకుడు మోషే అక్కడ మోయాబు దేశములో చనిపోయాడు. ఇలా జరుగుతుందని యెహూవా మోషెతో ముందే చెప్పాడు. బెత్పెయోరు అవతల మోయాబు దేశంలోని లోయలో యెహూవా మోషెను పాతి పెట్టాడు. అయితే మోషే సమాధి ఎక్కడ ఉందో ఈ రోజు వరకు ఎవరికీ తెలియదు. మోషే

---

[1]. ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితీయోపదేశకాండము.

[2]. మొదటి ఐదు గ్రంథాలకు ఇవ్వబడిన ‘తౌరాహ్’ పదం విశ్వ సృష్టి కంటే 974 తరాలకు పూర్వం సృష్టించబడినదని ఛాందస యూదులు (orthodox Jews) వాదిస్తారు. వారి అభిప్రాయం ప్రకారం – సినాయ్ పర్వతంపై ప్రవక్త మూసా గడిపిన 40 దినాలలో దేవుడు తౌరాహ్ ను అంతిమ రూపంలో మరియు మార్పునలవి కాని విధంగా వ్రాయించినాడు. కాబట్టి, మోసెస్ స్వయంగా వ్రాసి ఉంటాడనే వాదన కూడా పాపమైనదే - అది కేవలం ఒక్క అక్షరమైనా సరే.

చనిపోయినప్పుడు అతని వయస్సు 120 సంవత్సరాలు. అతని కళ్ళు మసక కాలేదు. అతడు ఇంకా బలంగానే ఉన్నాడు. ఇశ్రాయేలు ప్రజలు మోయాబు పల్లపు ప్రాంతాల్లో 30 రోజుల పాటు మోషే కోసం ఏడ్చారు. ఇది పూర్తి సంతాప దినాల సమయము." ఈ వచనాలను గమనిస్తే, ప్రవక్త మూసా మరణం గురించిన ఈ వచనాలు తప్పకుండా మరొకరు వ్రాసియుంటారనేది చాలా స్పష్టంగా బహిర్గతమవుతున్నది.

కొందరు క్రైస్తవ పండితులు మూసాయే తన గ్రంథాలను వ్రాసినాడని, అయితే ఆయన తరువాతి ప్రవక్తలు మరియు దివ్య ప్రేరణ పొందిన గ్రంథకర్తలు ముందుగా తమకు తెలుపబడిన విధంగా అదనపు మార్పులు చేర్పులు చేసారని సూచిస్తూ ఈ భేదాలను వివరించి, 'వాక్కు' మొత్తంగా దేవుడి బైబిలు గ్రంథంగానే మిగిలి ఉన్నదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినారు. అయితే ఈ వివరణ నిశితపరీక్షలో నిలబడలేక పోయినది. ఎందుకంటే తరువాత చేర్చబడి ఉంటాయని తెలుపుతున్న వచనాలు శైలిలోనూ మరియు సాహిత్య సంబంధిత లక్షణాలలోనూ మిగతా అసలు వచనాల మాదిరిగానే ఉన్నాయి.

19వ శతాబ్దంలో, క్రైస్తవ బైబిలు పండితులు తౌరహ్ లో కనబడే 'ద్వంద్వాల (doublets)' అర్థంపై చర్చించటం ఆరంభించారు. ప్రతిసారీ విభిన్నమైన వివరాలతో రెండు రకాలుగా (రెండు మూలాధారాల నుండి) తెలుపబడిన కథలివి. వాటిలో విశ్వసృష్టి గురించి, దేవుడికి మరియు అబ్రహాముకు మధ్య జరిగిన

ఒడంబడిక గురించి, జాకోబు పేరును ఇస్రాయీలుగా దేవుడు మార్చడం గురించి మరియు బండరాయి నుండి మోసెస్ నీటిధారను రప్పించటం గురించి రెండు రెండు విభిన్న కథలున్నాయి.[1]

" 'ద్వంద్వాలు (doublets)' పరస్పర విరుద్ధమైనవి కావు, అవి జ్ఞాన బోధకమైనవి" అని మూసా గ్రంథకర్తృత్వాన్ని సమర్థించే వారు తెలిపినారు. తౌరాహ్ యొక్క లోతైన మరియు సూక్ష్మమైన అర్థాలను మనకు బోధించటమే వాటి ఉద్దేశ్యమని వారి వాదన. అయితే, త్వరలోనే ఈ వాదన విశాల దృక్పథం గల పండితులచే త్రోసి పుచ్చబడినది. వాటిలో కొన్ని పరస్పరం విరుద్ధమైనవిగా ఉండటాన్నే గాక, ఆ ద్వంద్వాలను (doublets) రెండుగా వర్గీకరించి (రెండు వేర్వేరు పట్టికలలో) వ్రాసినట్లయితే, ప్రతి ఒక్కదానిలోనూ దేవుడికి స్థిరంగా ఒక భిన్నమైన పేరు ఇవ్వబడటాన్ని కూడా వారు గుర్తించినారు. ఒకవర్గం ఎల్లప్పుడూ దేవుడిని 'యెహోవా /జెహోవా (yehweh/ Jehovah)' అనే పేర్కొన్నది. ఈ వర్గాన్ని (పట్టికను) వారు 'జె-J' అనే పేరు పెట్టినారు. అలాగే ఎల్లప్పుడూ దేవుడిని 'ఇలోహిమ్ (Elohim)' అని పేర్కొన్న రెండో వర్గాన్ని వారు 'ఇ-E' అనే పేరు పెట్టినారు.[2] అంతేకాక వారి పరిశోధనలో ఇరువర్గాల మధ్య ఉమ్మడిగా ఉన్న అనేక సాహిత్యపరమైన లక్షణాలు కూడా కనుగొనబడినవి. ఇంకా 'మోసెస్ యొక్క ఐదు గ్రంథాలు 9, 8, 7 మరియు 6వ క్రీ.పూ. శతాబ్దాల హిబ్రూ మిశ్రమం' అని ఆధునిక

---

[1]. ***Who wrote the Bible, pp. 54-70***

[2]. జూలియస్ వెల్హౌసన్ (Julius Wellhausen) అనే జర్మన్ పండితుడు మొట్టమొదటి సారిగా 19వ శతాబ్దం చివరిలో ఐదు గ్రంథాల వేర్వేరు మూలాలను గుర్తించినాడు.

భాషాశాస్త్ర విశ్లేషణ సూచిస్తున్నదనేది ప్రొఫెసర్ రిచర్డ్ ఫ్రైడ్మన్ (Professor Richard Friedman)[1] యొక్క అభిప్రాయం. అంటే, ఆనాటి హిబ్రూ భాషను క్రీ.పూ. 13వ శతాబ్దపు మోసెస్ హిబ్రూ భాషతో పోల్చటమనేది, నేటి ఇంగ్లీషును షేక్స్ పియర్ ఇంగ్లీషుతో పోల్చటం లాంటిదన్న మాట.

ఆ ఐదు గ్రంథాల (Pentateuch) అధ్యయనం ఇంకా ముందుకుసాగి, వాటికి రెండు ప్రధాన మూలాలు గాక, నాలుగు ప్రధాన మూలాలున్నాయనే విషయం కనిపెట్టబడినది. అంతేకాక, కొన్ని కథలు ద్వంద్వాలుగా గాక, మూడు వర్గాలుగా (త్రికంగా) ఉన్నాయని కూడా కనుగొనబడి, వీటికి సంబంధించిన అదనపు సాహిత్యపర లక్షణాలు కూడా గుర్తించబడినాయి. మూడవ మూలానికి 'పి - P (Priestly)' మరియు నాలుగవ మూలానికి 'డి - D (Deuteronomy)' అనే పేర్లు పెట్టారు.[2]

అసలు విషయానికి చేర్చబడిన అదనపు మార్పులు చేర్పులు ఎంతగా కలిపివేయబడినాయంటే, వాటిని వేరుచేయటం దాదపు అసాధ్యమై, వాటి గ్రంథకర్తృత్వమే సందేహంగా మారటానికి ముఖ్య కారణమయ్యాయి.

---

[1]. రిచర్డ్ ఎలియట్ ఫ్రైడ్మన్ (Richard Elliot Friedman) సాన్ డీగో (San Diego)లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలోని ఒక ఆచార్యుడు. ఆయన హార్వర్డు విశ్వ విద్యాలయం నుండి హిబ్రూ బైబిలులో తన డాక్టరేటు పట్టాను పొందినాడు. ఆయన 'Who wrote the Bible' అనే వివాదస్పదమైన పుస్తకాన్ని కూడా రచించినాడు.

[2]. The Interpreter's Dictionary of Bible, vol.1, p.756 మరియు vol.3, p.617. ఇంకా The New Encyclopaedia Britannica, vol. 14, pp. 773-4 కూడా చూడండి.

మిగిలిన పాత నిబంధన యొక్క మూడో వంతు కంటే ఎక్కువ గ్రంథాల గ్రంథకర్తృత్వం గురించి RSV యొక్క 'Books of Bible' అనే అనుబంధం (appendix) లో ఇలా వ్రాయబడి ఉన్నది:

| గ్రంథం | గ్రంథకర్త (రచయిత) |
|---|---|
| న్యాయాధిపతులు | సామ్యూలు కావచ్చు |
| రూతు | సామ్యూలు కావచ్చు |
| మొదటి సమూయేలు | తెలీదు |
| రెండో సమూయేలు | తెలీదు |
| మొదటి రాజులు | తెలీదు |
| రెండో రాజులు | తెలీదు |
| మొదటి క్రోనికలు | తెలీదు |
| ఎస్తేరు | తెలీదు |
| యోబు | తెలీదు |
| ప్రసంగి | సందేహం |
| యోనా | తెలీదు |
| మలాకీ | అసలేమీ తెలీదు |

## అపోక్రైప్ర -మిథ్యోపనిషత్తు (Apocrypha):

బైబిలులోని అప్రసిద్ధ కాండల యొక్క నామము. ప్రపంచంలోని సగం కంటే ఎక్కువ మంది క్రైస్తవులు రోమన్ కాథలిక్కులు. వారు అనుసరించే బైబిలు - 1582లో ప్రచురించబడిన జెరోమి యొక్క లాటిన్ వల్గేటు. ఇదే 1609లో డొయే (Douay) వద్ద మరల ప్రచురించ బడినది. ప్రొటెస్టెంటు ప్రజల గుర్తింపు పొందిన KJV లో కంటే RCV (Roman Catholic Version) యొక్క పాత నిబంధనలో అదనంగా ఏడు గ్రంథాలు ఉన్నాయి. ఈ అదనపు గ్రంథాలు apocrypha గా

(ప్రామాణికతలో సందేహాస్పదమైనవిగా) గుర్తించబడినాయి. 1611లో ప్రొటెస్టంటు బైబిలు పండితులచే ఇవి పూర్తిగా తొలగించబడినాయి.

## గోస్పెలు

పాలస్తీనా యూదులు మాట్లాడిన భాష 'అరామిక్ భాష'. కాబట్టి, జీసస్ మరియు అతని సహచరులు మాట్లాడిన మరియు బోధన జరిగిన భాష కూడా విశ్వసనీయంగా అరామిక్[1] యే అయి ఉంటుంది. ఇంకా జీసస్ యొక్క తొలి మౌఖికాచార కార్యాలు మరియు పలుకులు నిస్సందేహంగా అరామిక్ భాషలోనే వ్యాపింప చేయబడి ఉంటాయి. కానీ, మొదటి నాలుగు గోస్పెలులు పూర్తిగా వేరే మాటలలో, మధ్యధరా సముద్ర ప్రాంతపు (మెడిటేరియన్) వాడుక భాష అయిన సామాన్య గ్రీకు భాషలో వ్రాయబడి ఉన్నాయి. (అంటే మూలగ్రంథాలు అసలు మూలభాషలోనే లేవన్న మాట) పాలస్తీనయన్లుగా కాకుండా హెలెనిస్టిక్ (గ్రీకు భాషాపరులు) గా మారిపోయిన అధికశాతం చర్చీల సేవకు అనుగుణంగా ఇలా జరిగినది. ఉదాహరణ, మార్కు 5:41లోని ఈ వచనాలు "ఆ చిన్నదాని చేయిపట్టి – 'తలీతాకుమీ' అని ఆమెతో చెప్పెను. ఆ మాటకు వెంటనే ఆ చిన్నది లేచి నడవసాగెను". అలాగే, మార్కు

---

[1]. అరామిక్ అనేది సెమిటిక్ భాష. కీ.పూ. 7 మరియు 6వ శతాబ్దాలలో సమీప ప్రాచ్యం లోని (Near East) ప్రజల వాడుక భాషైన అక్కాడియనును క్రమంగా స్థానభ్రంశం చేసినది. తరువాతి కాలంలో అది పర్షియను సామ్రాజ్యం యొక్క అధికార భాషగా మారి పోయినది. అక్కడితో ఆగక హిబ్రూ భాషను స్థానభ్రంశం చేసి, అరామిక్ భాష యూదుల వాడుక భాష అయి పోయినది; డానియల్ (Daniel) మరియు ఇజ్రా (Ezra) ల పాత నిబంధన గ్రంథం యొక్క భాగాలు అరామిక్ భాషలోనే బాబిలోనియను (Babylonian) మరియు తల్మూదులుగా (Talmud) వ్రాయబడినాయి. కీ.పూ. 300 నుండి కీ.శ. 650 వరకు దాని ప్రాబల్యం అత్యధికంగా ఉండినది. ఆ తరువాత క్రమంగా దాని స్థానాన్ని అరబీ భాష ఆక్రమించినది. (The New Encyclopaedia Britannica, vol. 1, p. 516)

15:34 లోని ఈ వచనాలు "మూడు గంటలకు యేసు 'ఎలోయీ, ఎలోయీ సబక్తానీ' అని బిగ్గరగా కేక వేసెను; ఆ మాటలకు 'నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యి విడిచితివని' అర్థము."[1]

చర్చ్ పండితులచే అతి పురాతనమైన గోస్పెలుగా మార్కు సువార్త పరిగణించబడినప్పటికీ, అది జీసస్ సహచరునిచే వ్రాయబడలేదు. గోస్పెలులో ఉన్న సాక్ష్యాలను బట్టి, మార్కు స్వయంగా జీసస్ సహచరుడు కాడని బైబిలు పండితులు తీర్మానించినారు. ఇంకా మార్కు ఎవరో ఖచ్చితంగా చెప్పలేమని కూడా వారు అభిప్రాయపడినారు. పాల్ సహచరుడైన జాన్ మార్కును 'గోస్పెలు గ్రంథకర్తగా' మొదటిసారి క్రీ.శ. 130వ సంవత్సరానికి చెందిన ప్రాచీన గ్రంథకర్త పపియస్ (Papias) పేర్కొన్నాడని క్రీ.శ. 325 వ సంవత్సరానికి చెందిన ప్రాచీన క్రైస్తవ గ్రంథకర్త యుసెబియస్ (Eusebius) నివేదించినాడు.[2] అతను పీటరు పీటరు యొక్క లేఖకుడని ఇతరులు అభిప్రాయపడినారు. కానీ, మరికొందరు అతను వేరెవరైనా కావచ్చని అభిప్రాయపడినారు.

ఇతర గోస్పెలుల విషయం కూడా దాదాపు ఇలానే ఉన్నది. మత్తయి, లూక మరియు యోహాను పేర్లు జీసస్ సహచరుల పేర్లతో పోలి ఉన్నాయి. అయితే, మత్తయి, లూకా, జాన్ గోస్పెలుల గ్రంథకర్తలు జీసస్ యొక్క ఆ సుప్రసిద్ధ సహచరులు కారు. కానీ, తమ గ్రంథాలు ప్రామాణికమైనవిగా ప్రజలు నమ్మాలని ఆ గ్రంథకర్తలు, తమ గ్రంథాలకు జీసస్ యొక్క ఆ సహచరుల పేర్లను

---

[1]. Encyclopedia Americana, vol. 3, p. 654.
[2]. The Five Gospels, p. 20, మరియు The New Encyclopaedia Britannica, vol. 14, p.824. క్రొత్త నిబంధనలోని వివిధ మార్కుల గురించి చూడండి: Acts 12:12, 25; 13:5; 15:36-41; Colossians 4:10; 2 Timothy 4:11; Philemon 24; and I Peter 5:13.

పెట్టినారు. నిజానికి, గోస్పెలులన్నీ ఒరిజినల్ గా పేరేమీ లేకుండానే వ్యాపించగా, తొలి చర్చిలోని కొందరు అజ్ఞాత వ్యక్తులచే వాటికి ఆ అధికారపూర్వక పేర్లు ఇవ్వబడినాయి.[1]

| గ్రంథం | గ్రంథకర్త |
|---|---|
| మత్తయి గోస్పెలు | తెలీదు[2] |
| మార్క్ గోస్పెలు | తెలీదు[3] |
| లూకా గోస్పెలు | తెలీదు[4] |
| యోహాను గోస్పెలు | తెలీదు[5] |
| అపొస్తలుల కార్యములు | లూకా గ్రంథకర్త[6] |
| I,II,III యోహాను | యోహాను గ్రంథకర్త7 |

జె.బి. ఫిలిఫ్స్, చిచెష్టరులోని 'చర్చ్ ఆఫ్ ఇంగ్లండు' అనే పెద్ద చర్చి మాన్యం అనుభవించే అధికారం ఇవ్వబడిన ఒక ఫాదిరీ (predendary). ఆయన సెయింట్ మాథ్యూ యొక్క గోస్పెలును అనువదించినాడు. దాని పీఠికలో ఆయన ఇలా వ్రాసినాడు: "ఈ

---

1. Five Gospels, p. 20.
2. "జీసస్ సహచరుల పేర్ల అనేక పట్టికలలో మత్తయి పేరు ఉన్నప్పటికీ, మత్తయి గోస్పెలు గ్రంథకర్త గురించి బహుశా ఎవరికీ తెలీదు." The New Encyclopaedia Britannica, vol. 14, p. 826.
3. "అయినా మార్కు గోస్పెలు గ్రంథకర్త గురించి బహుశా ఎవరికీ తెలీదు ..." The New Encyclopaedia Britannica, vol. 14, p. 824.
4. "వైద్యుడైన లూకా, పాల్ సహచరుడని The Muratorian Canon సూచిస్తున్నది; లూకాను పాలు గోస్పెలు అనుయాయిగా ఇరెనయుస్ (Irenaeus) వర్ణించినాడు. గోస్పెలుకు గురుతరమైన ప్రామాణికత నివ్వటానికి పౌలుతో ఉన్న ఒక యాంతియోచెనె (Antiochene) వైద్యుడిగా యుసెబియస్ (Eusebius) లూకాను పేర్కొన్నాడు."The New Encyclopaedia Britannica, vol. 14, p. 827.
5. "అంతర్గత సాక్ష్యాన్ని బట్టి, దైవకటాక్షమునకు పాత్రుడైన పేరు తెలియని ఒక జీసస్ సహచరుడు వ్రాసినాడు." The New Encyclopaedia Britannica, vol. 14, p. 828.
6. The New Encyclopaedia Britannica, vol. 14, p. 830.
7. Ibid., vol. 14, p.844.

గోస్పెలు దేవదూత మాథ్యూకు చెందినదిగా ప్రాచీన సంప్రదాయం తెలుపుతున్నది. కానీ, నేటి పండితులు ఈ దృక్పథాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నారు. మత్తయి అని మనం హాయిగా పిలుస్తున్న ఆ గ్రంథకర్త ఒక అర్థంకాని అనిశ్చిత 'ప్రశ్న(Q)[1]'. అది మౌఖిక

---

[1]. మత్తయి మరియు లూకా - రెండింటిలో దాదాపు 200 వచనాలు సర్వసమానమైనవి ఉన్నాయి. (ఉదా. మత్తయి 3:7-10 & లూక 3:7-9; మత్తయి 18:10-14 & లూకా 15:3-7), కానీ మార్కు మరియు యోహానులలో సమానమైనవేవీ లేవు. ఈ వింతైన అంగీకారాన్ని వివరిస్తూ ఒకానొకప్పుడు వీటి మూలపత్రం ఒకటి ఉండి ఉండవచ్చని ఒక జర్మన్ పండితుడు ఊహించినాడు.  ఈ మూలపత్రాన్ని ఆయన Quelle (జర్మనీలో దీని అర్థం – మూలం) అని సూచించినాడు. తరువాతి కాలంలో "Q" అనే సంకేతాక్షరం, దాని పేరుకు బదులుగా దత్తత చేసుకోబడినది.

గోస్పెలు పలుకులే అసలు గోస్పెలు కాదనే వాదన ఆధారంగా కొందరు పండితులచే 'Q' యొక్క ఉనికి సవాలు చేయబడినది. కేవలం పలుకులు మరియు దృష్టాంతములు మాత్రమే కలిగిఉండి, జీసస్ గురించిన గాథలు ముఖ్యంగా  ఆయన విచారణ మరియు మరణానికి సంబంధించిన గాథలు లేకుండా ఎలాంటి ప్రాచీన సమాంతరాలు ఉండవని సవాలు చేసిన వారు వాదించినారు. అయితే అప్పటికే కనిపెట్టబడిన థామస్ గోస్పెలు కనిపెట్టబడటం ఆ వాదనలన్నింటినీ సవాలు చేసింది (The Five Gospels, p. 12). జీసస్ కు చెందినవనే దాదాపు 114 పలుకులు మరియు గాథలు థామస్ గోస్పెలు కలిగి ఉన్నది; అయితే ఉల్లేఖకుల వివరాలు లేవు; జీసస్ కు సంబంధించిన భూతోచ్చాటణ మంత్రములు, చికిత్సలు, విచారణ, మరణం మరియు పునరుత్థానం గురించిన ప్రస్తావనే లేదు; ఆయన జన్మ గురించి మరియు బాల్యం గురించిన గాథలు లేవు; మరియు గలీలీ మరియు జూదలోని ఆయన ప్రజా సంబంధ మంత్రిత్వం గురించిన ప్రస్తావనల వివరణ లేదు. దీని కాప్టిక్ అనువాదం (దాదాపు క్రీ.శ. 350 సంవత్సరంలో వ్రాయబడిన) ఈజిప్టులోని నాగ్ హమ్మాది వద్ద 1945 సంవత్సరంలో కనుగొనబడినది. అంతకు ముందు ఒకే గోస్పెలు యొక్క మూడు వేర్వేరు కాపీలని భావించిన దీనిని, పండితులు (క్రీ,శ. 200 నాటి) వాస్తవంగా ఇది మూడు గ్రీకు భాగాలని గుర్తించటానికి వీలుకల్పించినది. థామస్ గోస్పెలు - మార్కు గోస్పెలుకు 47 సమాంతరాలు, Qకు 40 సమాంతరాలు, మత్తయికు 17 సమాంతరాలు,

సంప్రదాయాల సంగ్రహం కావచ్చు. అతను నిజానికి మార్కు గోస్పెలును స్వేచ్ఛగా వాడుకున్నాడు మరియు దానిలోని సంఘటనల క్రమాన్ని పునర్నిర్మించినాడు. అనేక చోట్ల ఒకే విషయాన్ని తెలుపుటకు రకరకాల పదాలను వాడినాడు"[1].

నాలుగో గోస్పెలు (జాన్) మతభ్రష్టమైనదిగా తొలికాలపు చర్చిచే వ్యతిరేకించబడినది. జెబెదీ కుమారుడైన యోహాను (John, son of Zebedee) కు సంబంధించిన ఏ గాథలూ చర్చి జ్ఞానంలో లేవు.[2] మొదటి శతాబ్దం యొక్క చివరి దశకంలో బహుశా సిరియా దేశంలోని కొందరు శిష్యుల కూటమి సంస్థచే తయారు చేయబడినదని అనేక మంది పండితులు కలిసి తీర్మానించారు.[3]

## పరస్పర వ్యతిరేక వచనాలు

పాత మరియు క్రొత్త నిబంధనలలో అనేక వ్యత్యాసాలు కని పెట్టబడటం 'బైబిలులోని అధిక భాగం విశ్వసనీయత కోల్పోయినది' అనడానికి సాక్ష్యమైనది. దీనిని నిరూపిస్తున్న వాటిలో నుండి కొన్ని ఉదాహరణలను మాత్రమే క్రింద చర్చించటం జరిగినది:

---

లూకాకు 4 సమాంతరాలు మరియు యోహానుకు 5 సమాంతరాలు కలిగి ఉన్నది. థామస్ లోని దాదాపు 65 పలుకులు లేదా పలుకుల భాగాలు వేరే దేనిలోనూ లేవు. (The Five Gospels, p 15)

1. The Gospels in Modern English.

2. 18వ శతాబ్దం నుండి మొదటి మూడు గోస్పెలులు 'సంక్షిప్త గోస్పెలు'లుగా పిలవబడినాయి. ఎందుకంటే వాటిని ప్రక్క ప్రక్కనే ఉంచితే వాటిలోని జీసస్ యొక్క జీవనం మరియు మరణం గురించిన విషయాలు ఒకేలా కనబడతాయి.(The New Encyclopaedia Britannica, vol.5, p.379).

3. The Five Gospels, p.20.

## పాత నిబంధన

1. సమూయేలు మరియు దినవృత్తాంతముల గ్రంథకర్తలు యూదు ప్రజలకు సంబంధించి ప్రవక్త దావీదుకు చెందిన కథను దాదాపు ఒకేలా వర్ణించినారు. అయితే, రెండవ సమూయేలులో ప్రవక్త దావీదు దేవుని ఉత్తరువులను అనుసరించినట్లుగా తెలుపబడగా, మొదటి దినవృత్తాంతములలో అతను సైతాను ఉత్తరువులను అనుసరించినట్లు తెలుపబడినది.

| **II సమూయేలు (సామ్యూల్) 24 – అంకెలు** | **I దినవృత్తాంతాలు (క్రోనికల్) 21 – అంకెలు** |
|---|---|
| ఇంకొకమారు <u>యెహోవా</u> కోపము ఇశ్రాయేలీయులమీద రగులుకొనగా ఆయన దావీదును వారి మీదికి ప్రేరేపణచేసి – నీవు పోయి ఇశ్రాయేలు వారిని యూదా వారిని లెక్కించమని అతనికి ఆజ్ఞ ఇచ్చెను. | తరువాత <u>సాతాను</u> ఇశ్రాయేలునకు విరోధముగా లేచి, ఇశ్రాయేలీయులను లెక్కించుటకు దావీదును ప్రేరేపించగా, |

2. ప్లేగువ్యాధి వ్యాపించే కాలం గురించి గాదు (Gad)[1] తెలిపిన భవిష్యవాణిని వివరిస్తూ, రెండవ సమూయేలు గ్రంథకర్త దానిని ఏడు సంవత్సరాలుగా వ్రాస్తే, మొదటి దినవృత్తాంతముల గ్రంథకర్త దానిని మూడు సంవత్సరాలలోనే వ్రాసినాడు.

---

1. "యెహోవా నామమున గాదు పలికిన మాట ప్రకారము దావీదు వెళ్లెను." మొదటి దినవృత్తాంతములు 21:19. దీని ప్రకారం 'గాదు' అనే అతను దావీదు యొక్క స్వంత జ్యోతిష్కుడు.

| **రెండవ సమూయేలు 24:13 – ప్లేగు** | **మొదటి దినవృత్తాంతాలు 21:11-12 – ప్లేగు** |
|---|---|
| కావున గాదు దావీదునొద్దకు వచ్చి యిట్లని సంగతి తెలియజెప్పెను – నీవు నీ దేశమందు ఏడు సంవత్సరాలు క్షామము కలుగుటకు ఒప్పుకొందువా? నిన్ను తరుము చున్న నీ శత్రువుల యెదుట నిలువ లేక నీవు మూడు నెలలు పారిపోవుటకు ఒప్పుకుందువా? | కావున గాదు దావీదు నొద్దకు వచ్చి యిట్లనెను – మూడేండ్ల పాటు కరువు కలుగుట, మూడు నెలల పాటు నీ శత్రువులు కత్తి దూసి నిన్ను తరుమగా నీవు వారి యెదుట నిలువ లేక నశించిపోవుట, |

3. రెండవ దినవృత్తాంతముల గ్రంథంలో పరిపాలించటం ప్రారంభించినపుడు యెహోయాకీను వయస్సు ఎనిమిది సంవత్సరాలుగా వర్ణించబడెను. కానీ, రాజులు గ్రంథపు రెండవ భాగంలో అతని వయస్సు పద్దెనిమిది సంవత్సరాలుగా వర్ణించబడెను.

| **రెండవ దినవృత్తాంతాలు – 36:9** | **రెండవ రాజులు 24:8** |
|---|---|
| యెహోవాకీను ఏలనారంభించినప్పుడు ఎనిమిదేండ్లవాడై యెరూషలేములో మూడు నెలల పది దినములు ఏలెను. అతడు యెహోవా దృష్టికి చెడునడత నడిచెను. | యెహోవాకీను ఏలనారంభించినప్పుడు పదు నెనిమిదేండ్లవాడై యెరూషలేమునందు మూడు మాసములు ఏలెను. యెరూషలేమువాడైన ఎల్నాతాను కుమార్తెయగు నెహుష్తా అతని తల్లి. |

4. ప్రవక్త దావీదుతో జరిగిన యుద్ధంలో చనిపోయిన సిరియన్ల సంఖ్య ఏడువందలని రెండవ సమూయేలు గ్రంథకర్త వర్ణించగా, మొదటి దినవృత్తాంతముల గ్రంథకర్త ఆ సంఖ్య ఏడు వేలని వ్రాసినాడు.

| రెండవ సమూయేలు 10:18 | మొదటి దినవృత్తాంతాలు 19:18 |
|---|---|
| సిరియనులు సన్నద్ధులై దావీదును ఎదుర్కొన వచ్చి అతనితో యుద్ధం కలిపి ఇశ్రాయేలీయుల యెదుట నిలువ జాలక పారిపోగా, దావీదు సిరియనులలో ఏడు వందల మంది రథికులను నలువది వేల మంది గుఱ్ఱపు రౌతులను హతము చేసెను. మరియు వారి సైన్యాధిపతి యగు షోబకు దావీదు చేతిలో ఓడిపోయి అచ్చటనే చచ్చెను. | అయితే సిరియనులు ఇశ్రాయేలీయుల యెదుట నిలువక తిరిగి పారిపోయిరి; దావీదు సిరియనులలో ఏడువేల రథికులను నలుబది వేల కాల్బలములను హతము చేసి సైన్యాధిపతియైన షోపకును చంపి వేసెను. |

అయితే 1 లేక 0 ను చేర్చటం లేదా తొలగించటం అంత ముఖ్యమైనది కాదు, ఎందుకంటే అది నకలు చేయటంలో జరిగిన పొరపాటు కావచ్చని కొందరు అనవచ్చు. కానీ ఇక్కడ అది వర్తించదు. ఎందుకంటే యూదులు అంకెలను వాడకుండా, అక్షరాలలోనే సంఖ్యలను వ్రాసేవారు.

అలాంటి తప్పులు దైవికంగా అవతరింబడిన గ్రంథాలలోని భాగం ఏమాత్రం కాజాలవు. అంతేగాక అవి మానవ గ్రంథకర్తల భ్రమలను మరియు వంచనలను నిరూపిస్తున్నాయి. ఇంకా పాత నిబంధన గ్రంథాలు దైవికంగా రక్షింపబడలేదనేది కూడా ఋజువు అవుతున్నది.

## క్రొత్త నిబంధన

క్రొత్త నిబంధనలోనూ ఇలాంటి వ్యత్యాసాలే అధికంగా కనబడతాయి. ఉదారహణకు వాటిలో కొన్ని:

1. జీసస్ కు వేయబడిన సిలువను ఎవరు మోసుకు వచ్చారనే విషయమై గోస్పెలు గ్రంథాలలో వ్యత్యాసం ఉన్నది. అతను సిరేనుకు చెందిన సిమోను అని మత్తయి, మార్కు, లూకా గ్రంథాలలో ఉండగా యోహాను గ్రంథంలో జీసస్ అని ఉన్నది.

| లూకా 23:26[1]<br>శిలువ | యోహాను 19:16-17<br>శిలువ |
|---|---|
| వారాయనను తీసికొని పోవుచుండగాపల్లెటూరి నుండి వచ్చుచున్న కురేనీయుడైన సీమోనను ఒకని పట్టుకొని, యేసు వెంట సిలువను మోయుటకు అతని మీద దానిని పెట్టిరి. | వారు యేసును తీసికొని పోయిరి. ఆయన తన సిలువ మోసికొని కపాల స్థలమను చోటికి వెళ్లెను |

2. జీసస్ సిలువ వేయబడిన తరువాత, అతని సమాధిని ఎవరు సందర్శించారు, ఎప్పుడు సందర్శనం జరిగినది, సందర్శించబడినపుడు సమాధి యొక్క స్థితి మొదలైన విషయాల గురించి గోస్పెలు గ్రంథాలలో విభేదాలున్నాయి. మత్తాయి, లూకా మరియు యోహాను గోస్పెలులలో సూర్యోదయం కంటే ముందే సందర్శనం జరిగినదని వ్రాయబడి ఉండగా, మార్కు గోస్పెలులో సూర్యోదయం తరువాత జరిగినదని వ్రాయబడి ఉన్నది. మిగిలిన మూడు గోస్పెలులలో (మార్కు, లూకా మరియు యోహాను) మహిళలు సమాధి యొక్క రాతి తలుపు దొర్లిపోవటం చూసారని ఉండగా, ఒక గోస్పెలు (మత్తయి) లో 'వారి ఎదుట దైవదూత దిగి, దానిని ప్రక్కకు దొర్లించేంత వరకు సమాధి మూయబడే ఉండినది.' అని వ్రాయబడి ఉన్నది.

1. మత్తయి 27:32 మరియు మార్కు 15:21 కూడా చూడండి.

| మార్కు, 16:1-2 | యోహాను, 20:1[1] | మత్తయి, 28:1-2 |
|---|---|---|
| విశ్రాంతి దినము గడచిపోగానే మగ్దలేనే మరియయు యాకోబు తల్లియైన మరియయు సలోమేయు వచ్చి, ఆయనకు పూయవలెనని సుగంధద్రవ్యములు కొనిరి. వారు ఆదివారమున పెందల కడ (లేచి, బయలుదేరి) సూర్యోదయమైనప్పుడు సమాధి యొద్దకు వచ్చుచుండగా, - సమాధి ద్వారము నుండి మన కొరకు ఆ రాయి యెవడు పొర్లించునని ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి. వారు వచ్చి, కన్నులెత్తి చూడగా, రాయి పొర్లింపబడి యుండుట చూచిరి. | ఆదివారమున ఇంకను చీకటిగా ఉన్నప్పుడు మగ్దలేనే మరియ పెందలకడ సమాధి యొద్దకు వచ్చి, సమాధి మీద ఉండిన రాయి తీయబడి యుండుట చూచెను. | విశ్రాంతి దినము గడచి పోయిన తరువాత ఆదివారమున, తెల్లవారు చుండగా మగ్దలేనే మరియయు వేరొక మరియయు సమాధిని చూడవచ్చిరి. ఇదిగో ప్రభువు దూత పరలోకమునుండి దిగి వచ్చి, రాయి పొర్లించి దాని మీద కూర్చుండెను. |

1. ఇంకా లూకా సువార్త 24:1-2 కూడా చూడండి.

3. యూదా ఇస్కరియటుకు జరిగిన దాని గురించీ మరియు జీసస్ ను వంచించటానికి అతను తీసుకున్న ధనం గురించీ క్రొత్త నిబంధనలలో వ్యత్యాసం ఉన్నది. 'మత్తయి'లో అతను స్వయంగా ఉరి వేసుకున్నాడని ఉండగా 'అపొస్తలుల కార్యాల' లో అతను పొలములో పడి, అక్కడనే చనిపోయినాడని ఉన్నది.

| **మత్తయి 27:3-6** | **అపొస్తలుల కార్యాలు 1:18** |
|---|---|
| అప్పుడాయనను అప్పగించిన యూదా, ఆయనకు శిక్ష విధింపబడగా చూచి పశ్చాత్తాపపడి,ఆ ముప్పది వెండి నాణె ములు ప్రధాన యాజకుల యొద్దకును పెద్దల యొద్దకును మరల తెచ్చి – నేను నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పెను. వారు – దానితో మాకేమీ? నీవే చూచుకొనుమని చెప్పగా, అతడు వెండి నాణెములు దేవాలయము లో పారవేసి, పోయి ఉరిపెట్టుకొనెను. | ఈ యూదా ద్రోహము వలన సంపాదించిన రూకల నిచ్చి యొక పొలము కొనెను. అతడు తలక్రిందులుగా పడి నడిమికి బద్దలైనందున అతని పేగులన్నియు బయటికి వచ్చెను. |

4. మత్తయి 1:6-16లో దావీదు నుండి జీసస్ వరకు తెలుపబడిన వంశ పరంపరను లూక 3:23-31లో తెలుపబడిన వంశపరంపర తో పోల్చినట్లయితే, పరస్పర విరుద్ధమైన గొప్ప తేడాలు కనబడతాయి. మొదటిది, మత్తయిలో జీసస్ కు మరియు దావీదుకు మధ్య 26 పితామహులున్నారని తెలుపబడగా, లూకలో 41 పితామహులున్నారని తెలుపబడినది. రెండోది, రెండింటిలో తెలుపబడిన పట్టికలలో దావీదు పేరు తరువాత ప్రాథమిక తేడాలున్నాయి - కేవలం రెండు పేర్లు మాత్రమే ఒకేలా ఉన్నాయి: జోసెఫ్ మరియు జొరొబాబెల్. రెండు పట్టికలూ అమితాశ్చర్యకరంగా జీసస్ తండ్రి జోసెఫ్ అని ఆరంభమవు

తున్నాయి. కానీ మత్తయిలో జీసస్ యొక్క తండ్రి తరఫు తాత యాకోబు అని ఉండగా, లూకలో హెలీ అని ఉన్నది. కొందరి సలహా ప్రకారం ఆ రెండు పట్టికలలో ఒక పట్టిక వాస్తవానికి మేరీ వంశపరంపరదని ఒకవేళ అంగీకరించినట్లయితే, ఆ రెండింటి ఉమ్మడి మూలపురుషుడైన దావీదు తరువాత వాటిలో ఎలాంటి తేడాలు కానరాకూడదు కదా! అలాగే అవి రెండూ మరల అబ్రహాం వద్ద కలుస్తున్నాయి. దావీదు మరియు అబ్రహాంలకు మధ్య అనేక పేర్లు ఒకేలా ఉన్నాయి. అయితే మత్తాయి పట్టికలో, హజ్రోను కుమారుడి పేరు రామ్, అమ్మినదాబు యొక్క తండ్రి అని ఉండగా లూక పట్టికలో హెజ్రోను కుమారుడి పేరు అర్నీ, అమ్మనదాబు యొక్క అడ్మిన్ యొక్క తండ్రి అని ఉన్నది.[1] ఫలితంగా మత్తయి సువార్తలో దావీదు మరియు అబ్రహాముల మధ్య 12 మంది పితామహులు ఉండగా లూకా సువార్తలో 13 మంది ఉన్నారు.

ఈ పరస్పర విరుద్ధమైన తప్పులన్నీ మరియు గోస్పెలులోని ఇలాంటి విరుద్ధమైన వేరే తప్పులన్నీ, 'అవి దైవికంగా అవతరించ బడిన గ్రంథాలు' అని అనబడటానికి అవసరమయ్యే వాటి ప్రామాణికతపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి. పర్యవసానంగా, అనేకమంది క్రైస్తవ పండితులు పాత మరియు క్రొత్త నిబంధనలను 'దైవ ప్రేరేపిత' మానవ రచనలుగా పరిగణిస్తున్నారు. అయితే, 'దైవ ప్రేరేపిత' అనే వాదన కూడా సత్యమైనది కాజాలదు. ఎందుకంటే ఆ వాదన 'తన దివ్యగ్రంథాలలో తప్పులు, పరస్పర విరుద్ధాలు వ్రాసే విధంగా దేవుడు ఆ గ్రంథకర్తలను ప్రేరేపించాడనే' అర్థాన్నిస్తున్నది.

1. అలాగే మత్తయి పట్టికలో నగ్గొను కుమారుడి పేరు సొలొమను అని ఉండగా లూకా పట్టికలో నగ్గొను కుమారుడి పేరు సల అని ఉన్నది.

పాత మరియు క్రొత్త నిబంధనల ప్రామాణికత సందేహాస్పద మైనదనే వాస్తవం ఇలా స్పష్టంగా నిర్థారించబడిన తరువాత, 'జీసస్ ఎవరు మరియు ఆయన సందేశంలోని అసలు విషయం ఏమిటి' అనే దానిని నిర్థారించటానికి 'ప్రామాణికమైన మూలాధార గ్రంథంగా' బైబిలు ఎంతమాత్రమూ ఉపయోగపడదని దానంతట అదే నిరూపించు కుంటున్నది.

## దివ్యఖుర్ఆన్

మరోవైపు, ప్రపంచ జనాభాలో అధికశాతం ప్రజలచే దైవవాక్కుగా విశ్వసించబడే, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించబడిన ఖుర్ఆన్ గ్రంథం – స్వయంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కాలంలోనే, మొదటి నుండి చివరి వరకు గ్రంథస్థం చేయబడటమే కాకుండా అనేక మంది ప్రజలచే కంఠస్థం చేయబడినది కూడా.

ఆయన చనిపోయిన ఒక సంవత్సరం లోపలే, ఖుర్ఆన్ యొక్క మొదటి ప్రామాణిక వ్రాతప్రతి తయారు చేయబడినది.[1] మరియు ఆయన చనిపోయిన 14 సంవత్సరముల లోపలే, అసలు ప్రామాణిక వ్రాతప్రతి[2] నుండి నకలు చేయబడిన అనేక ప్రామాణిక ప్రతులు (ఉథ్మానీ ప్రతులు) సువిశాల ముస్లిం సామ్రాజ్యపు అన్ని ముఖ్యపట్టణాలకు పంపించబడినాయి.[3]

---

1. Shorter Encyclopaedia of Islam, p. 278.
2. చేతివ్రాతలో వ్రాయబడిన పూర్వ ప్రతుల గ్రంథం
3. Shorter Encyclopaedia of Islam, p. 279. The New Encyclopaedia Britannica, vol. 22, p. 8 కూడా చూడండి.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించిన క్రీ.శ. 632 సంవత్సరం నుండి, ప్రతి తరంలోనూ ఖుర్ఆన్ గ్రంథాన్ని ముందు నుండి చివరి వరకూ పూర్తిగా కంఠస్థం చేసిన వారి సంఖ్య అనేక రెట్లలో పెరుగుతూనే ఉన్నది. ప్రపంచ నలుమూలలా నేడు లక్షల కొద్దీ ప్రజలు ప్రతి సంవత్సరం రమదాను నెలలో మరియు వేరే సందర్భాలలో తాము కంఠస్థం చేసిన ఖుర్ఆన్ గ్రంథాన్ని తమ జ్ఞాపకశక్తి నుండి పూర్తిగా పఠిస్తున్నారు.

ప్రాచ్యదేశాల నాగరికతా లక్షణాల ముఖ్యపరిశోధకులలో ఒకరైన కెన్నెత్ క్రాగ్ (Kenneth Cragg) ఖుర్ఆన్ గ్రంథం కంఠస్థం చేయబడటం మరియు భద్రపరచబడటం గురించి ఇలా పలికినాడు "ఇటువంటి నిరంతరమైన ఖుర్ఆన్ పఠనం ద్వారా ఆ గ్రంథం అవిఛ్ఛిన్నమైన సజీవ భక్తి, సమర్పణాల పరంపరలో శతాబ్దాలు పయనించినది. కాబట్టి, దీనిని పురాతన వృత్తాంతాల మామూలు గ్రంథంగా లేదా అతి పురాతన కాలాల చారిత్రక పత్రంగా చూడలేము".[1] మరొక ప్రాచ్యదేశాల నాగరికతా లక్షణాల పరిశోధకుడు (ఓరియంటలిష్టు) విలియమ్ గ్రాహం (William Graham) ఇలా వ్రాసినాడు "ఇస్లామీయ చరిత్రలో అనేక మిలయన్ల ముస్లింల కొరకు 'అల్ కితాబ్' అనేది 14 శతాబ్దాలకు పైబడి (నిరంతరంగా) అభ్యసించబడుతున్న, పఠించబడుతున్న మరియు నోటి ఉచ్చారణల ద్వారా మరియు కంఠస్థం ద్వారా, ఇతరుల వరకు చేర్చబడుతున్న ఒక అద్భుత గ్రంథం. అంతేకాక (కలుషితం కాకుండా అతి జాగ్రత్తగా భద్రపరచబడుతున్న) వ్రాతపూర్వ ఖుర్ఆన్ గ్రంథం, చరిత్ర ఎరుగని రీతిలో దాని దివ్యవచనాల ప్రామాణికతను కాపాడుతుంది. కానీ, సరైన పద్ధతిలో పఠిస్తేనే ఖుర్ఆన్ గ్రంథపు

1. The Mind of Quran, p. 26

ప్రామాణికత సంపూర్ణంగా, పరిపూర్ణంగా తెలుస్తుంది".[1] జాన్ బుర్టన్ (John Burton) అనే మరొక ఒరియంటలిష్టు ఇలా అన్నాడు: "పెద్దల నుండి చిన్నపిల్లలు కంఠస్థం చేసే సంప్రదాయం ద్వారా ఒక తరం నుండి దాని తరువాత తరానికి ఖుర్ఆన్ గ్రంథం అందజేయబడినది. కేవలం వ్రాతపూర్వకమైన గ్రంథంపైనే పూర్తిగా ఆధారపడవలసి వచ్చే అతి ఘోరమైన ప్రమాదాన్ని ఈ విధానం ఆరంభం నుండే తొలగించివేసినది...".[2]. ఖుర్ఆన్ సంకలనం గురించి తన విస్తారమైన పరిశోధన ముగిస్తూ, బుర్టన్ ఇలా వ్రాసినాడు: "ప్రవక్త వ్యవస్థీకరించిన మరియు ఆమోదించిన ఖుర్ఆనే, దాని అసలు రూపంలో నేడు మన చేతులలో ఉన్న 'ముహమ్మద్[3] యొక్క ముస్‌హాఫ్[4]' ".

## శాస్త్రీయ అధ్యయనం

బైబిలు పండితులు బైబిలు చేతివ్రాత గ్రంథాలకు అన్వయించిన విశ్లేషణా నియమాలు వాటిలోని తప్పులను, పొరపాట్లను మరియు మార్పులను బయటపెట్టినాయి. ఆ విశ్లేషణా నియమాలనే ప్రపంచ నలుమూలల నుండి సేకరించిన ఖుర్ఆన్ చేతివ్రాత గ్రంథాలకు కూడా అన్వయించటం జరిగినది. వాషింగ్టను లోని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెసు, డబ్లిన్ – ఐర్లండులోని ఛెష్టర్ బెట్టి మ్యూజియము, ఇంగ్లండు మ్యూజియము, తాష్కెంటు, టర్కీ మరియు ఈజిప్టు మ్యూజియములలోని ఇస్లామీయ చరిత్రలోని వివిధ కాలాలకు చెందిన ప్రాచీన చేతివ్రాత ఖుర్ఆన్ గ్రంథాలు పోల్చబడినాయి. వాటిని క్షుణ్ణంగా పరిశోధించిన తరువాత, అవన్నీ ఒకదానితో మరొకటి పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు మరియు వాటిలో

---

1. Beyond the Written Word, p. 80.
2. An Introduction to the Hadith, p. 27.
3. The Collection of the Quran, p. 239-40.
4. ఖుర్ఆన్ ను సూచించే అరబీ భాషలోని మరొక పదం.

ఎలాంటి మార్పులు చేర్పులు జరుగలేదని ఆ పరిశోధనల ఫలితాలు ధృవీకరించినాయి. ఉదాహరణకు: మ్యూనిచ్ విశ్వవిద్యాలయం, జర్మనీలోని 'Institute fur Koranforschung' అనే విద్యాసంస్థ 42,000 కంటే అధికంగా పూర్తి ఖుర్ఆన్ ప్రతులను, ఖుర్ఆన్ ప్రతుల భాగాలను సేకరించి, క్షుణ్ణంగా పరిశోధించినది. దాదాపు 50 సంవత్సరాలు జరిగిన ఈ పరిశోధనల తరువాత వివిధ ప్రతుల మధ్య నుండే విభేదాల, వ్యత్యాసాల విషయంలోనైతే వాటి మధ్యన ఎలాంటి భేదాలు లేవు - నకలు చేసే వారి ద్వారా దొర్లే చిన్నచిన్న తప్పులు తప్ప. రెండవ ప్రపంచ యుద్ధంలో ఈ విద్యాసంస్థపై అమెరికనులు బాంబులు కురిపించటం వలన, ఇది ధ్వంసమైపోయినది[1].

## ఖుర్ఆన్ వచనాల ప్రామాణికత:

ఖుర్ఆన్ నేటికీ తను అవతరించిన అసలు భాష 'అరబీ'లోనే ఖుర్ఆన్ ఉన్నది. ఖుర్ఆన్ సృష్టికర్త నుండి వచ్చిన గ్రంథమని ఒకవేళ పాఠకులకు నమ్మకం కలగకపోతే, సూరహ్ అన్నిసా అనే అధ్యాయములో (4:82) అది తన పాఠకులను, తనలో ఏమైనా తప్పులుంటే వాటిని కనుగొనమని ఇలా సవాలు చేస్తున్నది.

أَفَلَا يَتَدَبَّرُونَ الْقُرْآنَ وَلَوْ كَانَ مِنْ عِنْدِ غَيْرِ اللهِ لَوَجَدُوا فِيهِ اخْتِلَافًا كَثِيرًا (82)

"ఏమీ? వారు ఖుర్ఆన్ ను గురించి ఆలోచించరా? ఒకవేళ ఇది అల్లాహ్ తరఫు నుండి గాక ఇతరుల తరఫు నుండి వచ్చి వుంటే, అందులో ఎన్నో పరస్పర విరుద్ధమైన విషయాలను చూసేవారు!" ఖుర్ఆన్ (4:82)

1. Muhammad Rasullullah, p.179

ఖుర్ఆన్ గ్రంథం తను తెలుపుతున్న ఆలోచనలపై మరియు ప్రతిపాదనలపై అసాధారణమైన స్థిరత్వాన్ని కలిగి ఉన్నది. ఖుర్ఆన్ యొక్క ఒక ఉత్తమమైన ప్రాచ్యానువాదపు పీఠికలో, దాని అనువాదకుడు ఆర్థుర్ జాన్ అర్బెర్రీ (Arthur John Arberry) ఇలా వ్రాసినాడు: "మొత్తం ఖుర్ఆన్ లో పరిచిత విషయాంశాల సముదాయమే నడుస్తూ, ప్రతి సూరహ్[1] ఆ విషయాంశాలలో నుండి ఒకటి లేదా అనేక విషయాలను సవిస్తారంగా విపులీకరిస్తూ ఉంటుంది లేదా క్లుప్తంగా[2] పేర్కొంటూ ఉంటుంది." శ్రవణానందకర మైన సంగీత భాషలో, ప్రతి సూరహ్ - మొత్తంగా లేదా భాగాలుగా అంశాలు మాటిమాటికీ పునరావృత్తం అవుతూ సంకలనం చేయబడిన ఒక మహాకావ్యం. సూక్ష్మమైన వివిధ ఛందోబద్ధమైన సంభాషణల ప్రవాహంతో సామ్యం మరియు పోలిక పటిష్టం చేయబడుతూ కొనసాగుతుంది.[3]

ఖుర్ఆన్ లోని వైజ్ఞానిక శాస్త్ర విషయాలు స్థిరమైనవిగా మరియు మాటలలో వివరించనలవికానంత యథార్థమైనవిగా ఋజువైనాయి. 1976లో ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ మెడిసిన్ లో "Physical and Embryological Data in Quran" అనే పేరుతో ఇవ్వబడిన ఒక ప్రసంగంలో డాక్టర్ మౌరిస్ బుకైల్లె (Dr. Mourice Bucaille) ఇలా పలికినాడు "తన అవతరణ కాలపు జ్ఞాన స్థాయికి మించి సత్యవాక్కులు కలిగియున్న ఖుర్ఆన్ వంటి గొప్ప దివ్యగ్రంథం, మానవ పరిశోధనా రచనలలో లేనేలేదు. ఖుర్ఆన్ లోని వైజ్ఞానిక అంశాలతో పోల్చగలిగే వైజ్ఞానిక పరశోధనలు నేటి ఆధునిక

---

1. ఖుర్ఆన్ యొక్క అధ్యాయం
2. సంక్షిప్తంగా లేదా సూచన ప్రాయంగా తెలుపుతుంది
3. The Koran Interpreted, p. 28.

పరిజ్ఞాన అభివృద్ధి వలననే సాధ్యమవుతున్నాయి."[1] (నేటి ఆధునిక విజ్ఞాన అభివృద్ధి కారణంగా ఖుర్ఆన్ లో తెలుపబడిన అనేక అత్యాధునిక విషయాలను, ప్రాచీన చారిత్రక విషయాలను మనం కొంతవరకైనా అర్థం చేసుకో గలుగుతున్నాము.)

ఖుర్ఆన్ యొక్క ప్రామాణికతను గురించి మాట్లాడుతూ, ప్రొఫెసర్ రేనోల్డు ఎ. నికోల్సన్ (Professor Reynold A. Nicholson) ఇలా పలికినాడు, "(ఖుర్ఆన్ లో) అద్వితీయమైన, అపూర్వమైన విషయాలు ఉన్నాయి. ఇంకా అసలు మూలాధారాల (origin) గురించి మరియు ఆరంభపు ఇస్లామీయ అభివృద్ధి గురించి పరిశోధించటానికి, ఖచ్చితమైన ప్రమాణాలతో కూడిన సాక్ష్యాధారాలు ఉన్నాయి. అలాంటి మహోన్నతమైన ప్రామాణికత బౌద్ధమతం లోనూ, క్రైస్తవ మతంలోనూ మరియు మరే ఇతర ప్రాచీన మతాలలోనూ సజీవంగా లేదు."[2]

ఫలితంగా, 'జీసస్ ఎవరు మరియు ఆయన అసలు సందేశం ఏమిటి' అనే దానిని నిర్ధారించే సరైన మార్గానికి కేవలం ఖుర్ఆన్ మాత్రమే ప్రాతినిధ్యం వహించగలదు. అంతేకాక బైబిలులో సృష్టికర్త అవతరింపజేసిన దానిలో నుండి ఎంత భాగం ఇంకా అసలు రూపంలో మిగిలి ఉన్నదనే విషయాన్ని నిర్ధారించటానికి కూడా ఖుర్ఆన్ ఉపయోగపడుతుంది.

ప్రవక్త మూసాపై అవతరింపజేయబడిన దివ్యవాక్కు ఒరిజినల్ తౌరాహ్ ను, ప్రవక్త దావీదు కు ఇవ్వబడిన అసలు Psalms ను, ప్రవక్త జీసస్ కు ఇవ్వబడిన అసలు బైబిలును తమ విశ్వాసపు మూలస్థంభాలలో భాగంగా స్వీకరించమని ఖుర్ఆన్ లో

1. The Quran and Modern Science, p.6.
2. Literary History of the Arabs, p. 143.

అల్లాహ్ విశ్వాసులను ఆజ్ఞాపించటం వలన, ముస్లింలు అవతరింప జేయబడిన దివ్యావతరణల మూలగ్రంథాలన్నింటినీ విశ్వసించటం తప్పనిసరి. అయితే, ఖుర్ఆన్ లో క్రింద తెలుపబడినట్లుగా, అవి అవతరింప జేయబడిన నాటి అసలు రూపంలో ఆ దివ్యావతరణలు, ఎంతమాత్రమూ మిగిలి లేవు. వివిధ కాలాలలో ప్రజలు తమ స్వంత అభీష్టాలకు అనుగుణంగా వాటిలో అనేక మార్పులూ – చేర్పులూ చేసివేసారు.

**فَوَيْلٌ لِلَّذِينَ يَكْتُبُونَ الكِتَابَ بِأَيْدِيهِمْ ثُمَّ يَقُولُونَ هَذَا مِنْ عِنْدِ اللهِ لِيَشْتَرُوا بِهِ ثَمَنًا قَلِيلًا فَوَيْلٌ لَهُمْ مِمَّا كَتَبَتْ أَيْدِيهِمْ وَوَيْلٌ لَهُمْ مِمَّا يَكْسِبُونَ (2:79)**

"కావున ఎవరైతే తమ చేతులారా ఒక పుస్తకాన్ని వ్రాసి - దాని వల్ల తుచ్ఛమూల్యం పొందే నిమిత్తం - 'ఇది అల్లాహ్ తరఫు నుండి వచ్చింది' అని (ప్రజలకు) చెబుతారో, వారికి వినాశముంది. వారి చేతులు వ్రాసినందుకు, వాటికి వినాశముంది మరియు వారు సంపాదించిన దానికి కూడా వినాశముంది!" ఖుర్ఆన్ 2:79

అంతేకాక పాతనిబంధన యొక్క యిర్మీయా 8:8 లో దేవుడు ఇలా పలుకుతున్నాడు "మేము జ్ఞానులమనియు, యెహోవా ధర్మశాస్త్రము తమ యొద్దనున్న దనియు మీరేల అందురు? నిజమే గాని శాస్త్రుల కల్లకలము అబద్ధముగా దానికి అపార్థము చేయుచున్నది."[1]

1. Revised Standard Version.

# 2. జీసస్ - వ్యక్తిత్వం

క్రితం అధ్యాయంలో గుర్తించబడినట్లుగా, బైబిలు గ్రంథాలు అంటే క్రొత్త మరియు పాత నిబంధనలు రెండూ నమ్మదగిన మూలగ్రంథాల స్థాయిలో మిగిలి లేవు మరియు జీసస్ అనే ఉత్తమ పురుషుడిని గురించిన వాస్తవం, ఆయన పంపబడిన లక్ష్యం మరియు ఆయన సందేశం గురించిన వాస్తవాలు తెలుసుకునేందుకు నమ్మకమైన మూలాధారాలుగా ఉపయోగపడజాలవు. కానీ, స్వచ్ఛమైన ఖుర్ఆన్ వచనాల వెలుగులో ఈ గ్రంథాలను నిశితంగా పరిశీలించినట్లయితే, జీసస్ గురించి బైబిలులో ఇంకా సజీవంగా మిగిలి ఉన్న కొన్ని సత్యాలు బహిర్గతమవుతాయి.

## జీసస్ - ఒక సందేశహరుడు, ఒక ప్రవక్త

ఖుర్ఆన్ గ్రంథం మొత్తంలో అల్లాహ్ యొక్క సందేశహరునిగానే జీసస్ పేర్కొనబడినారు. సూరహ్ అస్సఫ్ లో జీసస్ గురించి అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు:

وَإِذْ قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ يَا بَنِي إِسْرَائِيلَ إِنِّي رَسُولُ اللهِ إِلَيْكُمْ مُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرَاةِ وَمُبَشِّرًا بِرَسُولٍ يَأْتِي مِنْ بَعْدِي اسْمُهُ أَحْمَدُ فَلَمَّا جَاءَهُمْ بِالْبَيِّنَاتِ قَالُوا هَٰذَا سِحْرٌ مُبِينٌ (6)

మర్యమ్ కుమారుడైన ఈసా (జీసస్) ఇలా పలికారు "ఓ ఇస్రాయీల్ సంతతివారలారా! నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన అల్లాహ్ యొక్క సందేశహరుణ్ణి, నాకు పూర్వం, వచ్చి ఉన్న తౌరాత్ గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను మరియు నా తర్వాత రాబోయే ప్రవక్త యొక్క శుభసందేశం ఇస్తున్నాను – ఆయన పేరు అహ్మద్." 61:6

క్రొత్త నిబంధనలో జీసస్ ఒక సందేశహరునిగా, ప్రవక్తగా బలపరుస్తున్న అనేక వచనాలు ఉన్నాయి. మత్తయి సువార్త 21:11

లో ఆయన కాలం ప్రజలు ఆయనను ప్రవక్తగా సంభోదించేవారని నమోదు చేయబడినది: “జనసమూహము – ఈయన గలిలయ లోని నజరేతువాడగు ప్రవక్తయైన యేసని చెప్పిరి”

మార్కు సువార్త 6:4లో జీసస్ స్వయంగా, తనను తాను ప్రవక్తగా పేర్కొన్నట్లు నమోదు చేయబడినది: “అందుకు యేసు – ప్రవక్త తన దేశములోను, తన బంధువులలోను, తన యింటివారి లోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను.”

ఇంకా మత్తయి సువార్త 10:40లో సందేశహరునిగా పంపబడవలసిన జీసస్ పంపబడినాడని నమోదుచేయబడినది: “మిమ్ము చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును; నన్ను చేర్చుకొను వాడు నన్ను పంపినవాని చేర్చుకొనును”

యోహాను 17:3లో జీసస్ ఇలా పలికినట్లు నమోదు చేయబడినది: “అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.”[1]

## జీసస్ – ఒక మానవుడు

ఖుర్ఆన్ దివ్యవాణి జీసస్ ప్రవక్తత్వాన్ని దృఢంగా సమర్ధించటమే కాక, జీసస్ దైవత్వాన్ని స్పష్టంగా నిరాకరిస్తున్నది. సూరహ్ అల్ మాయిదహ్ 5:75లో జీసస్ ఆహారం భుజించేవారని పేర్కొనబడినది. అది దైవానికి వర్తించని ఒక మానవ లక్షణం.

مَا الْمَسِيحُ ابْنُ مَرْيَمَ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ وَأُمُّهُ صِدِّيقَةٌ كَانَا يَأْكُلَانِ الطَّعَامَ انْظُرْ كَيْفَ نُبَيِّنُ لَهُمُ الْآيَاتِ ثُمَّ انْظُرْ أَنَّى يُؤْفَكُونَ (75)

1. ఇంకా చూడండి - యోహాను సువార్త 4:34, 5:30, 7:16 & 28, 11:42, 13:16, 14:24.

"మర్యమ్ కుమారుడు మసీహ్ (క్రీస్తు) కేవలం ఒక ప్రవక్త మాత్రమే. అతనికి పూర్వం కూడా అనేక ప్రవక్తలు గతించారు. మరియు అతని తల్లి సత్యవతి. వారిద్దరూ ఆహారం తినేవారు. చూడండి! మేము వారికి (ప్రజలకు) ఈ సూచనలను ఎలా స్పష్టపరచామో! అయినా చూడండి! ఏవిధంగా వారు మోసగింపబడుతున్నారో (సత్యం నుండి మరలింపబడుతున్నారో)!"

క్రొత్త నిబంధనలో జీసస్ దైవత్వాన్ని నిరాకరిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు మత్తయి సువార్త 19:17లో తనను "ఓ మంచివాడా" అని సంబోధించిన వానితో జీసస్ ఇలా పలికినాడు: "అందుకాయన – మంచి కార్యమును గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచి వాడొక్కడే." జీసస్ 'మంచివాడా'[1] అని పిలవబడటాన్నే తిరస్కరించి, 'కేవలం దేవుడు మాత్రమే నిజమైన మంచివాడు' అని పలికిన మాటల ద్వారా ఆయన 'తాను దేవుడిని కాననే' విషయాన్ని స్పష్టపరుస్తున్నాడు.

యోహాను సువార్త 14:28లో జీసస్ ఇలా పలికినాడు: "తండ్రి నాకంటే గొప్పవాడు". 'తండ్రి' తన కంటే గొప్పవాడు అని పలకటం ద్వారా జీసస్ తనకు తానుగా సృష్టికర్త నుండి వేరుపరుచుకుంటున్నాడు. అలాగే యోహాను సూవార్త 20:17లో తన సహచరులకు తెలుపమని మగ్దలేనే మరియతో జీసస్ ఇలా పలికినాడని ఉన్నది "..... నా తండ్రియు మీ తండ్రియు, నా

---

1. 'పరిపూర్ణమైన మంచివాడి'గా పిలవబడటాన్ని జీసస్ ఇక్కడ తిరస్కరిస్తున్నాడు. ఎందుకంటే పరిపూర్ణత్వం కేవలం దైవానికి మాత్రమే చెందుతుంది. ఆయన 'మంచివాడే', కానీ 'మనుష్య కుమారుడి' గా (మత్తాయి 19:29) - ఆయన స్వయంగా అలా పిలవబడటాన్ని ఇష్టపడినారు – (మానవ మాత్రుడిగా) ఆయన కూడా పొరపాటు చేసే అవకాశం ఉన్నది.

దేవుడును మీ దేవుడునైన వాని యొద్దకు ఎక్కిపోవుచున్నానని వారితో చెప్పుమనెను.” దేవుడిని గురించి జీసస్ ‘నా తండ్రియు, మీ తండ్రియు’ అని పలకటం ద్వారా ఆయన మరియు సృష్టికర్త వేర్వేరనే విషయం మరింతగా స్పష్టమవుతున్నది. ఇంకా, దేవుడిని ‘నా దేవుడును’ అని పలకటం ద్వారా, ఆయనే దేవుడని అతి తెలివిగా వాదించటానికి ఆయన ఎవ్వరికీ, ఏ అవకాశాన్నీ వదలలేదు.

అంతేకాక, చర్చీ పవిత్రమైనవిగా పరిగణించే పాల్ యొక్క కొన్ని రచనలలో కూడా దేవుడికి భిన్నంగా మరియు వేరుగా, జీసస్ ను ‘ఒక మానవుడిగా’ పేర్కొనటం జరిగినది. మొదటి తిమోతి 2:5లో పాల్ ఇలా వ్రాసినాడు: “దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు.”

ప్రవక్త జీసస్ విషయంలో జరిగినట్లుగా ఆయన సహచరులు ఆయనను దేవుడి లేదా దేవుడి భాగస్వామి స్థాయికి చేర్చకుండా, వారిని నిరోధించటానికి, ఖుర్ఆన్ లో ‘ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా మానవుడే’ అనే విషయాన్ని స్పష్టపరుస్తున్న వచనాలు ఉన్నాయి. ఉదాహరణకు ఖుర్ఆన్ లోని సూరహ్ అల్ కహాఫ్: 18:110లో తన సందేశాన్ని వినే వారందరికీ ఇలా తెలియజేయమని అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఆదేశించినాడు:

قُلْ إِنَّمَا أَنَا بَشَرٌ مِثْلُكُمْ يُوحَى إِلَيَّ أَنَّمَا إِلَهُكُمْ إِلَهٌ وَاحِدٌ فَمَنْ كَانَ يَرْجُوا لِقَاءَ رَبِّهِ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِ أَحَدًا (110)

(ఓ ప్రవక్తా!) ఇంకా ఇలా అను: “నిశ్చయంగా, నేను కూడా మీలాంటి ఒక మానవుడినే! నాపై దివ్యజ్ఞానం (వహీ) అవతరింపజేయబడింది. నిశ్చయంగా, మీ ఆరాధ్యదేవుడు ఆ ఏకైకదైవం(అల్లాహ్) మాత్రమే!”

ఖుర్ఆన్ లోని సూరహ్ అల్ అరాఫ్: 7:187లో అంతిమ ఘడియ యొక్క జ్ఞానం కేవలం అల్లాహ్ వద్దనే ఉందనే విషయాన్ని ధృవీకరించమని అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇలా తెలిపినాడు.

يَسْأَلُونَكَ عَنِ السَّاعَةِ أَيَّانَ مُرْسَاهَا قُلْ إِنَّمَا عِلْمُهَا عِنْدَ رَبِّي لَا يُجَلِّيهَا لِوَقْتِهَا إِلَّا هُوَ ثَقُلَتْ فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ لَا تَأْتِيكُمْ إِلَّا بَغْتَةً يَسْأَلُونَكَ كَأَنَّكَ حَفِيٌّ عَنْهَا قُلْ إِنَّمَا عِلْمُهَا عِنْدَ اللهِ وَلَكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ (187)

(ఓ ప్రవక్తా!) వారు నిన్ను ఆ అంతిమ ఘడియను గురించి: "అది ఎప్పుడు రానున్నది?" అని అడుగుతున్నారు. వారితో ఇలా అను: "నిస్సందేహంగా, దాని జ్ఞానం నా ప్రభువుకు మాత్రమే ఉంది. ఆయన కాకుండా ఇంకెవరూ దాని సమయాన్ని తెలుపలేరు."

గోస్పెలులో మార్కు : 13:31-32ను అనుసరించి, అంతిమ ఘడియ ఎప్పుడు సంభవిస్తుందనే దానిగురించి తనకు జ్ఞానం ఉందనే విషయాన్ని ఇలా పలుకుతూ జీసస్ స్వయంగా తిరస్కరించినాడు: "ఆకాశమును భూమియును గతించును గాని నా మాటలు గతింపవు. ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు." అల్లాహ్ యొక్క విశేష గుణగణాలలో సర్వజ్ఞత, సర్వ విషయాల జ్ఞానం, అన్నింటి జ్ఞానం కలిగి ఉండటం కూడా ఒకటి. కాబట్టి, అంతిమ ఘడియ గురించి తనకు జ్ఞానం లేదని ఆయన తిరస్కరించటం అంటే తనకు ఆపాదిస్తున్న

దైవత్వాన్ని కూడా ఆయన తిరస్కరిస్తున్నట్లే. ఎందుకంటే అంతిమ ఘడియ గురించి తెలియని శక్తి, విశ్వప్రభువు కాలేడు.[1]

## అద్భుత జన్మ

జీసస్ యొక్క నిష్కళంకమైన జన్మగాథను ఖుర్ఆన్ ధృవీకరిస్తుంది. అయితే జీసస్ జన్మ గురించి ఖుర్ఆన్ లో ఇలా ఉన్నది – మేరీ ఒక కన్యపడుచు. మేరీ జీవితం మేరీ తల్లిచే దైవారాధనకు అంకితం చేయబడినది. ఒక ప్రార్ధనాలయంలో ఏకాంతంగా ఆవిడ దైవారాధన లీనమై ఉండగా, దైవదూతలు ఆవిడ వద్దకు వచ్చి,త్వరలోనే ఆవిడ గర్భవతి అవుతుందనే వార్త తెలిపెను.

**إِذْ قَالَتِ الْمَلَائِكَةُ يَا مَرْيَمُ إِنَّ اللهَ يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِنْهُ اسْمُهُ الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ وَجِيهًا فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَمِنَ الْمُقَرَّبِينَ (3:45)**

"ఓ మర్యమ్! నిశ్చయంగా అల్లాహ్ నీకు తన వాక్కును గురించిన శుభవార్తనిస్తున్నాడు. అతని పేరు 'మసీహ్ ఈసా ఇబ్నె మర్యమ్'. ఆయన ఇహలోకంలోనూ, పరలోకంలోనూ ఎంతో గౌరవనీయుడు అవుతాడు మరియు అల్లాహ్ కు బాగా దగ్గరి వారిలోని వాడవుతాడు." ఖుర్ఆన్ 3:45

**قَالَتْ رَبِّ أَنَّى يَكُونُ لِي وَلَدٌ وَلَمْ يَمْسَسْنِي بَشَرٌ قَالَ كَذَلِكِ اللهُ يَخْلُقُ مَا يَشَاءُ إِذَا قَضَى أَمْرًا فَإِنَّمَا يَقُولُ لَهُ كُنْ فَيَكُونُ (3:47)**

---

1. ఖుర్ఆన్ లో మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా చేసిన ఉపదేశాలలో ఎన్నో హెచ్చరికలున్నా, కొందరు ముస్లిములు ఆయన స్థాయిని, అల్లాహ్ స్థాయికి ఎత్తి, అల్లాహ్ దైవత్వంలో భాగస్వామ్యం కల్పించి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నే తిన్నగా వేడుకుంటూ లేక ఆయన వసీలా ద్వారా అల్లాహ్ ను వేడుకుంటూ అల్లాహ్ యొక్క ఉలూహియత్ లో షిర్క్ చేస్తున్నారు.

అప్పుడు ఆమె ఇలా అన్నది: "ఓ నా ప్రభూ! నాకు కుమారుడు ఎలా కలుగుతాడు? ఏ పురుషుడు కూడా నన్ను ముట్టుకోనైనా లేదే?" ఆయన (దైవదూత) ఇలా అన్నాడు: "అల్లాహ్ తాను తలచిన దానిని ఇలాగే సృష్టిస్తాడు. ఆయన ఏ పనైనా చేయాలని అనుకున్నప్పుడు కేవలం 'అయిపో!' అని అంటాడు, అంతే అది అయిపోతుంది." ఖుర్ఆన్ 3:47

జీసస్ యొక్క స్వచ్ఛమైన మహాద్భుత సృష్టి, ఆయన మనుష్య స్వభావాన్ని మార్చజాలదని ఖుర్ఆన్ స్పష్టపరుస్తున్నది. ఆయన సృష్టి కూడా ఆదం సృష్టి వంటిదే. జీసస్ తండ్రి లేకుండా సృష్టించబడితే, ఆదం అలైహిస్సలాం తల్లీ – తండ్రీ, ఇద్దరూ లేకుండా సృష్టించబడినారు.

**إِنَّ مَثَلَ عِيسَى عِنْدَ اللهِ كَمَثَلِ آدَمَ خَلَقَهُ مِنْ تُرَابٍ ثُمَّ قَالَ لَهُ كُنْ فَيَكُونُ (3:59)**

“నిశ్చయంగా, అల్లాహ్ వద్ద ఈసా యొక్క ఉదాహరణ ఆదము వంటిదే. అతనిని (ఆదమ్ ను) అల్లాహ్ మట్టితో చేసాడు. తరువాత అతనితో "అయిపో!" అనగానే, అతను ఉనికిలోనికి వచ్చాడు.” ఖుర్ఆన్ 3:59

## మహిమలు

జీసస్ గురించి బైబిలులో తెలుపబడిన అనేక మహిమలను ఖుర్ఆన్ ధృవీకరిస్తుంది. అంతేకాక బైబిలులో తెలుపబడని మరికొన్నింటిని కూడా ఖుర్ఆన్ తెలుపుతున్నది. ఉదాహరణకు పుట్టుక నుండే జీసస్ దైవప్రవక్త (రసూలుల్లాహ్) అనియు మరియు ఆయన మొదటి మహిమ ఊయలలో నుంచే అంటే శిశువుగా ఉన్నప్పుడే మాట్లాడటమనియు ఖుర్ఆన్ స్పష్టంగా ప్రకటిస్తున్నది.

జీసస్ కు జన్మనిచ్చిన తరువాత ప్రజలు మర్యమ్ పై వ్యభిచారిణి అనే నిందమోపినారు. వారి నిందకు తను జవాబిచ్చే బదులు ఆవిడ తనకు పుట్టిన ఆ పసిపిల్లవాని వైపు చూపించినది.

**فَأَشَارَتْ إِلَيْهِ قَالُوا كَيْفَ نُكَلِّمُ مَنْ كَانَ فِي الْمَهْدِ صَبِيًّا (29) قَالَ إِنِّي عَبْدُ اللهِ آتَانِيَ الْكِتَابَ وَجَعَلَنِي نَبِيًّا (30) 19:29-30**

“అపుడామె అతని (ఆ బాలుని) వైపు సైగ చేసింది. వారన్నారు: ‘తొట్టెలో వున్న ఈ బాలునితో మేమెలా మాట్లాడగలము?’. (బాలుడు) అన్నాడు: ‘నిశ్చయంగా, నేను అల్లాహ్ దాసుణ్ణి. ఆయన నాకు దివ్యగ్రంథాన్నిచ్చి, నన్ను ప్రవక్తగా నియమించాడు.’ ” ఖుర్ఆన్ 19:29-30

అల్లాహ్ ఆజ్ఞతో మృతులను మరల బ్రతికించటం, కుష్ఠు రోగులను నయం చేయటం మరియు అంధులకు దృష్టి ప్రసాదించటం వంటి జీసస్ యొక్క మహిమలతో పాటు బైబిలులో నమోదు చేయబడని మరొక మహిమనూ ఖుర్ఆన్ ఉదహరించినది. అల్లాహ్ ఆజ్ఞతో జీసస్ మట్టితో పక్షుల ఆకారాన్ని తయారుచేసి, వాటిపై ఊదగానే అవి సజీవులై ఎగరటం ప్రారంభించాయి. కానీ, ఖుర్ఆన్ మొత్తంలో నొక్కిచెప్పబడిన విషయం ఏమిటంటే, జీసస్ ఎప్పుడు ఏ మహిమ చూపినా, అది ప్రభువు అనుమతితోనే అలా జరిగినదని, ఆయన ప్రజలకు స్పష్టపరచేవారు. పూర్వపు ప్రవక్తలు తమ సహచరులకు స్పష్టం చేసినట్లుగా, జీసస్ కూడా తనకు తానుగా ఏ మహిమా చేయటం లేదని తన సహచరులకు స్పష్టపరచినారు.

జీసస్ కు దైవత్వాన్ని ఆపాదించేవారు దురదృష్టవశాత్తు ఆయన మహిమలను సాధారణంగా వారి వాదనకు సాక్ష్యాలుగా చూపుతుంటారు. అయితే పాత నిబంధనలో ఇతర ప్రవక్తలు కూడా

అపే మహిమలు లేక వాటికి సమానమైన మహిమలు చేసినట్లుగా నమోదు చేయబడి ఉన్నది.

| | |
|---|---|
| కేవలం ఐదు రొట్టెలు మరియు రెండు చేపలతో జీసస్ 5,000 మంది భోజనం పెట్టెను. | యవల పిండితో చేయబడిన యిరువది రొట్టెలు మరియు కొన్ని గోధుమ/ మొక్కజొన్న కంకులను ఎలీషా 100 మందికి వడ్డించగా, వారు తిన్న తరువాత ఇంకా మిగిలెను. (2రాజులు 4:44) |
| జీసస్ కుష్ఠురోగులను నయం చేసెను. | కుష్ఠురోగైన నయమానును ఎలీషా నయం చేసెను. (2రాజులు 5:14) |
| జీసస్ అంధులకు చూపు వచ్చేట్లుగా చేసెను. | ఎలీషా అంధులకు చూపు వచ్చేట్లుగా చేసెను. (2రాజులు 6:17- 20) |
| జీసస్ మృతులను జీవింపజేసెను. | ఎలీషా కూడా అలాగే చేసెను.(2రాజులు17:22) ఎలీషా కూడా అలాగే చేసెను.(2రాజులు4:34) అంతేగాక ఎలీషా ఎముకలు కూడా మృతులను తిరిగి జీవింపజేసినవి. (2రాజులు 13:21) |
| జీసస్ నీటిపై నడిచెను. | మోసెస్ మరియు ఆయన సహచరులు మృతసముద్రాన్ని దాటినారు. (నిర్గమకాండము 14:22) |

జీసస్ తనకు తానుగా ఏమీ చేయలేదని క్రొత్త నిబంధనలోని కొన్ని వచనాలు ధృవీకరిస్తున్నాయి.

యోహాను సువార్త 5:30లో జీసస్ ఇలా పలికినట్లు వ్రాయబడింది: “నా అంతట నేనే ఏమియు చేయలేను;”

లూకా సువార్త 11:20లో జీసస్ ఇలా పలికినట్లు వ్రాయబడింది: “అయితే నేను దేవుని వ్రేలితో దయ్యములను

వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది.”

అపోస్తలుల కార్యములు 2:22లో పౌలు ఇలా వ్రాసెను: “ఇశ్రాయేలువారలారా, యీ మాటలు వినుడి, దేవుడు నజరేయుడగు యేసు చేత అద్భుతములను మహత్కార్యములను సూచన క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తన వలన మెప్పు పొందినవానిగా మీకు కనబరచెను;”

## జీసస్ దైవత్వానికి నిదర్శనం?

జీసస్ యొక్క దైవత్వానికి సాక్ష్యంగా కేథలిక్కుల మరియు ప్రొటెస్టంటుల చర్చీలు అనేక వచనాలను వివరించాయి. అయితే, ఆ వచనాలను నిశితంగా పరిశీలించినట్లయితే - అనేక ఇతర అర్థాలకు సూచించే విధంగా వాటి పదాలు అస్పష్టమైవిగా లేదా బైబిలు యొక్క ఆరంభపు చేతివ్రాత గ్రంథాలలో లేకుండా క్రమంగా చేర్చబడిన అదనపు విషయాలుగా అవి గుర్తింపబడతాయి. అతి సాధారణంగా వినబడుతూ ఉండే కొన్ని వాదనలు:

## 1. అల్ఫా మరియు ఒమెగా

1ప్రకటన గ్రంథము 8వ వచనంలో తన గురించి జీసస్ ఇలా పలికినట్లు సూచించబడింది: “అల్ఫాయు ఒమెగయు నేనే. వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు”. ఇవి సర్వలోక సృష్టికర్త యొక్క దివ్యలక్షణాలు. పర్యవసానంగా, ఇక్కడ జీసస్ దైవత్వాన్ని దావా చేస్తున్నట్లుగా తొలికాలపు క్రైస్తవులు అభిప్రాయపడినారు. అయితే, పైన పేర్కొనబడిన పదాలు KJVను

అనుసరించి ఉన్నాయి. RSVలో, బైబిలు పండితులు అనువాదాన్ని సరిదిద్ది, ఇలా వ్రాసినారు. "'అల్ఫాయు ఒమెగయు నేనే' అని ప్రభుదేవుడు సెలవిచ్చినాడు - ఎవరైతే ప్రస్తుతం ఉన్నాడో, అంతకు ముందు నుండీ ఉండినాడో మరియు రాబోయే కాలంలో ఉండ బోతున్నాడో, సర్వశక్తిమంతుడు." కేథలిక్కులచే తయారు చేయ బడిన న్యూ అమెరికన్ బైబిలులో దిద్దుబాటు చేయబడినది. ఆ వచనం యొక్క అనువాదం దాని సందర్భాన్ని అనుసరించి, ఇలా సవరించబడినది: "ప్రభువు ఇలా అంటున్నాడు: 'నేనే అల్ఫాను మరియు ఒమెగాను, ఎవరైతే ప్రస్తుతం ఉన్నానో, అంతకు ముందు నుండీ ఉండినానో మరియు రాబోయే కాలంలో ఉండబోతున్నానో, సర్వశక్తిమంతుడిని.'" ఇది దేవుని యొక్క ప్రకటనే గాని జీసస్ యొక్క ప్రకటన కాదనే విషయం బైబిలులో జరిగిన ఈ సవరణల ద్వారా స్పష్టమవుతున్నది.

## 2. భూలోకంలో రాకముందే ఉనికిలో ఉండటం

జీసస్ దైవత్వాన్ని సమర్థిస్తూ సామాన్యంగా పేర్కొనబడే మరో వచనం యోహాను సువార్త 8:58 - "యేసు – అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్ప చున్నాననెను". ఈ భూలోకంలో ప్రత్యక్షమవటం కంటే ముందే జీసస్ ఉనికిలో ఉన్నాడని సూచించటానికి ఈ వచనం వాడబడు తున్నది. భూమిపై ఆయన పుట్టుక కంటే ముందే ఆయన ఉనికిలో ఉండిన కారణంగా, జీసస్ తప్పకుండా దేవుడై ఉంటాడనే సారాంశం దీని నుండి తీయబడుతున్నది. అయితే భూమిపై జన్మించక మునుపే ప్రవక్తలు మరియు మానవులు ఉనికిలో ఉండినారనే విషయం ఖుర్ఆన్ లోనూ మరియు పాత నిబంధన లోను మామూలు విషయంగా తెలుపబడినది. యిర్మీయా గ్రంథంలో యిర్మీయా తన

గురించి స్వయంగా ఇలా వివరించినాడు - "యెహొవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను – గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భము నుండి బయటపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని." యిర్మీయా 1:4-5

సామెతల గ్రంథంలో ప్రవక్త సులైమాను ఇలా సెలవిచ్చెను: "అనాదికాలము మొదలుకొని మొదటి నుండి భూమి ఉత్పత్తియైన కాలమునకు పూర్వము నేను నియమింపబడితిని. ప్రవాహ జలములు లేనప్పుడు, నీళ్లతో నిండిన ఊటలు లేనప్పుడు నేను పుట్టితిని. పర్వతములు స్థాపింపబడక మునుపు, కొండలు పుట్టక మునుపు, భూమిని దాని మైదానములను ఆయన చేయక మునుపు, నేల మట్టిని రవంతయు సృష్టింపక మునుపు నేను పుట్టితిని. ఆయన ఆకాశవిశాలమును స్థిరపరచినప్పుడు, మహాజలముల మీద మండలమును నిర్ణయించినప్పుడు నేనక్కడ నుంటిని." సామెతలు 8:23-27

యోబు గ్రంథంలో ప్రవక్త యోబును దేవుడు ఇలా సంబోధించినాడు: "నేను భూమికి పునాదులు వేసినప్పుడు నీవెక్కడ నుంటివి? నీకు వివేకం కలిగిఉన్న యెడల చెప్పుము."... "ఇదంతయు నీకు తెలిసియున్నది గదా. నీవు బహువృద్ధుడవు నీవు అప్పటికే పుట్టియుంటివి." యోబు గ్రంథము 38:4 & 21

ఖుర్ఆన్ లో భౌతిక ప్రపంచ సృష్టికి ముందే మానవుడు ఆధ్యాత్మిక రూపంలో ఉనికిలో ఉన్నాడని అల్లాహ్ తెలిపినాడు:

**وَإِذْ أَخَذَ رَبُّكَ مِنْ بَنِي آدَمَ مِنْ ظُهُورِهِمْ ذُرِّيَّتَهُمْ وَأَشْهَدَهُمْ عَلَى أَنْفُسِهِمْ أَلَسْتُ بِرَبِّكُمْ قَالُوا بَلَى شَهِدْنَا أَنْ تَقُولُوا يَوْمَ الْقِيَامَةِ إِنَّا كُنَّا عَنْ هَذَا غَافِلِينَ (7:172)**

“మరియు (జ్ఞాపకం చేసుకోండి!) నీ ప్రభువు ఆదమ్ సంతతివారి వీపుల నుండి వారి సంతానాన్ని తీసి, వారికి వారినే సాక్షులుగా నిలబెట్టి: ‘ఏమీ? నేను మీ ప్రభువును కానా?’ అని అడుగగా! వారు: ‘అవును! (నీవే మా ప్రభువని) మేము సాక్ష్యమిస్తున్నాము.’ అని జవాబిచ్చారు. తీర్పుదినమున మీరు: ‘నిశ్చయంగా, మేము దీనిని ఎరుగము.’ అని అనగూడదని.” ఖుర్ఆన్ 7:172

కాబట్టి, “అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను” అనే ప్రవక్త జీసస్ యొక్క వచనం ఆయన యొక్క దైవత్వానికి నిదర్శనంగా ఉపయోగపడ లేదు. యోహాను సువార్త 8:54-58 సందర్భాన్ని అనుసరించి, దేవుడు తన ప్రవక్తల గురించిన జ్ఞానాన్ని విశ్వసృష్టి కంటే ముందే కలిగి ఉండటం గురించి జీసస్ చెప్పి ఉండవచ్చని భావించవచ్చు.

## 3. దేవుడి కుమారుడు

జీసస్ యొక్క దైవత్వాన్ని సమర్ధించటానికి ఉపయోగించే మరో సాక్ష్యం – జీసస్ పిలవబడే “దేవుని కుమారుడు” అనే పేరు. అయితే పాత నిబంధనలో ఈ పేరు ఇతరుల కొరకు అనేక చోట్ల పేర్కొనబడినది.

ప్రవక్త మూసాను ఫిరౌను వద్దకు వెళ్ళమని ఆదేశించి నపుడు, నిర్గమకాండములో దేవుడు ఇశ్రాయేలును (ప్రవక్త యాకుబును) తన ‘కుమారునిగా’ ఇలా సంభోదించెను. “అప్పుడు నీవు ఫరోతో – ఇశ్రాయేలు నా కుమారుడు, నా జ్యేష్ఠపుత్రుడు; నన్ను సేవించునట్లు నా కుమారుని పోనిమ్మని నీకు ఆజ్ఞాపించు చున్నాను; వాని పంపనొల్లని యెడల ఇదిగో నేను నీ కుమారుని, నీ

జ్యేష్ఠపుత్రుని చంపెదనని యెహోవా సెలవిచ్చు చున్నాడని ఆతనితో చెప్పుమనెను.” నిర్గమకాండము 4:22-23[1]

సమూయేలు రెండవ గ్రంథము 7:13-14లో దేవుడు ప్రవక్త సొలొమన్ ను తన కుమారుడిగా పిలిచెను: “అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను; నేనతనికి తండ్రినై యుందును. అతడు నాకు కుమారుడై యుండును;”

కీర్తనలు గ్రంథంలో దేవుడు ప్రవక్త దావీదును తన కుమారునిగా చేస్తానని ఇలా ప్రమాణం చేసినాడు: “నీవు నా తండ్రివి నా దేవుడవు నా రక్షణ దుర్గము అని అతడు నాకు మొఱ్ఱపెట్టును. కావును నేను అతనిని నా జ్యేష్ఠకుమారునిగా చేయుదును భూరాజులలో అత్యున్నతునిగా నుంచెదను” కీర్తనలు 89:26-27[2]

యోబు గ్రంథం 1:6లో దైవదూతలు ‘దేవుని కుమారులుగా’ పేర్కొనబడెను:“దేవదూతలు (పాదసూచిక: మూలభాషలో దైవ కుమారులు) యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆ దినమున అపవాది యగువాడు వారితో కలిసి వచ్చెను.”[3]

---

1. ఇంకా హోషెయ గ్రంథము (KJV) లోని 1:10వ వచనం చూడండి

2. RSVలో ఇలా చెప్పబడింది: “And I will make him the first born, the highest of the kings of the earth.” ఇంకా యిర్మీయా 31:9 వచనాన్ని కూడా చూడండి - “....ఇశ్రాయేలునకు నేను తండ్రిని కానా? ఎఫ్రాయిము నా జ్యేష్ఠ కుమారుడు కాడా?”

3. ఇంకా యోబు 2:1 మరియు 38:4-7 కూడా చూడండి. దేవుని కుమారుల గురించిన ఇతర ఉల్లేఖనలు Genesis 6:2, Deutronomy 14:1 and Hosea 1:10లలో కూడా ఉన్నాయి.

క్రొత్త నిబంధనలో, 'దేవుని కుమారులు' అనే పేరు జీసస్ కే కాకుండా ఇతరులకు వాడబడిన అనేక సందర్భాలున్నాయి. ఉదారహణకు లూకా తెలిపిన ప్రకారం, గోస్పెల్ గ్రంథకర్త ఆదం వరకు వ్రాసిన జీసస్ పూర్వీకుల జాబితాలో, ఇలా వ్రాసినాడు: "కేయినాను ఎనోషుకు, ఎనోషు షేతుకు, షేతు ఆదాముకు, ఆదాము దేవునికి కుమారుడు." లూకా సువార్త 3:38

అయితే, జీసస్ విషయంలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కేవలం ఆయన మాత్రమే 'దేవుని కన్నకుమారుడని (begotten son of God)[1]', ఇతరులైతే 'దేవుని కుమారులని' పిలవబడేవారు మాత్రమేనని కొందరు వాదిస్తున్నారు. అయితే, కీర్తనల గ్రంథము 2:7 లో దేవుడు ప్రవక్త దావీదుతో ఇలా పలికినట్లు వ్రాయబడి ఉన్నది: "యెహోవా నీకీలాగు సెలవిచ్చెను – నీవు నా కుమారుడవు నేను నేడు నిన్ను కనియున్నాను."

వాస్తవానికి గోస్పెల్ లో జీసస్ తనను తాను 'దేవుని కుమారునిగా'[2] ఎక్కడా పేర్కొనలేదనే అసలు విషయం తప్పక

---

1. ప్రాచీన ఇంగ్లీషు భాషలో 'begotten – కన్న, జనిత' అంటే 'to be fathered by - చే పుట్టించబడవలసిన' అని అర్థం. ఈ పదం దేవునిచే 'సృష్టించబడిన కుమారులకు' ఉపమానంగా వాడబడిన 'కుమారులు' అనే పదం నుండి జీసస్ కు మాత్రమే వర్తించే అసలు 'దేవుని కన్నకుమారుడనే' పదాన్ని వేరుపరచటానికి వాడబడినది.

2. క్రొత్త నిబంధనలోని అపొస్తలుల కార్యములు అనే గ్రంథంలో, జీసస్ తొలి సహచరుల ప్రసంగాల అనేక సంక్షిప్త సంభాషణలు ఉన్నాయి. అవి నాలుగు గోస్పెలులు వ్రాయబడిన నాటి కంటే 40 సంవత్సరాల ప్రాచీనమైనవి అంటే క్రీ.శ. 33 కంటే ముందు తేదీలవి. ఈ సంభాషణలలోని ఒక సంభాషణలో జీసస్ ప్రత్యేకంగా andra apo tou theou (అంద్రా అపొ తౌ థియోయు): 'దేవుడి మనిషి' గానే పేర్కొనబడెను. అంతేకాక ఒక్కసారి కూడా తొలికాలపు ఈ విశ్వాస ప్రకటనా వచనాలు wious tou theou: 'దేవుని కుమారుడు' అనే పదాలను వాడలేదు. కానీ, అనేక సార్లు జీసస్ ను దేవుని సేవకుడిగా మరియు ప్రవక్తగా వాడినాయి. (అపొస్తలు కార్యములు 3:13, 22,23,26).

గమనించవలెను. దానికి బదులుగా, జీసస్ మాటిమాటికీ తనను తాను 'మనుష్యకుమారునిగా(లూకా సువార్త 9:22)' అనేక సార్లు పేర్కొనెను. ఇంకా లూకా సువార్త 4:41లో 'దేవుని కుమారునిగా' పిలవబడటాన్ని వాస్తవానికి ఆయనే స్వయంగా తిరస్కరించినారు. "ఇంతేకాక దయ్యములు – నీవు దేవుని కుమారుడవని కేకలు వేసి అనేకులను వదలిపోయెను. ఆయన క్రీస్తు అని వాటికి తెలిసియుండెను గనుక ఆయన వాటిని గద్దించి వాటిని మాట్లాడనీయలేదు."

దేవుడు ఏకైకుడు, మరియు ఎలాంటి అక్షరభావంలోనూ దేవుడు భార్యను గానీ లేక సంతానాన్ని గాని కలిగి ఉండడనీ హిబ్రూల విశ్వాసం. కాబట్టి, 'దేవుని కుమారుడనే' పదసమూహం 'దేవుని సేవకుడని' మాత్రమే సూచిస్తుంది; తన యొక్క విశ్వసనీయమైన సేవల ద్వారా అతను దేవునికి దగ్గరవుతారుడు మరియు ప్రియమైనవాడవుతాడు – ఎలాగైతే కుమారుడు ఒక తండ్రికి దగ్గర అవుతాడో. గ్రీకు లేదా రోమను సమాజాల నుండి వచ్చిన క్రైస్తవులు తరువాత కాలంలో ఈ పదాన్ని దుర్వినియోగం చేసారు. వారి వారసత్వంలో, 'దేవుని కుమారుడనే' పదసమూహం 'దేవుని అవతారంగా' లేదా 'పురుషదేవుడి మరియు స్త్రీదేవత యొక్క శారీరక కలయిక వలన కలిగిన వ్యక్తిగా' ప్రత్యేకత

---

ఈ ప్రసంగాల ప్రత్యేకత ఏమిటంటే, అవి రోమన్ మతం మరియు గ్రీకు తత్వశాస్త్రాల విశ్వాసం మరియు పరిభాషలచే ప్రభావితం చెందటం కంటే ముందటి అసలు మూలవిశ్వాసాన్నీ మరియు జీసస్ సహచరులు వాడిన పదజాలాన్నీ సరిగ్గా ప్రతిబింబిస్తున్నాయి. జీసస్ ను దైవత్వం లేదా దివ్యపుత్రత్వం ఇంకా చుట్టుకొనని, నాలుగు గోస్పెలుల కంటే ప్రాచీనమైన ఆచార, సంప్రదాయాల్ని అవి ప్రతిబింబిస్తున్నాయి. (Bible Studies From a Muslim Perspective, p.12).

సంపాదించుకుంది.[1] ఎప్పుడైతే చర్చ్ తన హిబ్రూ పునాదులను ప్రక్కన పెట్టేసినదో, అది హిబ్రూ ఆచారసంప్రదాయాలకు పూర్తి భిన్నమైనటువంటి 'దేవుని కుమారుడనే' విగ్రహారాధకుల సిద్ధాంతాన్ని దత్తత చేసుకుంది.[2]

కాబట్టి, 'దేవుని కుమారుడనే' పదసమూహం యొక్క వాడుకను సిమెటిక్ భావాలకు చిహ్నమైన 'దేవుని సేవకుడిగా' మాత్రమే అర్థం చేసుకోవాలి తప్ప, విగ్రహారాధకులు భావించినట్లు 'దేవుని సంతానం గా' కాదు. నాలుగు గోస్పెలులలోనూ జీసస్ ఇలా పలికినట్లు నమోదు చేయబడి ఉన్నది: "సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు." మత్తయి 5:9

అలాగే, జీసస్ వాడిన 'అబ్బా' అనే పదాన్ని 'ప్రియమైన తండ్రా' అని మాత్రమే అర్థం చేసుకోవాలి. 'జీసస్ కాలంలో అబ్బా అనే పదం యొక్క సరైన అర్థం ఏమిటి మరియు ఆకాలంలోని ఇతర యూదతెగలలో ఎంత విశాలంగా ఆ పదం వాడుకలో ఉండినది?' అనే విషయాల గురించి క్రొత్త నిబంధన పండితుల మధ్య భేదాభిప్రాయాలున్నాయి.

ఈ మధ్య జేమ్స్ బార్ James Barr అనే ఆయన ఇలా గట్టిగా వాదించినాడు: "తరచు ఆపాదిస్తున్నట్లుగా అబ్బా అనే పదం, ఎలాంటి ప్రత్యేకమైన అన్యోన్య, అంతరింగిక భావాన్నీ తనలో కలిగిలేదు. కానీ, అది అతి సామాన్యమైన 'తండ్రి' అనే అర్థాన్ని

---

1. చూడండి అపోస్తలుల కార్యములు 14:11-13. లైస్త్ర (టర్కీ) పట్టణంలో, పౌలు మరియు బర్నాబాసు బోధించినారు. అయితే వారిరువురు దేవుడి అవతార పురుషులని అక్కడి విగ్రహారాధకులు దావా చేసినారు. బర్నాబాసును రోమను దేవుడైన జ్యూసు Zeus అనీ మరియు పౌలును రోమను దేవుడైన Hermes అనీ వారు పిలిచేవారు.

2. Bible Studies from a Muslim Perspective, p.15.

మాత్రమే కలిగి ఉంది.[1]" దేవుడిని గురించి 'స్వర్గంలోని మన తండ్రి' అని తలుచుకోవటం క్రొత్తేమీ కాదు. ప్రభు ప్రార్థనలలో ఆయన తన శిష్యులకు దేవుడిని అలాగే సంబోధించమని ఉపదేశించినట్లుగా నమోదు చేయబడినది.

## 4. దేవుడి అవతారం

జీసస్ దేవుడని వాదించేవారు ఇలా అంటూ ఉంటారు – ఆయన వేరే దేవుడు కాదు, కానీ దేవుడే ఆయనలో అవతరించినాడు. ఇంకా వారు యోహాను గ్రంథములోని "నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను" అని జీసస్ పలికినాడని తెలిపే 10:30వ వచనాన్ని తమ ఈ విశ్వాసానికి సమర్థనగా తీసుకుంటారు. ఆ వచనం యొక్క అసలు సందర్భం నుండి బయటకు వచ్చేస్తే, ఈ వచనం జీసస్ దైవత్వాన్ని సూచిస్తున్నట్లుగా కనబడుతుంది. ఆ వచనం ఆధారంగా జీసస్ దైవత్వాన్ని దావా చేయటాన్ని యూదులు నివేదించినప్పుడు, ఆయన వారితో ఇలా పలికినాడు "మీరు దైవములనియు, మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేనే సెలవిచ్చి యున్నాను." కీర్తనలు 82:6 మరియు "మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండలేదా?" యోహాను సువార్త 10:34. అలా వారికి బాగా తెలిసిన ధర్మశాస్త్ర ఉపమానంతోనే ఆయన వారికి స్పష్టం చేసినాడు. ఆయన వాడిన ఉపమానములతో కూడిన ప్రవక్తల యొక్క ఆ భాషను ఆయనకు గానీ లేదా ఇతర మానవులకు గానీ దైవత్వాన్ని అంటగట్టే విధంగా అనువదించ కూడదు.

1. Journal of Theological Studies, vol. 39 and Theology, vol. 91, no. 741.

ఇంకా, తమకు తండ్రిని చూపమని ప్రజలు జీసస్ ను అడిగినపుడు, జీసస్ ఇలా జవాబిచ్చి ఉండవచ్చనే ఈ వచనాల నుండి కూడా అలాంటి సాక్ష్యమే బహిర్గతమవుతున్నది - "తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? నేను మీతో చెప్పుచున్న మాటలు నా యంతట నేనే చెప్పట లేదు, తండ్రి నా యందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు. తండ్రి యందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నమ్ముడి. లేదా యీ క్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి." యోహాను సువార్త 14:10-11

మిగిలిన గోస్పెలు భాగాన్ని వదిలివేసినట్లయితే, ఈ వచనాలు జీసస్ దైవత్వాన్ని నిరూపించే విధంగా ఉన్నాయి. అయితే దీనికి 9 వచనాల తరువాత, యోహాను గ్రంథము 14:20లో జీసస్ తన సహచరులతో ఇలా పలికినట్లు నమోదు చేయబడి ఉన్నది - "అయితే మీరు నన్ను చూతురు. నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు. నేను నా తండ్రి యందును, మీరు నా యందును, నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు." కాబట్టి ఒకవేళ జీసస్ యొక్క 'తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నాము' అనే మాటల ఆధారంగా జీసస్ దేవుడైనట్లయితే, ఆయన సహచరులు కూడా దేవుళ్ళే అవుతారు. ఈ లాంఛనప్రాయమైన వచనం 'అభిప్రాయపూర్వకమైన ఏకత్వాన్ని' సూచిస్తున్నదే గానీ, స్వభావ పూర్వకంగా కాదు. ఈ లాంఛనపూర్వకమైన అనువాదం ఈ వచనంలో ఇంకా నొక్కి చెప్పబడినది; జీసస్ ఇలా పలికినారు - "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నా యందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి

వాక్యము వలన నా యందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను. మనము ఏకమై యున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని." యోహాను సువార్త 17:20-21

'నేనికను లోకములో ఉండను గాని వీరు లోకములో ఉన్నారు. నేను నీ యొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధడవైన తండ్రీ, మనము ఏకమై యున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము' యోహాను సువార్త 17:11

## 5. జీసస్ ఆరాధనలు స్వీకరించటం

తన సహచరులలోని కొందరి ఆరాధానలను జీసస్ స్వీకరించాడని నమోదు చేయబడటం వలన ఆయన తప్పకుండా దేవుడే అయివుంటాడని వాదించబడుతున్నది. అయితే, ఆ వచనాన్ని నిశితంగా పరిశీలించినట్లయితే, అవి సందేహాస్పదమైన, అవిశ్వసనీయమైన మరియు అపార్థాలతో కూడిన అనువాదాన్ని సూచిస్తున్నాయి. KJV మరియు RSVలలో వచ్చిన 'ఆరాధన' అనే పదం, తూర్పు నుండి వచ్చిన ముగ్గురు వివేకవంతులను సూచిస్తున్నది. మత్తయి సువార్త 2:2లో వారు ఇలా అన్నారని నమోదు చేయబడి ఉన్నది - "రాజైన హేరోదు దినములందు యూదయ దేశపు బేత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట ఇదిగో

తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి – యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రము చూచి ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి" మత్తయి సువార్త 2:2 (ఇంకా మత్తయి 2:8 వచనం కూడా చూడండి). అయితే, The New American Bible (Catholic Press, 1970)లో ఇలా వ్రాయబడి ఉంది – (తెలుగు అనువాదం): "క్రొత్తగా జన్మించిన యూదుల రాజు ఎక్కడ? మేము ఆయన నక్షత్రం ఉన్నతంగా ఉండటం గుర్తించినాము. మరియు ఆయనకు శ్రద్ధాంజలి సమర్పించాలని వచ్చాము."

The RSV బైబిలులో, ఇలా ఉన్నది - "అందుకు వాడు – ప్రభువా, నేను ఆయనయందు విశ్వాసముంచుటకు ఆయన ఎవడని అడుగగా, యేసు నీవాయనను చూచుచున్నావు; నీతో మాటలాడుచున్నవాడు ఆయనే అనెను. అంతటవాడు – ప్రభువా, నేను విశ్వసించుచున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను.;" యోహాను సువార్త 9:37-38

ఇంకా ఈ వచనం కూడా చూడండి - "యేసు వారిని ఎదుర్కొని – మీకు శుభమని చెప్పెను. వారు ఆయన యొద్దకు వచ్చి, ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా యేసు – భయపడకుడి;మీరు వెళ్ళి, నా సహోదరులు గలిలయకు వెళ్లవలె ననియు వారక్కడ నన్ను చూతురనియు వారికి తెలుపుడనెను". మత్తయి సువార్త 28:9. అయితే అమెరికను బైబిలులో అనువాద పండితులు ఒక పాదసూచికను ఇలా జతచేసినారు : "9:38 – ఈ వచనం ముఖ్యమైన MSS (చేతివ్రాత గ్రంథాలలో) తప్పించబడినది. బహుశా ఇది బాతేమ సంబంధ ప్రార్థనా పద్ధతి కావచ్చు".

ఇంకా, బైబిలు మరియు దాని అసలు భాషపై గట్టి పట్టు కలిగిన వ్యక్తిగా ప్రఖ్యాతిగాంచిన జెరోజర్ ఎమ్. లంసా (Geroger M. Lamsa) ఇలా వివరించినారు – "అరామిక్ పదం 'సగడ్' అంటే ఆరాధన అని అర్థం. అంతేకాక దానికి 'వంగు, మోకాళ్లపై నిలబడు' అనే అర్థాలు కూడా ఉన్నాయి. తూర్పుదేశాల ప్రజలు సాధారణంగా స్వాగతం పలికేటప్పడు తలను వంచుతారు లేదా వంగుతారు. ఉదాహరణకు బైబిలులోని ఈ వచనాలు చూడండి - "అబీగయీలు దావీదునకు సాష్టాంగ నమస్కారము చేసి అతని పాదములు పట్టుకొని ఇట్లనెను" 25:23 ... 'ఆయన అతనిని ఆరాధించినాడు' అంటే ఇక్కడ ఎవరైనా దేవుడిని ఆరాధించినట్లుగా, ఆయన జీసస్ ను ఆరాధించాడని కాదు. అలాంటి ఆచరణ దైవద్రోహమైన ఆచరణగా మరియు యూదుల దృష్టిలో మొదటి ఆదేశాన్ని (కమాండ్మెంటును) ఉల్లంఘిస్తున్నదిగానూ పరిగణింపబడుతున్నది. కాబట్టి యూదుల ధర్మశాస్త్రం ప్రకారం, దానికి శిక్షగా ఆ వ్యక్తిని రాళ్ళతో కొట్టి చంపవలసి ఉంటుంది. కాబట్టి అతను ఆయన ముందు మర్యాదపూర్వకంగా మరియు సన్మానపూర్వకంగా మోకాళ్ళపై నిలుచున్నాడే గాని జీసస్ ను ఆరాధించలేదు.

జీసస్ ఆరాధించబడాలా లేక ఆరాధించ బడకూడదా అనే విషయాన్ని తీర్పుదినాన జీసస్ మరియు అల్లాహ్ కు మధ్య జరిగే సంభాషణను అంతిమ దివ్యగ్రంథం స్పష్టంగా ఇలా తెలుపుతున్నది.

**وَإِذْ قَالَ اللّهُ يَا عِيسَى ابْنَ مَرْيَمَ أَأَنتَ قُلتَ لِلنَّاسِ اتَّخِذُونِي وَأُمِّيَ إِلَـهَيْنِ مِن دُونِ اللّهِ قَالَ سُبْحَانَكَ مَا يَكُونُ لِي أَنْ أَقُولَ مَا لَيْسَ لِي بِحَقٍّ إِن كُنتُ قُلْتُهُ فَقَدْ عَلِمْتَهُ تَعْلَمُ مَا فِي نَفْسِي وَلاَ أَعْلَمُ مَا فِي نَفْسِكَ إِنَّكَ أَنتَ عَلاَّمُ الْغُيُوبِ(116) مَا قُلْتُ لَهُمْ إِلاَّ مَا أَمَرْتَنِي بِهِ أَنِ اعْبُدُواْ اللّهَ رَبِّي وَرَبَّكُمْ وَكُنتُ عَلَيْهِمْ شَهِيدًا مَّا دُمْتُ فِيهِمْ فَلَمَّا تَوَفَّيْتَنِي كُنتَ أَنتَ الرَّقِيبَ عَلَيْهِمْ وَأَنتَ عَلَى كُلِّ شَيْءٍ شَهِيدٌ (117) 5:116-117**

"మరియు అల్లాహ్ (పునరుత్థాన దినమున) ఇలా అన్నప్పుడు "మర్యం కుమారుడవైన ఓ ఈసా! ఏం, ప్రజలతో 'అల్లాహ్ ను గాక నన్నూ, నా తల్లినీ ఇద్దరు దైవాలుగా చేసుకోండి' అన్నావా నీవూ?" దానికి అతనిలా అంటాడు "(ప్రభూ!) నీవు పరమ పవిత్రుడవు. నాకెంత మాత్రమూ హక్కు లేని (అటువంటి) మాటను అనడం నాకేమాత్రమూ తగదు. ఒకవేళ నేను అలా అని ఉండినట్లయితే, అది నీకు ఖచ్చితంగా తెలిసి ఉండేది. నా హృదయంలో ఏమున్నదో నీకు తెలుసు. కానీ నీ హృదయంలో ఏముందో నేనెరుగను. నిశ్చయంగా సమస్త అగోచర విషయాల జ్ఞానం గలవాడవు నీవే. 'నా ప్రభువూ, మీ ప్రభువూ అయిన అల్లాహ్ ను మాత్రమే ఆరాధించండి' అని నీవు నాకు ఆజ్ఞాపించిన విషయం తప్ప, నేను వారితో మరేమీ అనలేదు. నేను వారి మధ్య ఉన్నంత వరకు వారిపై సాక్షిగా ఉన్నాను. మరి నీవు నన్ను పైకి ఎత్తుకున్న తరువాత, నీవే వారిని కనిపెట్టి ఉన్నావు. మరియు అన్ని విషయాలకు సాక్షివి నీవే." ఖుర్ఆన్ 5:116-117

## 6. ఆరంభంలోని 'వాక్కు'

ఈ క్రింది వచనాలు జీసస్ యొక్క దైవత్వానికి సాక్ష్యంగా బహుశా అతి ఎక్కువగా ప్రస్తావించబడే వచనాలు - "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను." యోహాను 1:1

"ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను;" యోహాను 1:14

అయితే, ఈ వచనాలు జీసస్ స్వయంగా పలుకలేదు. అంతేకాక ఈ గోస్పెలు గ్రంథకర్త యోహాను అయినా వాటిని జీసస్

పలుకులని చెప్పలేదు. ఫలితంగా ఈ వచనాలు జీసస్ యొక్క దైవత్వాన్ని నిరూపించే సాక్ష్యంగా మారలేవు, ముఖ్యంగా నాలుగో గోస్పెలు గురించి సందేహిస్తున్న క్రైస్తవ పండితులను గమనించిన తరువాత ఆ వచనాలు సాక్ష్యంగా అస్సలు మారలేవు. ఐదు గోస్పెలులను రచించిన బైబిలు పండితులు ఇలా అంటున్నారు: "యోహాను మరియు సినాప్టిక్ సువార్తలచే (మత్తయి, మార్కు మరియు లూకా సువార్తలచే) చిత్రించబడిన పటాలు రెండూ చారిత్రకంగా అసలైనవేనని" చెప్పలేము.[1] నాలుగో గోస్పెలులో జీసస్

---

1. యోహాను సువార్త మిగిలిన మూడు సువార్తలతో (సినాప్టిక్ సువార్తలతో) చాలా ఎక్కువగా విభేదిస్తుండటం వలన దాని ప్రామాణికతయే అనుమానాస్పదంగా ఉన్నది.

| సినాప్టిక్ సువార్తలు | యోహాను సువార్త |
|---|---|
| జీసస్ బోధనలు ఒక సంవత్సరం వరకూ సాగినవి. | జీసస్ బోధనలు మూడు సంవత్సరాల వరకూ సాగినవి. |
| జీసస్ క్లుప్తంగా, ఒక వాక్యంలో, ఉపమానాలతో మాట్లాడేవారు | జీసస్ సుదీర్ఘమైన, తాత్విక ఉపన్యాసాలు చేసేవారు. |
| జీసస్ తన గురించి తక్కువగా చెప్పినారు | జీసస్ వివరంగా తన దౌత్యం గురించి, తన గురించి మాట్లాడేవారు. |
| ఆయన యొక్క భూలోకపు చివరి పని, ధనమార్పిడి చేసేవారిని చర్చీ నుండి బయటకు పంపివేయటం. | ఆయన యొక్క భూలోకపు మొదటి పని, ధన మార్పిడి చేసేవారిని చర్చీ నుండి బయటకు పంపివేయటం. |
| బీదవారికి మరియు అసహాయులకు సహాయపడేవారు. | బీదవారి మరియు అసహాయుల విషయంలో జీసస్ గురించి చెప్పటానికేమీ లేదు. |
| జీసస్ దయ్యములను త్రోలే మంత్రగాడు | జీసస్ దయ్యములను త్రోలలేదు. |

వాక్కులని చెప్పబడిన ఆ పలుకులను సృష్టించినది క్రైస్తవ పండితులే (ఎవాంజలిష్టులే) అన్నది ఎక్కువ సమంజసంగా ఉన్నది. అది యోహాను క్రైస్తవ సమాజం వృద్ధి పరచిన భాషాశైలిని ప్రతిబింబిస్తున్నది.[1]

"వాక్కు word" కు ప్రతిగా నాలుగో గోస్పెలు అజ్ఞాన గ్రంథకర్త వాడిన గ్రీకు పదం 'లోగోస్'[2]. అలా చేయటంలో గ్రంథకర్త జీసస్ ను గ్రీకు సిద్ధాంతపు విగ్రహారాధకుల లోగోస్ గా నిరూపించినాడు. గ్రీకు సిద్ధాంతంలో లోగోస్ – విశ్వధూళి, రోదసీని ఆజ్ఞాపించే మరియు దానికి రూపునిచ్చే మరియు అర్థాన్నిచ్చే అవ్యక్తమైన దివ్యకారణం.[3]

గ్రీకు ఆలోచనలో లోగోస్ అభిప్రాయం యొక్క జాడలు కనీసం క్రీ. పూ. 6వ శతాబ్దపు తాత్వికవేత్త హెరాక్లిటస్ (Heracleitus) కాలంలో కనబడతాయి. అతను మానవుడిలో యుక్తి, తర్కము ఉన్నట్లుగా విశ్వధూళి ప్రక్రియలో లోగోస్ ఉందని యోచించినాడు. తరువాత లోగోస్ ను చైతన్యవంతమైన, వివేచనాత్మకమైన మరియు అధ్యాత్మికమైన మూలసూత్రంగా స్టోయిక్కు తత్వవేత్తలు (Stoics)[4] నిర్వచించినారు. అలెగ్జాండ్రియాకు చెందిన గ్రీకు భాష మాట్లాడే

---

| | |
|---|---|
| 15 నిసాన్ నాడు జీసస్ శిలువ వేయబడినాడు | యూదుల పశ్చ పండుగ త్యాగదినమున అంటే 14 నిసాన్ నాడు జీసస్ శిలువ వేయబడినాడు. |

1. The Five Gospels, p.10
2. దీని బహువచనం 'లోగై' మరియు దీని ఇతర అర్థాలు 'కారణం' 'పథకం'
3. 'లోగోస్' అనే పదం నిర్వచించిన సిద్ధాంతం భారతీయుల, ఈజిప్షియన్ల మరియు పర్షియన్ల తాత్విక మరియు ధర్మజ్ఞాన వ్యవస్థలలో కూడా కనబడినది. (The New Encyclopedia Britanica, vol. 7, p.440)
4. స్టోయిక్కు (Stoics) అనబడే ఆ తత్వవేత్తలు, సిటికమ్ కు చెందిన జెనో Zeno of Cititcum (క్రీ.పూ. 4-3 శతాబ్దాలు) యొక్క బోధనలను అనుసరించేవారు.

యూద తత్వవేత్త జుదాయుస్ ఫిలో (Judaeus Philo of Alexandria) లోగోస్ అనేది దేవుడికి మరియు విశ్వధూళికి మధ్య ఉండేదని, సృష్టి యొక్క ఏజెంటుగా ఉండేదని మరియు మానవ బుద్ధి దేవుడిని గ్రహించే ఏజెంటుగా బోధించాడు.[1] ఫిలో యొక్క వ్రాతలు చర్చీచే భద్రపరచబడినాయి మరియు రక్షించబడినాయి. అంతేకాక అవి అధునాతనమైన క్రైస్తవ తాత్విక ధర్మజ్ఞానంగా ప్రేరేపించబడటానికి సహాయపడినాయి. అతను లోగోస్ (దైవవాక్కు) గురించిన ఆలోచనతో ప్లాటోనిక్ ను విడిచిపెట్టెను మరియు దానిని "దేవుడి మొట్టమొదటి కన్నకొడుకు" అని పిలిచెను.[2]

ముందుతరం క్రైస్తవ ధర్మపండితులు మరియు అపరాధక్షాపణ చేసుకునే వారి ప్రయత్నాల ఫలితంగా చర్చీ ఆరంభకాలంలో అనేక మార్పులు జరిగి, క్రైస్తవ విశ్వాసాన్ని తెలివిగా లోకవాసులకు తెలియజెప్పటానికి లోగోస్ తో జీసస్ గుర్తింపును ఇంకా ముందుకు తీసుకుపోయాయి. అంతేకాక విగ్రహారాధక విశ్వాసాలలోని ఉత్తమ విషయాలన్నింటి కంటే క్రైస్తవ ధర్మం ఎంతో ఉన్నతమైనదనీ లేదా ఆ విశ్వాసాల వారసత్వ ధర్మమనీ తమ శ్రోతలను ప్రభావితం చేయటానికి ఈ ప్రచారాన్ని వాడినారు. కాబట్టి వారి అపరాధక్షాపణాత్మక మరియు వివాదాత్మక పనులలో యేసు పూర్వము నుండి ఉనికిలో ఉన్న లోగోస్ యే నని తొలికాలపు క్రైస్తవ ఫాదరీలు తెలిపినారు.[3]

---

1. ఫిలో మరియు మాధ్యమిక ప్లాటోనిష్టులు మరియు తత్వవేత్తలు క్రీ.పూ. 4వ శతాబ్దపు గ్రీకు గురువు, తత్వవేత్త ప్లాటో బోధనలను ధార్మిక పదాలలో అనువదించారు. అతను లోగోస్ అనేది ప్రపంచంలోనూ మరియు మహనీయమైన దివ్యబుద్ధిలోనూ ఏకకాలంలో ఆసన్నమై ఉన్నదని బోధించెను. (The New Encyclopedia Britannica, vol, p. 440)
2. The New Encyclopedia Britannica, vol. 9, p.386.
3. Ibid, vol. 7, p.440.

“మరియు వాక్కు దేవునితో ఉండినది” అనే వచనంలో ‘దేవుడు - God’ అనే పదం కొరకు సంపూర్ణ రూపంలోని ‘హొధియోస్ (hotheos)’ అంటే ‘ఆ దేవుడు – The God’ అనే గ్రీకు పదం వాడబడినది. అయితే “మరియు వాక్కుయే దేవుడు” అనే వచనపు రెండో భాగంలో ‘దేవుడు - God’ అనే పదం కొరకు అసంపూర్ణ రూపంలోని ‘తంధియోస్ (tontheos)’ అంటే ‘ఒక దేవుడు – a god’ అనే గ్రీకు పదం వాడబడినది.[1] పర్యవసానంగా, యోహాను సువార్త 1:1 వచనాన్ని మరింత ఖచ్చితంగా ఇలా అనువాదించ వచ్చును. “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము ఒక దేవుడై యుండెను.” కాబట్టి భాషాపరంగా ఒకవేళ వాక్కుయే దేవుడైనట్లయితే, ఒక దేవుడు కాదు ఇద్దరు దేవుళ్ళు అయి ఉండవలెను. ఏదేమైనా, బైబిలు భాషలో, ‘దేవుడు - god’ అనే పదం భావగర్భితముగా శక్తిని సూచించటానికి వాడబడినది. ఉదాహరణకు – పౌలు 2కొరి 4:4లో దయ్యాన్ని దేవతగా పేర్కొన్నాడు.

“దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను”. II కొరింథీయులకు పత్రిక 4:4 మోసెస్ కూడా దేవునిగా పేర్కొనబడెను. “కాగా యెహోవా మోషేతో ఇట్లనెను - ఇదిగో నిన్ను ఫరోకు దేవునిగా నియమించితిని; నీ అన్న అహరోను నీకు ప్రవక్తగా నుండును.” నిర్గమకాండము 7:1[2]

---

1. Christ in Islam, pp.40-1.
2. KJV మరియు Authorized Versionలలో పై విధంగా ఉన్నది. RSVలో ఈ వచనం యొక్క అనువాదం ఇలా మార్చబడినది “మరియు దేవుడు మోసెస్ తో ఇలా

## పురాతన ఆలోచనలు

జీసస్ మరియు ఆయన సందేశం గురించి పౌలు మరియు జెరుసలెం అనువాదాల మధ్య చాలా తీవ్రమైన విభేదాలున్నాయి. అనేక సంవత్సరాల పాటు ఉడికిన తరువాత ఈ విభేదాలు నిట్టనిలువు విభజన వైపునకు దారితీసి, యూదు ధర్మం నుండి విడిపోయి, నూతన ధర్మంగా పౌలీను క్రైస్తవ చర్చ్ (Pauline Christian Church) స్థాపించబడినది. మరోవైపు జెరుసలెం యొక్క నజరేనెలు (Jerusalem Nazarenes) యూద ధర్మంతో తమ సంబంధాలను తెంచుకోకుండా, మానవ మస్సీహ రూపంగా జీసస్ ను నమ్ముతూ, తౌరాతుకు విధేయత చూపుతూ, యూదులు పాటిస్తున్నట్లు తాము కూడా ఆవశ్యముగా యూదు ధర్మాన్నే అనుసరిస్తున్నట్లు భావించినారు.[1]

క్రీ.శ. 70లో ఎప్పుడైతే యూదుల తిరుగుబాటు రోమన్లచే అణచివేయబడినదో మరియు వారి టెంపుల్ నాశనం చేయబడినదో, యూద క్రైస్తవులు చెల్లాచెదురైపోయారు. మదర్ చర్చ్‌గా మరియు జీసస్ ఉద్యమానికి కేంద్రంగా వారి శక్తీ మరియు ప్రాబల్యమూ అంతమైపోయింది.[2]

---

అన్నాడు, 'చూడు, నేను నిన్ను ఫిరోకు దేవునిగా చేసాను; మరియు నీ సోదరుడు ఆరోను నీకు ప్రవక్తగా ఉండును.' "

1. The Myth-maker, p. 172.
2. 70 సంవత్సరాల తరువాత జెరుసలెంలో ఒక క్రైస్తవ చర్చ్ పునరుద్ధరించబడినది. రెండోసారి ఆ నగరం మరల రోమన్లచే నాశనం చేయబడిన తరువాత, వారు 'ఆలీయా కాపిటోలినా – Aelia Capitolina' అనే జెనటైల్ నగరంగా దానిని పునర్నిర్మించినారు. అంతకు ముందు నుండీ అక్కడున్న జేమ్సు నాయకత్వంలోని జెరుసలెం చర్చ్‌తో ఈ క్రొత్త క్రైస్తవ చర్చ్‌కి ఎలాంటి సంబంధమూ లేకుండెను. దాని సభ్యులు యుసేబియస్ ను బలపరచే జెనటైలులు మరియు వారి విశ్వాసాలు పౌలీను క్రైస్తవ విశ్వాసాలే.

క్రీ.శ. 66 వరకు అతి బలమైన అసమ్మతిని ఎదుర్కొంటూ, తనను తాను కాపాడుకోవటానికి పెనుగులాడుతూ ఉండిన పౌలీను క్రైస్తవ ఉద్యమం, ముందుకు దూసుకుపోవటం ప్రారంభించినది.

పూర్వం నజరేనులుగా ప్రసిద్ధి చెందిన జేమ్సు నాయకత్వం లోని జెరుసలెం చర్చ్, తరువాత కాలంలో 'ఎబియోనైట్సు' (Ebionites – హిబ్రూలో ఎవియోనియమ్ evyonium అంటే పేద పురుషులని అర్థం) అనే తక్కువస్థాయి అగౌరవమైన మారుపేరుతో పిలవబడసాగింది. 'బీదవారు దీవించబడినవారు' అనే జీసస్ పలుకుల ఆధారంగా, దీనిని కొందరు నజరేనులు గర్వించదగిన పేరుగా తీసుకున్నారు. గ్రీకో రోమను చర్చ్‌ల ప్రాధాన్యత పెరిగిన తరువాత, పౌలు సిద్ధాంతాలను తిరస్కరించటం వలన నజరేనులు మతవిరోధులుగా అలక్ష్యం చేయబడినారు.[1]

ప్రాచీన చర్చ్ చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, ఇరేనియస్ (Irenaeus c. 185 CE), ఎబియోనైట్లు (Ebionites) ఏకైక దైవమైన సృష్టికర్తనే విశ్వసించేవారు, జీసస్ మెస్సయ్య అనే బోధించేవారు, మత్తయి యొక్క ఒకే గోస్పెలును వాడేవారు. యూదుల ధర్మశాస్త్రం ప్రకారం పౌలు మతభ్రష్టుడనే దాన్ని తిరస్కరించేవారు.[2]

4వ శతాబ్దంలో కూడా ఎబియోనైటులు మిగిలి ఉన్నారనేది ప్రచారంలో ఉన్న విషయమే. కొందరు ఫలస్తీనును వదిలి పెట్టి, జోర్డాను మరియు సిరియా పరిసర ప్రాంతాలలో స్థిరపడినారు.

---

(Eusebius, Ecclesiastical History, III. V 2-3, quoted in The Myth-maker, p. 174).

1. The Myth-maker, p. 175
2. The New Encyclopedia Britannica, vol. 4, p. 344.

తరువాత వారు ఏసియా మైనరు ప్రాంతంలో, ఈజిప్టులో మరియు రోములో నివసించారని తెలుస్తున్నది.[1]

2వ మరియు 3వ శతాబ్దాలలో వృద్ధి చెందిన సామ్రాజ్య వాదం, ఒక జెనటైలు క్రైస్తవ ఉద్యమం ఎబియోనైటుల తీవ్రవాద ఏకదైవారాధన దృక్పథానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ముందుకు వెళ్ళసాగినది. జీసస్ ఒక మానవుడని, అద్భుతంగా, ఆశ్చర్య కరంగా, తల్లి గర్భంలోనికి చేరినాడని, కానీ దివ్యమైన వివేకం మరియు శక్తీ నింపబడిన దేవుని యొక్క ఏకైక కుమారుడని వారి అభిప్రాయం. రోము నగరంలో 2వ శతాబ్దపు చివరి భాగంలో థియోడోటస్ Theodotus అనే అతని ద్వారా ఈ అభిప్రాయం బోధించబడినది. అతడు పోప్ విక్టరు Pope Victor చే బహిష్కరించ బడినాడు. కొంతకాలం తరువాత అర్టెమోన్ Artemon కూడా ఇలాంటి బోధనలే చేయగా, అతడిని పోప్ జెఫైరినస్ Pope Zephyrinus బహిష్కరించినాడు. క్రీ. శ. 260 దరిదాపులలో మరల ఇదే విషయం సిరియాలోని ఆంటియోక్ (Antioch) ప్రాంత బిషప్ అయిన పౌలు సమోసటచే బోధించబడినది. జీసస్ ఒక మానవుడని, అతడి ద్వారా దేవుడు తన వాక్కును (లోగోస్ ను) పలికాడని, దేవుని సంపూర్ణ ఏకత్వాన్ని గట్టిగా ధృవీకరస్తూ మరీ, అతను బహిరంగంగా బోధించినాడు.

క్రీ.శ. 263 మరియు 268 మధ్య కాలంలో, అంటియోక్ లో పౌలు యొక్క ఛాందసత్వాన్ని చర్చించడానికి కనీసం మూడు సార్లు చర్చి సమావేశాలు జరిగినాయి. మూడో సమావేశంలో పౌలు సిద్ధాంతాన్ని ఖండించినది మరియు అతడిని బహిష్కరించినది. అయితే పౌలు పాల్మైరా పట్టపురాణి అయిన జెనోబియా ప్రాపకాన్ని

1. Ibid, vol. 4, p. 344.

పొందినాడు. ఆ దేశం అంటియోక్ ప్రాబల్యంలో లేదు. క్రీ.శ. 272లో ఔరెలియన్ చక్రవర్తి జెనోబియాను ఓడించిన తరువాతనే, పౌలు యొక్క అసలు బహిష్కరణ అమలు జరిగినది.[1]

మూడో శతాబ్దపు చివర మరియు నాలుగో శతాబ్దపు ఆరంభంలో, అరియస్ Arius (పుట్టుక 250, లిబియా మరణం క్రీ.శ. 336) అని పిలవబడిన ఈజిప్టులోని అలెగ్జాండ్రియా యొక్క ప్రెస్బైటర్ (ఫాదిరి) కూడా జీసస్ యొక్క అసలు స్వభావాన్ని మరియు దేవుని ఏకత్వాన్నే బోధించటం ద్వారా అనేక మందిని ఆకర్షించాడు. అయితే అతనిని క్రీ.శ. 325లో నికాయియ (Nicaea) కౌన్సిలు సమావేశం మతభ్రష్టుడిగా ప్రకటించినది. ఆ కౌన్సిలు సమావేశంలో జీసస్ కూడా దేవుని వంటి దివ్యమైన స్వభావం గలవాడే అనే విశ్వాస ధృవీకరణ పత్రం పై సంతకం చేయడానికి అతను తిరస్కరించినాడు. అయితే ఏసియా మైనరు మరియు కాన్ స్టాంటియాలోని అతని సహచరుల యొక్క మద్దతు, కాన్ స్టాంటియా చక్రవర్తి కుమార్తె యొక్క మద్దతు దేశబహిష్కరణ నుండి అరియస్ మరలి రావటానికి మరియు చర్చిలో అతని పున:ప్రవేశానికి ఉపయోగపడింది.[2] అతను ప్రారంభించిన ఈ ఉద్యమం వాస్తవానికి జెరుసలెంకు చెందిన నజరెను/యూద క్రైస్తవుల విశ్వాసం యొక్క పొడిగింపు మాత్రమే. ఇది అరియనిసమ్ పేరుతో ప్రసిద్ధి చెంది, పౌలీను క్రైస్తవుల 'జీసస్ దైవత్వపు' ఛాందస విశ్వాసానికి తీవ్రమైన అంతరంగిక బెదిరింపుగా తయారైనది.

క్రీ.శ. 337-350 కాలపు పశ్చిమ ప్రాంత చక్రవర్తి కాన్ స్టాన్సు నకు ఛాందస క్రైస్తవులపై దయ కలిగినది. అలాగే అరియన్ల పై తూర్పు ప్రాంత చక్రవర్తి కాన్ స్టాన్టియస్ II కు దయ కలిగినది.

---

1. The New Encyclopedia Britannica, vol. 9, p. 208.
2. Ibid., vol. 1, pp. 556 – 7.

అరియనుల అధిక ప్రాబల్యం కారణంగా, అంటియోకు (క్రీ.శ. 341లో) వద్ద జరిగిన చర్చీ కౌన్సిలు సమావేశంలో విశ్వాస ధృవీకరణ పత్రం జారీ చేయబడినది. అందులో నుండి 'జీసస్ కూడా దేవుని వంటి దివ్యమైన స్వభావం గలవాడనే' ఉపవాక్యం తొలిగించి వేయబడినది. క్రీ. శ. 350లో కాన్‌స్టాన్టియస్ II మొత్తం సామ్రాజ్యానికి తిరుగులేని మహా చక్రవర్తి అయినాడు. అతని నాయకత్వంలో నిసెనె పార్టీ (ఛాందస క్రైస్తవుల) దాదాపు పూర్తిగా తుడిచి పెట్టబడినది. క్రీ.శ. 361లో కాన్‌స్టాన్టియస్ II మరణించిన తరువాత, పశ్చిమంలోని ఛాందస క్రైస్తవం మరల తన స్థానాన్ని పదిల పరుచుకున్నది. అయితే తూర్పులో అరియను చక్రవక్తి వాలెన్సు (క్రీ.శ. 364 – 383) పరిపాలనలో సంపూర్ణ ఏకదైవత్వపు సంరక్షణ మరియు ఛాందస క్రైస్తవ త్రైత్వపు విశ్వాసాల అణచివేత కొనసాగినది. అయితే, థియోడస్ I చక్రవర్తి (క్రీ.శ. 379–395) అధికారంలో వచ్చిన వెంటనే ఛాందస క్రైస్తవుల సంరక్షణ బాధ్యతను తీసుకొని, అరియనులను పూర్తిగా తుడిచిపెట్టివేసినాడు. అయితే త్రైత్వాన్ని వ్యతిరేకించే అరియస్ యొక్క ఏకత్వపు విశ్వాసాలు, ఏదోవిధంగా 7వ శతాబ్దపు చివరి వరకు జర్మనీలోని కొన్ని తెగలలో కొనసాగినవి.[1]

## ఆధునిక ఆలోచనలు

జీసస్ దేవుడు కాదని భావించే ఆధునిక పండితులు ఈనాడు క్రైస్తవ ధర్మంలో అనేక మంది ఉన్నారు. 1977లో ఆంగ్లికన్ ధర్మవేత్తలు మరియు క్రొత్త నిబంధన పండితులతో సహా ఏడుగురు బైబిలు పండితులతో కూడిన బృందం 'ది మైథ్ ఆఫ్ గాడ్ ఇన్కార్నేట్' అనే ఒక పుస్తకాన్ని ప్రచురించినది. ఇది చర్చీ ఆఫ్ ఇంగ్లండుకు చెందిన ప్రధాన ధర్మసభలో తీవ్రమైన అలజడి రేపినది.

1. The New Encyclopadia Britannica, vol. 1, pp. 549 – 50.

పీఠికలో, దాని సంపాదకుడు జాన్ హిక్ ఇలా వ్రాసినాడు: "20వ శతాబ్దపు ఈ చివరి భాగంలో మరో గొప్ప మతపరమైన అభివృద్ధి పిలుపు యొక్క అవసరం ఎంతైనా ఉందని ఈ పుస్తక రచయితలు వొప్పుకున్నారు. దీని అవసరం క్రొత్తగా బయటపడు తున్న నూతన క్రైస్తవ మూలాధారాల జ్ఞానం వలన కలుగుతున్న దని. దివ్య ప్రయోజనంలోని ఒక ప్రత్యేక పాత్రలో జీసస్ (అపోస్తలుల కార్యములు 2-21లో తెలుపబడినట్లుగా) 'దేవుడిచే ఆమోదించ బడిన ఒక మానవుడు' అనే విషయాన్ని గుర్తించవలసిన ఆవశ్యకత ఉందని వారు దీనిలో తెలిపినారు. దేవుడి అవతారమనే భావన మరియు మానవ జీవితం గడుపుతున్న హెూలీ ట్రినిటీలోని రెండవ వాడనే భావన అనేవి కేవలం అతని ప్రాధాన్యతను మనకు పౌరాణిక, కల్పిత లేదా కవిత్వరూపంలో వ్యక్తపరచే విషయాలు మాత్రమే[1]."

క్రొత్త నిబంధన పండితుల మధ్య ఒక స్పష్టమైన ఒడంబడిక జరిగినది – దాని ప్రకారం, చారిత్రక జీసస్ దైవత్వాన్ని స్వయంగా దావా చేయకపోవటం వలన, తరువాత కాలపు క్రైస్తవులు ఆయనకు దైవత్వాన్ని ఇవ్వాలని భావించారు; తానే దేవుడా, లేక దేవుని కుమారుడా, (దేహంతో కూడిన) అవతారమా అనే విషయం స్వయంగా ఆయనే అర్థం చేసుకోలేదు.[2] అని తెలుపుతూ ఒక క్రొత్త నిబంధన పండితుడైన క్రీ.శే. ఆర్చిబిషప్ మైకెల్ రామ్ శే ఇలా వ్రాసినాడు "జీసస్ స్వయంగా తనే దేవుడని దావా చేయలేదు."[3] అతని సమకాలీనుడైన మరొక క్రొత్త నిబంధన పండితుడు సి. యఫ్. డి మోలె ఇలా పలికినాడు "స్వయంగా జీసస్ యే తనను తాను దేవుడని దావా చేసాడనే అసత్య ప్రమాణికతలపై, ముఖ్యంగా నాలుగో గోస్పెలపై ఆధారపడిన 'ఉన్నత' క్రైస్తవత్వం యొక్క ఏ స్థితి

---

1. The Myth of God Incornate, p. ix.
2. The Metaphor of God Incarnate, pp. 27-8.
3. Jesus and the Living Past, p.39.

అయినా తప్పకుండా సందిగ్ధమైనదై, అనిశ్చితమైనదై ఉన్నది."[1] అవతార సిద్ధాంతపు మూలాల గురించి జరిగిన ఒక ప్రధాన పరిశోధనను, సనాతన (ఛాందస) క్రైస్తత్వాన్ని ధృవీకరించిన జేమ్స్ డున్ ఇలా ముగించినాడు "దైవత్వపు ఆలోచనను కలిగించే ఊహలకు జీసస్ తొలిసంప్రదాయంలో వాస్తవంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు."[2]

ఇంకా నైసీన్ – కాల్సెడొనియన్ Nicene – Calcedonian Christology క్రైస్తత్వ సంప్రదాయాన్ని గట్టిగా సమర్థించే బ్రైన్ హబ్బలథ్ వైట్ "జీసస్ బోధనల ఆధారంగా జీసస్ దైవత్వాన్ని సమర్థించటం ఇక సాధ్యం కాదు" అని ఒప్పుకున్నాడు.[3]
ఇంకా జీసస్ దైవత్వాన్ని నమ్ముతున్న హబ్బలథ్ వైట్, డున్ మరియు వారి లాంటి ఇతర పండితులు 'తను దేవుని అవతారమనే విషయం జీసస్ కు తెలియదని, ఆయన పునరుత్థానం తరువాతనే ఇది తెలిసినదని' వాదిస్తున్నారు.

జీసస్ దైవత్వంలో సందేహిస్తున్న ఇంగ్లండు చర్చీ బిషప్పలలో ప్రముఖులు, ఇంగ్లండులోని దుర్హమ్ చర్చీ బిషప్ రెవరెండు ప్రొఫెసర్ డేవిడ్ జెన్కిన్సు. జీసస్ దేవుడు కాదని ఆయన బహిరంగంగా ప్రకటించినాడు.[4]

---

1. The Origin of Christology, p. 136
2. Christology in Making, p. 60.
3. The Incarnation, p. 74.
4. The Economist, April 1, 1989, vol. 311, no. 7596, p. 19.

కొన్నాళ్ళ క్రితం The Daily News లో ప్రచురించబడిన ఈ క్రింది వ్యాసం, జీసస్ దైవత్వం గురించి క్రైస్తవ మతాధికారుల మధ్య ఉన్న సందేహాల తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నది.

## Shock survey
## Of Anglican bishops

**LONDON:** More than half of England's Anglican bishops say Christians are not obliged to believe that Jesus Christ was God, according to a survey published today.

The poll of 31 of England's 39 bishops shows that many of them think that Christ's miracles, the virgin birth and the resurrection might not have happened exactly as described in the Bible.

Only 11 of the bishops insisted that Christians must regard Christ as both God and man, while 19 said it was sufficient to regard Jesus as "God's supreme agent". One declined to give a definite opinion.

The poll was carried out by London Weekend Television's weekly religion show, Credo.

**"DAILY NEWS" 25/6/84**

అనువాదం:

| **ఆంగ్లికన్ బిషపుల దిగ్భ్రాంతి కలిగించే సర్వే.** |
|---|
| **లండన్:** ఈ రోజు ప్రచురించబడిన సర్వే ప్రకారం 'జీసస్ దేవుడు' అని క్రైస్తవులు విధిగా నమ్మవలసిన అవసరం లేదని ఇంగ్లాండులోని సగం కంటే ఎక్కువ మంది ఆంగ్లికన్ బిషపులు చెబుతున్నారు. జీసస్ మహిమలు, కన్యకు జన్మించడం, ఆయన పునరుత్థానం మొదలై నవి బైబిలులో వ్రాసినట్లుగానే జరిగి ఉండక పోవచ్చని ఎక్కువ మంది బిషపులు అభిప్రాయ పడుతున్నట్లు ఇంగ్లండు లోని 39 బిషపులలో 31 మంది వేసిన ఓట్లు నిరూపిస్తున్నాయి. కేవలం 11 మంది క్రైస్తవులు మాత్రం జీసస్ ను దేవుడిగా, మానవుడిగా పరిగణించాలని పట్టుబట్టగా, 19మంది దేవుని సర్వోన్నత ప్రతినిధిగా జీసస్ ను పరిగణిస్తే చాలని అభిప్రాయ పడినారు. ఒక్కతను మాత్రం తన అభిప్రాయం వెల్లడించడానికి నిరాకరించినారు. ఈ సర్వేను లండన్లోని వారాంతపు టీ.వీ. యొక్క మతసంబంధ వీక్లీ ప్రోగ్రాం ప్రదర్శించినది. "Daily News, 25/6/84 |

# 3. దివ్యసందేశం

రెండో విషయం, పరిశీలించ వలసిన అంశాలలో 'జీసస్ యొక్క దివ్యసందేశం' అనే అంశం బహుశా అతి ముఖ్యమైనది. ఎందుకంటే, ఒకవేళ జీసస్ దేవుని అవతారం కాకుండా, దైవప్రవక్త అయినట్లయితే, దేవుడి నుండి ఆయన తీసుకువచ్చిన దివ్యసందేశమే ఆయన దౌత్యం యొక్క అసలైన సారాంశం అయి ఉండాలి.

## సమర్పణ

సృష్టికర్త అభీష్టానికి స్వయంగా సమర్పించుకోవడమనేదే జీసస్ సందేశం యొక్క అసలు పునాది. ఎందుకంటే అలాంటి సమర్పణయే తొలికాలం నుండి మానవుడి కొరకు ఆదేశించబడిన ధర్మం యొక్క పునాది. ఖుర్ఆన్ లోని ఆలె ఇమ్రాన్ అధ్యాయం, 19వ వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటించినాడు:

**(3:19) .....** إِنَّ الدِّينَ عِنْدَ اللهِ الإِسْلَامُ

"నిశ్చయంగా, అల్లాహ్ వద్ద ధర్మం ఇస్లాం (సమర్పణ) మాత్రమే." ఖుర్ఆన్ 3:19

'ఇస్లాం' అనే అరబీ పదానికర్థం 'సృష్టికర్త అభీష్టానికి సమర్పించు కోవడం'. గోస్పెలులో మత్తయి సువార్త ప్రకారం, జీసస్ ఇలా పలికినాడని పేర్కొనబడినది "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోక మందున్న *నా తండ్రి చిత్త ప్రకారం* చేయువాడే ప్రవేశించును". మత్తయి సువార్త 7:22. ఈ వచనంలో జీసస్ 'నా తండ్రి చిత్తప్రకారం'

అంటే మానవ అభీష్టాన్ని సృష్టికర్త అభీష్టానికి సమర్పించుకోవడం అనే దానిని నొక్కి, వక్కాణించినారు. అలాగే యోహాను సువార్తలో జీసస్ ఇలా పలికినారని వ్రాయబడింది. "నా అంతట నేనే ఏమియు చేయలేను; నేను వినునట్లుగా తీర్పు చెప్పుచున్నాను. *నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును* గాని నా యిష్టప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది." యోహాను సువార్త 5:30

## ధర్మశాసనం

దివ్యంగా అవతరించబడిన ధర్మశాసనాలలో 'సృష్టికర్త అభీష్టం' యిమిడి ఉంటుంది. దానినే ప్రవక్తలు తమ సహచరులకు బోధించారు. కాబట్టి, దివ్యమైన ధర్మశాసనానికి చూపే విధేయతయే ఆరాధన యొక్క పునాది. సూరహ్ అల్ మాఇదహ్, 44వ వచనంలో దివ్యంగా అవతరించబడిన ధర్మశాసనాలకు చూపవలసిన విధేయత యొక్క ఆవశ్యకతను ఖుర్ఆన్ ఇలా ధృవీకరిస్తున్నది.

**إِنَّا أَنْزَلْنَا التَّوْرَاةَ فِيهَا هُدًى وَنُورٌ يَحْكُمُ بِهَا النَّبِيُّونَ الَّذِينَ أَسْلَمُوا لِلَّذِينَ هَادُوا وَالرَّبَّانِيُّونَ وَالأَحْبَارُ بِمَا اسْتُحْفِظُوا مِنْ كِتَابِ اللهِ وَكَانُوا عَلَيْهِ شُهَدَاءَ فَلَا تَخْشَوُا النَّاسَ وَاخْشَوْنِ وَلَا تَشْتَرُوا بِآيَاتِي ثَمَنًا قَلِيلًا وَمَنْ لَمْ يَحْكُمْ بِمَا أَنْزَلَ اللهُ فَأُولَئِكَ هُمُ الكَافِرُونَ (5:44)**

"నిశ్చయంగా, మేము తౌరాతు గ్రంథాన్ని అవతరింపజేసినాము. అందులో మార్గదర్శకత్వమూ మరియు వెలుగూ ఉన్నాయి. దాని ద్వారా అల్లాహ్ కు తమ అభీష్టాన్ని సమర్పించుకున్న (ముస్లింలైన) దైవప్రవక్తలు యూదుల మధ్య తీర్పు చేసేవారు, అలాగే రబ్బీలు మరియు విద్వాంసులు కూడా. ఎందుకంటే వారు (ఆ కాలంలో) ఆ

అల్లాహ్ గ్రంథానికి రక్షకులుగా చేయబడినారు. మరియు వారే దానిపై సాక్షులు కూడా. కనుక (ఓ యూదులారా) మీరు ప్రజలకు భయపడకండి, నాకు మాత్రమే భయపడండి. నా ఆయతులను కొద్దిపాటి మూల్యానికి అమ్ముకోకండి. మరియు (జాగ్రత్త) ఎవరైతే అల్లాహ్ అవతరింపజేసిన దాని ద్వారా తీర్పు చేయరో, వారే అవిశ్వాసులు." ఖుర్ఆన్ 5:44

గోస్పెలులో మత్తయి సువార్త ప్రకారం యేసు 'దివ్యమైన ధర్మశాసనాలకు చూపే విధేయతను స్వర్గానికి తాళం చెవిగా' వర్ణించాడని నమోదుచేయబడింది. "ఇదిగో ఒకడు ఆయన యొద్దకు వచ్చి – బోధకుడా, నిత్యజీవితము పొందుటకు నేను ఏ మంచి కార్యము చేయవలెనని ఆయనను అడిగెను. అందుకాయన – మంచి కార్యమును గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచి వాడొక్కడే. నీవు జీవములో ప్రవేశింపగోరిన యెడల *ఆజ్ఞలను గైకొనుమని* చెప్పెను.[1]" మత్తయి 19: 16-17 ఇంకా మత్తయి 5:19లో దైవాజ్ఞలకు ఖచ్చితమైన విధేయత చూపవలసినదిగా యేసు నొక్కి చెప్పినట్లు ఇలా నమోదు చేయబడింది. "కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీర, మనుష్యులకు ఆలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును." మత్తయి 5:19

మానవ జీవితపు అడుగు అడుగునా దివ్యశాసనం మార్గదర్శకత్వం వహిస్తుంది. వారి కొరకు ఏది మంచో మరియు ఏది చెడో అది నిర్వచిస్తుంది. తమ మొత్తం వ్యవహారాలను చక్కబెట్టే ఒక సంపూర్ణ వ్యవస్థను అది మానవులకు అందజేస్తుంది. తన సృష్టి

1. King James Version and The Authorized Version.

కొరకు ఏది ప్రయోజనకరమైనదో మరియు ఏది కాదో, ఆ సృష్టికర్తకు తెలిసినంత ఉత్తమంగా మరెవ్వరికీ తెలియదు. కాబట్టి, అపాయం, నష్టం, హాని నుండి మానవాత్మను, మానవ శరీరాన్ని మరియు మానవ సమాజాన్ని కాపాడటానికి అనేక ఆచరణలు మరియు పదార్థాలను దివ్యశాసనాలు ఆజ్ఞాపిస్తాయి మరియు నిషేధిస్తాయి. మానవులు తమ జీవితాన్ని సార్థకం చేసుకోవాలంటే, తమ సృష్టికర్త ధర్మాజ్ఞలను పాటించటం ద్వారా ఆయనను ఆరాధించవలసిన ఆవశ్యత వారికి ఉన్నది.[1]

యేసు అందజేసిన దివ్యసందేశం లోని ధర్మం ఇదే; సృష్టికర్త ధర్మాజ్ఞలకు విధేయత చూపటం ద్వారా ఆ ఏకైక వాస్తవ సృష్టికర్తకు తమ అభీష్టాన్ని సమర్పించుకోవటం. ప్రవక్త మూసా (అలైహిస్సలాం) పై అవతరించిన ధర్మాజ్ఞలు రద్దు చేయటం కొరకు తను పంపబడలేదని యేసు తన సహచరులకు గట్టిగా తెలిపినారు. మూసా (అలైహిస్సలాం) పై అవతరించిన ధర్మాజ్ఞలు పాటించడాన్ని ఇతర ప్రవక్తలు ఎలా కొనసాగించారో, అలాగే యేసు కూడా చేసినారు. తౌరాహ్ యొక్క ధర్మాజ్ఞలను తన దివ్యసందేశంలో యేసు ధృవీకరించాడని ఖుర్ఆన్ యొక్క సూరహ్ అల్ మాఇదహ్, 46వ వచనం సూచిస్తున్నది.

**وَقَفَّيْنَا عَلَى آثَارِهِمْ بِعِيسَى ابْنِ مَرْيَمَ مُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيْهِ مِنَ التَّوْرَاةِ وَآتَيْنَاهُ الإِنْجِيلَ فِيهِ هُدًى وَنُورٌ وَمُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيْهِ مِنَ التَّوْرَاةِ وَهُدًى وَمَوْعِظَةً لِلْمُتَّقِينَ**

**(5:46)**

1. సృష్టికర్త ఉద్దేశ్యం, డా. ఎ.బి.ఫిలిప్స్

“వారి (ప్రవక్తల) అడుగుజాడలలో, మేము మరియం కుమారుడైన ఈసాను పంపినాము - అతనికి పూర్వం అవతరించిన తౌరాతు గ్రంథాన్ని ధృవపరుస్తూ. మరియు మేము అతనికి ఇంజీలు గ్రంథాన్ని ప్రసాదించినాము. అందులో మార్గదర్శకత్వమూ మరియు వెలుగూ ఉన్నాయి – అతనికి ముందు అవతరించిన తౌరాతు గ్రంథాన్ని ధృవపరుస్తూ - అల్లాహ్ పట్ల భయభక్తులు గలవారికి మార్గదర్శకత్వంగా మరియు హితోపదేశంగా”. ఖుర్ఆన్ 5:46

మత్తయి సువార్త 5:17-18లో యేసు ఇలా పలికినాడు “ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియును గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరు వరకు దాని నుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పి పోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.”

అయితే, యేసు శిష్యుడని దావా చేసిన పాలు, క్రమముగా ధర్మాజ్ఞలను రద్దు చేసినాడు. రోమన్లకు తను వ్రాసిన ఉత్తరంలో అతను ఇలా వ్రాసినాడు “ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయినవారమై, *ధర్మశాసనము నుండి విడుదల పొందితిమి* గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితి గలవారముగా కాకుండా ఆత్మానుసారమైన నవీనస్థితి గలవారమై సేవయేచున్నాము” రోమా 7:6

## ఏకదైవత్వం

తన కంటే పూర్వం వచ్చిన ప్రవక్తలు చేసినట్లుగానే, ప్రజలను కేవలం సృష్టికర్తను మాత్రమే ఆరాధించమని పిలవటానికి యేసు ప్రవక్తగా వచ్చెను. ఖుర్ఆన్ లో సృష్టికర్త ఇలా ప్రకటిస్తున్నాడు:

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَسُولًا أَنِ اعْبُدُوا اللهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ فَمِنْهُمْ مَنْ هَدَى اللهُ وَمِنْهُمْ مَنْ حَقَّتْ عَلَيْهِ الضَّلَالَةُ فَسِيرُوا فِي الْأَرْضِ فَانْظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ (16:36)

“మరియు వాస్తవానికి, మేము[1] ప్రతి సమాజం వారి వద్దకు ఒక ప్రవక్తను పంపాము. (అతడన్నాడు): “మీరు అల్లాహ్ ను మాత్రమే ఆరాధించండి. మరియు మిథ్యాదైవాల (తాగుత్ ల) ఆరాధనను త్యజించండి.” వారిలో కొందరికి అల్లాహ్ సన్మార్గం చూపాడు, మరికొందరి కొరకు మార్గభ్రష్టత్వం నిశ్చితమైపోయింది. కావున మీరు భూమిలో సంచారం చేసి చూడండి, ఆ సత్యతిరస్కారుల గతి ఏమయిందో!” ఖుర్ఆన్ 16:36

లూకా సువార్త 4:8లో యేసును షైతాను తనను ఆరాధించమని అడుగుతూ, దానికి బదులుగా తను యేసుకు సమస్త లోకాలపై అధికారాన్ని మరియు కీర్తిప్రతిష్టలను ప్రసాదిస్తానని ఇలా వాగ్దానం చేస్తాడు. “కాబట్టి నీవు నాకు మ్రొక్కితివా యిదంతయు నీదగునని ఆయనతో చెప్పెను. అందుకు యేసు – నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి <u>ఆయనను మాత్రము సేవింపవలెను</u> అని వ్రాయబడియున్నదని వానికి ప్రత్యుత్తర మిచ్చెను.” కాబట్టి, కేవలం సృష్టికర్త మాత్రమే ఆరాధింపబడటానికి అర్హుడు మరియు సృష్టికర్తను వదిలి లేదా సృష్టికర్తతో పాటు ఇతరులను ఆరాధించటం అసత్యం, అప్రామాణికం, కృత్రిమం, బూటకం అనేదే యేసు దివ్యసందేశంలోని అసలు సారాంశం. యేసు ప్రజలను తన దివ్యసందేశం వైపు పిలవటం మాత్రమే చేయక,

---

1. ఇక్కడ ‘మేము’ అనేది అల్లాహ్ యొక్క ‘రాజసం, ఠీవి, హుందాతనాన్ని’ సూచిస్తుందే గాని బహువచనాన్ని అంటే అనేక దేవుళ్ళను కాదు.

ప్రార్థనలో వంగటం ద్వారా మరియు సృష్టికర్తను స్వయంగా ప్రార్థించటం ద్వారా ప్రయోగాత్మకంగా దానిని వారి ముందు ఆయన ప్రదర్శించినాడు. మార్కు 14:32లో ఇలా ఉన్నది: "వారు గెత్సేమనే అనబడిన చోటునకు వచ్చినప్పుడు, ఆయన – నేను ప్రార్థన చేసి వచ్చు వరకు మీరిక్కడ కూర్చుండుడని తన శిష్యులతో చెప్పి ... " మరియు లూకా 5:16 లో ఇలా ఉన్నది: "ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్లు చుండెను."

యేసు వారిని దివ్యలక్షణాలలో ఏకైకుడైన ఆ యథార్థ సృష్టికర్తనే ఆరాధించమని ఆహ్వానించెను. సృష్టికర్త తన సృష్టితాల లక్షణాలను కలిగి ఉండడు మరియు సృష్టిలోని ఏ సృష్టితమయినా సృష్టికర్త గుణగణాలలో పాలుపంచుకోజాలదు. మత్తయి సువార్త 19:16-17లో, ఒక వ్యక్తి జీసస్ ను మంచి గురించి, "బోధకుడా, నిత్యజీవితము పొందుటకు నేను ఏ మంచి కార్యము చేయవలెనని" ఆడుగగా, ఆయన "మంచి కార్యమును గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచివాడొక్కడే" అంటూ జవాబిస్తూ, 'అపరిమిత మంచితనం' లేదా 'సంపూర్ణ మంచితనం' అనే దివ్యలక్షణాన్ని స్వయంగా తనకే ఆపాదించటాన్ని ఆయన ఖండించినాడు. మరియు ఆ దివ్యలక్షణం కేవలం సృష్టికర్తకు మాత్రమే చెందుతుందని ధృవీకరించినాడు.

క్రైస్తవులలో అత్యధిక శాతం ప్రజలు నేడు యేసునే ప్రార్థిస్తున్నారు మరియు ఆయనే దేవుడని వాదిస్తున్నారు. 'తాము మానవుడైన యేసును ప్రార్థించటం లేదు కానీ, మావుడైన యేసుపై అవతారించిన దేవుడిని పూజిస్తున్నామని' వారిలోని తత్వవేత్తలు వాదిస్తున్నారు. విగ్రహాలకు సాష్టాంగపడే విగ్రహారాధకుల అభిప్రాయం కూడా సరిగ్గా దీనినే పోలి ఉన్నది. మానవుడు తన చేతులచే

తయారుచేసిన విగ్రహాలను ఎందుకు పూజిస్తున్నారని ఎవరైనా విగ్రహారాధకుల తత్వవేత్తను అడిగితే, 'వాస్తవానికి తాను విగ్రహాలను పూజించటం లేదని' ఆయన జవాబిస్తాడు. ఇంకా 'ఆ విగ్రహం దేవుడి ఉనికికి కేవలం ఒక కేంద్రబిందువు మాత్రమేనని, విగ్రహంలో ఉన్న దేవుడినే తను ఆరాధిస్తున్నానని, అంతేగాని భౌతికంగా ఆ విగ్రహాన్ని ఆరాధించటం లేదని' ఆయన వాదిస్తాడు. ఈ వివరణకు మరియు యేసును ప్రార్థించటానికి గల కారణాలు వివరిస్తున్న క్రైస్తవుల వివరణలకూ మధ్య అసలు వ్యత్యాసమే లేనట్లుగా ఉన్నది. ఈ అపమార్గానికి మూలకారణం – సృష్టికర్త తన సృష్టితాలలో అవతరిస్తాడనే ఘోర అసత్య విశ్వాసం. అటువంటి నమ్మకమే సృష్టికర్త యొక్క సృష్టితాలను ఆరాధించటాన్ని సమర్థిస్తుంది.

కేవలం ఒకే సృష్టికర్తను ఆరాధించమనే జీసస్ యొక్క దివ్యసందేశం ఆయన భూలోకాన్ని వీడిన తరువాత మార్చివేయ బడినది. పౌలు నుండి మొదలుకొని తరువాత కాలపు అనుచరులు, స్వచ్ఛమైన మరియు సరళమైన ఆ దివ్యసందేశాన్ని యేసును, ఆయన తల్లి మేరీని[1], దైవదూతలను[2] మరియు సెయింటులను

---

1. సెయింట్ మేరీగా పిలవబడింది. పోపుల కాలం నుండి క్రైస్తవ చర్చీలో ఉన్నత స్థానానికి ప్రతీక అయినది. 3వ లేదా 4వ శతాబ్దంలో 'థియోటొకొస్' అంటే 'దేవుడిని మోసినావిడ' లేక 'దేవుడి తల్లి' అనే మారుపేరు ఇవ్వబడింది. రోమను కాథలిక్కుల మరియు సనాతన/ఛాందస క్రైస్తవుల జీవితాల్లో పండుగలు, భక్తిసంబంధమైన సేవల మరియు జపమాలల రూపంలో మేరీకు అంకితం చేసిన ప్రఖ్యాత పూజలు బ్రహ్మాండమైన పాత్రను పోషించాయి. (The New Encyclopaedia Britanica, vol. 7. pp. 897-8 and vol. 16, pp. 278-9).
2. మైకెల్, గాబ్రియల్ మరియు రాఫెల్ అనే దైవదూతలను సెయింటులుగా మార్చిబడినారు మరియు మైకెలిమాస్ (ఆంగ్లికనులచే 'సెయింట్ మైకెల్ మరియు అందరు సెయింటుల పండుగ' అని పిలవబడే) అనే ధార్మిక పండుగలు 29 సెప్టెంబరున

ఆరాధించటాన్ని సమర్థించే క్లిష్టమైన త్రైత్వ సిద్ధాంతంగా మార్చి వేసినారు. తమకు అవసరమైనప్పుడల్లా వేడుకోవడానికి కేథలిక్కుల వద్ద సెయింటుల పొడుగాటి పట్టిక ఉన్నది. ఉదాహరణకు, ఒకవేళ ఏదైనా పోగొట్టుకున్నట్లయితే, ఆ పోగొట్టుకున్న వస్తువు కను గొనేందుకు సహాయం చేయమని థేబుల సెయింటు ఆంథోనీని వేడుకుంటారు.[1] సెయింటు జూడె థడ్డాయస్ అసాధ్యాలను సాధ్యం చేసే సెయింటు నాయకుడైనాడు మరియు నయం కాని రోగాల చికిత్స, పెళ్ళి అవరోధాలు తొలగింపు మొదలైన వాటి కొరకు ఆయనను వేడుకుంటారు.[2] ప్రయాణికుల సంరక్షణ సెయింటు నాయకునిగా సెయింటి క్రిష్టోఫర్ అయినాడు. 1969 వరకు ప్రయాణికులు తమ రక్షణ కొరకు ఆయనను వేడుకునేవారు. అయితే అతడి మాయ, కృత్రిమతనం ధృవీకరించరించబడిన తరువాత 1969లో పోపు ఆదేశం ద్వారా సెయింటుల పట్టికలో నుండి అతడి పేరు తొలగించబడినది.[3] అధికారికంగా అతడి పేరు సెయింటుల పట్టికలో నుండి తొలగించబడినా, ప్రపంచ నలు మూలలా నేటికీ కొందరు కేథలిక్కులు సెయింటు క్రిష్టోఫర్ ను ప్రార్థిస్తూనే ఉన్నారు.

సెయింటులను పూజించటం, వేడుకోవటమనేది ఏకైక దైవారాధనను ఖండిస్తుంది మరియు కలుషితం చేస్తుంది; మరియు

---

పశ్చిమ చర్చీలచే మరియు 8 నవంబరున తూర్పు సనాతన/ఛాందస చర్చీలచే వారికి అంకితం చేయబడినాయి. తూర్పు చర్చీలలో సెయింటు మైకెల్ పూజా విధానం 4వ శతాబ్దంలో ప్రారంభమైనది. స్వర్గ సైన్యాల నాయకునిగా సెయింటు మైకెల్ యొక్క సాంప్రదాయిక స్థానం వలన దైవదూతలందరి సన్మానము తుదకు ఈ పూజా విధానంలో చేర్చబడినది. (The New Encyclopaedia Britannica, vol. 8, p. 95). ఆయన సైన్యాల నాయక సెయింటుగా మారినాడు.

1. The world Book Encyclopedia, vol. 1, p. 509.
2. The World Book Encyclopedia, vol. 1, p. 146.
3. Ibid., vol. 3, p.417.

అది వ్యర్థమైనది. ఎందుకంటే, మానవుల ప్రార్థనలకు సజీవమైన వైనా లేక నిర్జీవమైనవైనా జవాబు ఇవ్వలేవు. సృష్టికర్త యొక్క ఏకదైవారాధనలో, ఏ రూపంలోనైనా, ఏ పద్ధతిలోనైనా, ఏ ఆకారంలోనైనా సరే ఆయన సృష్టికి భాగస్వామ్యం అస్సలు కల్పించ కూడదు. దీని గురించి ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు.

إِنَّ الَّذِينَ تَدْعُونَ مِنْ دُونِ اللهِ عِبَادٌ أَمْثَالُكُمْ ......(7:194)

"నిశ్చయంగా,మీరు అల్లాహ్ ను విడిచి ఎవరినైతే పిలుస్తున్నారో, వారు కూడా మీలాంటి దాసులే!.." ఖుర్ఆన్ 7:194

యేసు మరియు ఆయన కంటే పూర్వం వచ్చిన ప్రవక్తలందరి దివ్యసందేశం ఇదే. అంతేగాక అంతిమ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం కూడా ఇదే. కాబట్టి, ఒకవేళ ఎవరైనా ముస్లిం, లేదా తనను తాను ముస్లిం అని పిలుచుకునే ఎవరైనా వ్యక్తి – ఏ సెయింటునైనా ప్రార్థిస్తుంటే, అతను ఇస్లాం పరిధిని దాటిన వాడవుతాడు. స్వర్గ ప్రవేశం కొరకు కేవలం 'లాయిలాహ ఇల్లల్లాహ్, ముహమ్మదుర్రసూలుల్లాహ్ – కేవలం అల్లాహ్ తప్ప ఇంకెవ్వరూ ఆరాధ్యులు లేరు మరియు ముహమ్మద్ ఆయన యొక్క సందేశహరుడు' అని విశ్వసించటంతోనే సరిపోదు. ఇస్లాంలో ప్రవేశించటానికి మాత్రమే ఈ విశ్వాస ప్రకటన వీలుకల్పిస్తుంది. అయితే, ఒక ముస్లిం యొక్క ఈ విశ్వాస ప్రకటనను ఖండింపజేసే మరియు ఇస్లాం నుండి బహిష్కరింపజేసే అనేక ఆచరణల నుండి దూరంగా ఉండవలసి ఉన్నది. వాటిలో అతి గంభీరమైనది – షిర్కు చేయటం అంటే సృష్టికర్తను వదిలి లేదా సృష్టికర్తతో పాటు ఇతరులను వేడుకోవటం.

## ముస్లిమేగాని 'ముహమ్మదీయుడు' ఏమాత్రం కాదు.

యేసు యొక్క ధర్మం మరియు ఆయనకు పూర్వం వచ్చిన ప్రవక్తలందరి ధర్మం – ఏకైక దేవునికి సమర్పించుకునే ధర్మమే. దీనినే అరబీ భాషలో ఇస్లాం అంటారు. ఈ ధర్మం యొక్క అనుచరులే 'ఏకైక దేవునికి నిజంగా సమర్పించుకున్నవారు', వీరిని అరబీ భాషలో 'ముస్లింలు' అంటారు. ఇస్లాంలో వేడుకోవటమనేది కూడా ఒక ఆరాధనయే. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారని నమోదు చేయబడినది 'వేడుకోలు అనేది ఆరాధనకు చెందిన ఆచరణయే'[1] క్రీస్తును ఆరాధిస్తున్నారు కాబట్టి క్రైస్తవులనీ మరియు బుద్ధుడిని ఆరాధిస్తున్నారు కాబట్టి బౌద్ధవులనీ పిలవబడటంలో వారికి ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ముస్లింలు ముహమ్మదీయులని పిలవబడటానికి అస్సలు అంగీకరించరు. దీనికి కారణం - ముహమ్మదీయులు అనే పదం ముస్లింలు ముహమ్మద్ ను ఆరాధిస్తారని సూచించటమే. ఇది ఎట్టిస్థితిలోనూ సత్యం కాదు. తమ ప్రవక్తలను వారి కాలంలో అనుసరించేవారికి ఖుర్ఆన్ లో అల్లాహ్ 'ముస్లింలు' అనే పేరు పెట్టినాడు. అరబీ భాషలో ముస్లింలు అంటే సృష్టికర్త అభీష్టానికి సమర్పించుకున్న వారని అర్థం. (కాబట్టి ఆ యా ప్రవక్తల కాలంలో ఆ యా ప్రవక్తలను అనుసరించినవారు, యేసు ప్రవక్త కాలంలో యేసును అనుసరించిన వారు మరియు ముహమ్మద్ ప్రవక్త కాలంలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను అనుసరిస్తున్నవారు ముస్లింలనీ పిలవబడాలేగాని క్రైస్తవులనీ, ముహమ్మదీయులనీ కాదు.)

**..... هُوَ سَمَّاكُمُ الْمُسْلِمِينَ مِنْ قَبْلُ وَفِي هَذَا ......(22:78)**

---

1. సునన్ అబూ దావూద్, 1వ గ్రంథం, పేజీ 387, హదీథ్ నెం. 1474.

"..... ఆయన మొదటి నుండి మీకు 'అల్లాహ్ కు విధేయులు (ముస్లింలు)' అని పేరుపెట్టాడు....." 22:78

ఫలితంగా యేసు దివ్యసందేశం యొక్క అసలు సారాంశం ఏమంటే మానవుడు కేవలం సృష్టికర్తను మాత్రమే ఆరాధించాలి. ఆయన తన సృష్టితాల మధ్యవర్తిత్వం ద్వారా ఏ విధంగానైనా సరే ఆరాధింపబడకూడదు. కాబట్టి, ఆయన రూపాన్ని చిత్రీకరించ కూడదు, చెక్కకూడదు, విగ్రహముగా తయారు చేయకూడదు. ఆయన మానవుడి గ్రహణశక్తికి అందనివాడు.

## విగ్రహం - చిత్రపటం

దేవుడి రూపాన్ని తయారుచేసే విగ్రహారాధకుల ఆచరణను యేసు క్షమించలేదు. తౌరాతులోని ఈ నిషేధాజ్ఞను యేసు గట్టిగా ధృవీకరించినాడు "పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమి క్రింద నీళ్లయందే గాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు. వాటికి సాగిలపడ కూడదు. వాటిని పూజింపకూడదు." నిర్గమకాండము 20:4. కాబట్టి ప్రతిమలు, లింగములు, విగ్రహములు, చిత్రపటములు[1] అనబడే

1. 8వ శతాబ్దం మరియు 9వ శతాబ్దాలలో బైజాంటైన్ సామ్రాజ్యంలో ధార్మిక రూపాలను వాడటంపై విగ్రహారాధన వ్యతిరేకులతో వాగ్వివాదాలు జరిగినాయి. అనేక కారణాల వలన విగ్రహారాధన వ్యతిరేకులు విగ్రహాల, ప్రతిమల, చిత్రపటాల పూజలకు అభ్యంతరం పలికినారు. ఆ కారణాలలో పాత నిబంధనలోని పది నిబంధనలలో (నిర్గమకాండము 20:4) తెలుపబడిన దైవరూపాలను వ్యతిరేకించే మరియు విగ్రహారాధన అవకాశాలను వ్యతిరేకించే నిషేధాజ్ఞలు కూడా ఉన్నాయి. అయితే విగ్రహాల ప్రతీకాత్మక సహజత్వం మరియు సృష్టితాల గౌరవం పై విగ్రహారాధ సమర్ధకులు పట్టుబట్టినారు.

చర్చి ఆరంభ కాలంలో, యేసు మరియు సెయింటుల యొక్క చిత్రపటాలు తయారుచేయటం మరియు వాటికి ఉన్నత స్థానం ఇవ్వటం పై తీవ్రమైన వ్యతిరేకత

ధార్మిక రూపాలను వాడటమనేది తొలికాలపు క్రైస్తవ పండితులచే గట్టిగా వ్యతిరేకించబడినది. అయితే, గ్రీకు మరియు రోమను సాంప్రదాయాలలోని చిత్రపటాల తయారీ మరియు దేవుడిని మానవ రూపంలో చిత్రించడం మొదలైనవి క్రమంగా బలపడి, అంతిమ విజయం సాధించినవి. ఈ విధంగా అంచెలంచెలుగా సృష్టికర్త ఆరాధన బలహీన పడి, సృష్టితాల ఆరాధనలోనికి దారితీయకుండా ఉండటానికే కాల్పనిక దైవచిత్రపటాల, విగ్రహాల తయారీ నిషేధించ బడినది. ఎప్పుడైతే ఒక మానవుడు తన మెదడులో సృష్టికర్త ఆకారాన్ని ఊహించుకుంటాడో, నిజానికి అతను సృష్టికర్తను, ఆయన

---

ఉండేది. అయితే ముఖ్యంగా రోమన్ సామ్రాజ్యం యొక్క తూర్పు భాగంలో విగ్రహాల, చిత్రపటాల వాడుక క్రమంగా ప్రజాదరణ పొందినది. క్రీ.శ. 6వ శతాబ్దపు చివరిలో మరియు 7వ శతాబ్దంలో విగ్రహారాధన, తరచుగా వాటి కల్పనపై తమ గుడ్డినమ్మకాన్ని సూచిస్తూ, అధికారికంగా ప్రోత్సహించబడిన ఆరాధనగా మారిపోయినది. ఏసియా మైనరులో అలాంటి ఆచరణలకు బలమైన వ్యతిరేకత ఎదురైనది. క్రీ.శ. 726లో బైజాంటైన్ చక్రవర్తి అయిన 3వ లియో బహిరంగంగా విగ్రహారాధనకు వ్యతిరేక చర్యలు తీసుకున్నాడు. మరియు అధికారికంగా క్రీ.శ. 730 నాటికి విగ్రహారాధన పూర్తిగా నిషేధించబడినది. దీనితో విగ్రహారాధకులు తీవ్ర అణచివేతకు గురైనారు. దీని ప్రభావం 3వ లియో తరువాత వచ్చిన 5వ కాన్ స్టాంటిన్ (క్రీ.శ. 741 – 775) పరిపాలనపై దీని ప్రభావం తీవ్రంగా పడినది.

అయితే క్రీ.శ. 787లో మహారాణి ఇరెనే నికాయియే వద్ద 7వ సార్వత్రిక కౌన్సిలు సమావేశపరచినది. దానిలో విగ్రహారాధన వ్యతిరేకులు ఖండించబడినారు మరియు దేవుడి చిత్రపటాలు మరియు విగ్రహాలు పునఃస్థాపించబడినాయి. కానీ, 5వ లియో సింహాసనాన్ని అధిరోహించిన వెంటనే క్రీ.శ. 814లో మరల విగ్రహారాధక వ్యతిరేకులు బలవంతులయ్యారు. క్రీ.శ. 815లో జరిగిన నికాయియే కౌన్సిలు సమావేశంలో విగ్రహారాధన నిషేధించబడినది. ఈ రెండో విగ్రహారాధక వ్యతిరేకుల కాలం క్రీ.శ. 842లో చక్రవర్తి థియోఫిలస్ మరణానంతరం అంతమైపోయినది. క్రీశ.843లో అతడి పట్టపురాణి దేవుడి చిత్రపటాల మరియు విగ్రహాల ఆరాధనల ఔన్నత్యాన్ని పునఃస్థాపించినది.ఆ సందర్భాన్ని తూర్పు ఆర్థొడాక్సు చర్చీలలో 'ఫీస్ట్ ఆఫ్ ఆర్థోడాక్సి' అనే పేరుతో నేటికీ పండుగలా జరుపుకుంటారు. (The New Encyclopaedia Britannica, vol. 6, p. 237)

సృష్టితాలతో పోల్చటానికి ప్రయత్నిస్తున్నాడన్నమాట. ఎందుకంటే, మానవుడి మెదడు తను చూసిన వాటి ఆకారాన్ని మాత్రమే ఊహించగలదు. మరియు ఈ జీవితంలో సృష్టికర్త మానవుడికి అస్సలు కనబడడు.

చిత్రపటాల, విగ్రహాల ద్వారా దేవుడిని ఆరాధించే సంప్రదాయాన్ని అనుసరించే క్రైస్తవులు తరచుగా 'దేవుడి ఆకారాన్ని ఊహించకుండా ఆయనను ఎలా ఆరాధించగలం?' అని ప్రశ్నిస్తుంటారు. ప్రామాణిక దివ్యసందేశాలలో సృష్టికర్త తెలిపిన తన యొక్క దివ్యగుణగణాల, దివ్యలక్షణాల జ్ఞానం ఆధారంగానే ఆయన ఆరాధింపబడవలెను. ఉదాహరణకు – ఖుర్ఆన్ లో అల్లాహ్ తనను తాను అనంత కరుణామయునిగా తెలుపుతున్నాడు. కాబట్టి ఆయన ఆరాధ్యులు ఆయన యొక్క అనేక కారుణ్యాలపై దృష్టి సారించి, వాటికి బదులుగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపు కోవలెను. అలాగే తమపై చూపుతున్న ఆయన కారుణ్య స్వభావాన్ని గమనించి, తాము కూడా ఇతర మానవులపై దయ చూపవలెను. అలాగే, అల్లాహ్ తనను తాను అత్యధికంగా క్షమించే వానిగా తెలుపుతున్నాడు. కాబట్టి, ఆయన దాసులు తాము పాపం చేసినప్పుడు, పశ్చాత్తాపంతో ఆయనవైపు మరల వలెనే గాని, నిరాశ చెందకూడదు. అలాగే, అల్లాహ్ క్షమాగుణాన్ని ప్రశంసిస్తూ, తాము కూడా ఇతర మానవులను క్షమించవలెను.

## భవిష్యవాణి

తన తరువాత రాబోయే ప్రవక్త గురించి తన అనుచరులకు ముందుగానే తెలియజేయడమనేది యేసు దివ్యసందేశంలోని ఒక భాగం. యేసు రాక గురించి యోహాను బాప్తిస్తుడు ముందుగానే ప్రకటించినట్లుగా, తన తరువాత రాబోయే అల్లాహ్ యొక్క అంతిమ

ప్రవక్త అయిన ముహమ్మద్ గురించి యేసు ప్రకటించినాడు. ప్రవక్త ముహమ్మద్ రాక గురించి తెలుపుతూ యేసు పలికిన భవిష్యవాణి గురించి ఖుర్ఆన్ ఇలా తెలుపుతున్నది.

**وَإِذْ قَالَ عِيسَى ابْنُ مَرْيَمَ يَا بَنِي إِسْرَائِيلَ إِنِّي رَسُولُ اللهِ إِلَيْكُمْ مُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرَاةِ وَمُبَشِّرًا بِرَسُولٍ يَأْتِي مِنْ بَعْدِي اسْمُهُ أَحْمَدُ ....... (61:6)**

(జ్ఞాపకం చేసుకోండి) మరియు మర్యమ్ కుమారుడు ఈసా (తన ప్రజలతో) ఇలా పలికెను: "ఓ ఇస్రాయీల్ సంతతి వారలారా! నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన అల్లాహ్ యొక్క సందేశహరుణ్ణి, నాకు పూర్వం, వచ్చి ఉన్న తౌరాత్ గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను. మరియు నా తరువాత 'అహ్మద్'[1] అనే సందేశహరుడు రాబోతున్నాడు, అనే శుభవార్తను ఇస్తున్నాను." ఖుర్ఆన్ 61:6

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రాక గురించిన కొన్ని భవిష్యవాణులు గోస్పెలులో కూడా ఉన్నాయి. గోస్పెలులో యేసు ఇలా పలికినట్లు వ్రాయబడింది. 'నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన మరొక ఆదరణకర్తను[2], అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకు అనుగ్రహించును.' యోహాను సువార్త 14:16

---

1. ముహమ్మద్ మాదిరిగా అహ్మద్ కూడా అరబీ భాషలోని హమ్ద్ అనే మూలపదం నుండే ఉద్భవించినది. హమ్ద్ అంటే ప్రశంస, కృతజ్ఞత. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అహ్మద్ అనే పేరుతో కూడా పిలవబడేవారు.
2. 'paraclete' అనే గ్రీకు పదం kjvలో 'ఆదరణకర్త - comforter' గాను మరియు ఇతర గ్రంథాలలో 'Advocate' and 'Helper' గానూ అనువదించబడినది. Parakletos అంటే 'మరొకతని కొరకు వకాల్తా పుచ్చుకున్న వ్యక్తి, గాఢంగా మరొకని శ్రేయస్సు

సామాన్య క్రైస్తవులు పైన పేర్కొన్న యోహాను సువార్త 14:16 వచనంలోని 'ఆదరణకర్త' అనే పదాన్ని 'పరిశుద్ధాత్మగా'[1] అర్థం చేసుకుంటారు. అయితే ఇక్కడ గుర్తించవలసిన విషయం 'మరొక ఆదరణకర్తనే' వచనభాగం యేసు వంటి మరొకతనిని సూచిస్తుందే, కాని ఏదో పరిశుద్ధాత్మను కాదు,[2] ముఖ్యంగా యోహాను 16:7 లోని యేసు యొక్క ఈ పలుకులు దీనిని ధృవీకరిస్తున్నాయి - 'అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట వలన మీకు ప్రయోజనకరము, నేను వెళ్లని యెడల ఆదరణకర్త మీ యొద్దకు రాడు, నేను వెళ్లిన యెడల ఆయనను మీ యొద్దకు పంపుదును'. ఇక్కడ 'ఆదరణకర్త' అనే పదం పరిశుద్ధాత్మను సూచించదు. ఎందుకంటే, గోస్పెలు ప్రకారం, పరిశుద్ధాత్మ యేసు పుట్టుక[3] కంటే

---

కోరుతూ, అతనికి సలహా ఇచ్చువాడు లేదా బోధించువాడు' అని అర్థం. (Beacon Bible Commentary, vol. 7, p. 168).

1. యోహాను సువార్త 14:26 చూడండి, "ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ. సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకము చేయును." అయితే 1యోహాను పత్రికలు 4:1 లో 'ఆత్మ' అనే పదం ఒక 'ప్రవక్త' ను సూచిస్తుంది. "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించండి." 1యోహాను 4:1

2. ఆంగ్లంలో వాడబడిన'another-మరొక'అనే పదానికర్థం 'అలాంటిదే మరొకటి' లేక 'మరోలాంటిది'. గ్రీకులోని క్రొత్తనిబంధనలో ఇక్కడ allon అనే పదం వాడబడినది. ఇది 'allos' యొక్క పుంలింగ, ద్వితీయావిభక్తి రూపం: 'అలాంటిదే మరొకటి'. గ్రీకులో 'మరోలాంటిది' అనటానికి 'heteros' అనే పదం వాడబడుతుంది; కానీ, క్రొత్త నిబంధన యోహాను 14:16లో ఈ పదాన్ని వాడలేదు. (Jesus, a Prophet of Islam, pp. 15-6).

3. తల్లి గర్భములో ఉండగా యోహాను బాప్తిస్తు పరిశుద్ధాత్మతో నింపబడెను (లూకా సువార్త 1:15); ఎలిసబెతు పరిశుద్ధాత్మతో నింపబడెను (లూకా సువార్త 1:41), యోహాను బాప్తిస్తు తండ్రి జకరియ్యా కూడా పరిశుద్ధాత్మతో నింపబడెను (లూకా సువార్త 1:67).

ముందు ఈ ప్రపంచంలో ఉన్నది మరియు ఆయన కాలంలో[1] కూడా ఈ ప్రపంచంలో ఉన్నది. దీని అర్థం ఏమిటంటే ఆదరణకర్త అప్పటికింకా ఈ ప్రపంచంలోనికి రాలేదు.

ప్రవక్త ఆదరణకర్త 'మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై' వచ్చుననే యేసు ప్రకటనను 'ఆ ఆదరణకర్త తరువాత అదనంగా మరొక ప్రవక్త రావలసిన అవసరం లేదు' అని అర్థం చేసుకోవచ్చును. సృష్టికర్త యొక్క ప్రవక్తలలో ఆయన అంతిమ వాడు. ఆయన సందేశం ఈ మొత్తం ప్రపంచం అంతమయ్యే వరకు భద్రంగా కాపాడబడును.[2]

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రాక గురించి యేసు ముందుగా తెలుపటమనేది తౌరాతులోని ఈ భవిష్యవాణిని ధృవీకరిస్తున్నది. ద్వితీయోపదేశకాండము 18:18&19 లో దేవుడు మోసస్ తో ఇలా పలికినట్లు వ్రాయబడినది 'వారి సహోదరులలో[3] నుండి నీ వంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించెదను; అతని నోట[4] నా మాట నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పను. అతడు నా నామమున చెప్ప నా మాటలను వినని వానిని దాని గూర్చి విచారణ చేసెదను.' యెషయా 42లో రాబోయే 'ప్రభువు యొక్క సేవకుడిని' గురించి

---

1. సిమోనుపై పరిశుద్ధాత్మ ఉండినది (లూకా సువార్త 2:26) మరియు అది పావురాయి రూపంలో యేసుపై వాలినది (లూకా సువార్త 3:22).

2. Jesus, A Prophet of Islam, p.13.

3. అబ్రహాం కుమారుడైన ఇస్హాకు సంతతివారలైన యూదులు మరియు ఇస్హాకు సోదరుడైన ఇస్మాయీలు సంతతివారలైన అరబ్బులు సోదరులే.

4. ఖుర్ఆన్ అంటే పఠించబడేది. ఖుర్ఆన్ సృష్టికర్త యొక్క వాక్కు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లం యొక్క వ్యాఖ్యానాలు మరియు ఆదేశాలను హదీథులు అంటారు.

మరియు హిబ్రూ ప్రవక్తల వలె ఇస్రాయీలుకు మాత్రమే పరిమితం కాకుండా, మొత్తం మానవాళి కొరకు ఆయన ప్రవక్తగా రాబోతున్నాడని యెషయా భవిష్యవాణి చెప్పెను. యెషయా 42: "'1:ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు. నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు. అతని యందు నా ఆత్మను ఉంచి యున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.' '4:భూలోకమున న్యాయము స్థాపించు వరకు అతడు మందగిలడు నలుగుడుపడడు ద్వీపములు అతని బోధ కొరకు కనిపెట్టును.' '11:భూదిగంతముల నుండి ఆయనను స్తుతించుడి. అరణ్యమును దాని పురములును కేదారు నివాస గ్రామములును బిగ్గరగా పాడవలెను.' ". ప్రభువు యొక్క ఈ సేవకుడు మాత్రమే అరబ్బు[1] దేశస్థుడైన కేదారుతో[2] పేర్కొనబడెను[3].

---

1. Jesus, A Prophet of Islam, p. 11.
2. సాధారణంగా ఇస్మాయీలు సంతతివారిని అరబ్బులు అంటారు. హిబ్రూలో ఈ పదానికి అర్థం 'అరబహ్ - ఎడారిలో నివసించేవారు'. (Dicitonary of the Bible, p. 47) ఇస్మాయీలు యొక్క పన్నెండుమంది సంతానం కైదరు పేరుతో ప్రసిద్ధికెక్కినది (హిబ్రూలో కేదారు). కొన్ని బైబిలు వచనాలలో 'కైదరు' అనే పదం సాధారణంగా 'అరబ్బు' అనే పదానికి పర్యాయపదంగా వాడబడినది. (యిర్మియా 2:10, యెహెజ్కేలు 27:21, యెషయా 60:7, కీర్తనలు 1:5).
3 . Jesus, A Prophet of Islam, p. 11.

# 4. జీసస్ జీవిత విధానం

ప్రవక్త యేసు దివ్యసందేశం యొక్క మరో దృష్టికోణం ఏమిటంటే తన మార్గాన్ని అనుసరించమని ఆయన ప్రజలను ఆహ్వానించటం. ప్రవక్తలు దివ్యమైన ధర్మశాసనాలను తీసుకువస్తారు లేదా పూర్వపు ప్రవక్తలు తీసుకువచ్చిన ధర్మశాసనాలను ధృవీకరిస్తారు. మరియు దివ్యంగా అవతరించిన ధర్మశాసనాలకు విధేయత చూపుతూ, తమ సృష్టికర్తను ఆరాధించమని వారు ప్రజలను ఆహ్వానిస్తారు. ఆ ధర్మశాసనాలను అనుసరించి ఎలా జీవితం గడపాలో వారు ఆచరణాత్మకంగా తమ సహచరులకు ప్రదర్శించి చూపుతారు. ఫలితంగా, వారు తమను విశ్వసించిన ప్రజలను, సృష్టికర్త వద్దకు చేర్చే తమ యొక్క ఋజుమార్గాన్నే అనుసరించమని ఆహ్వానిస్తారు. ఈ విషయమే గోస్పెలులో ఇలా తెలియజేయబడినది: 'యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు' యోహాను 14:6. యేసును ఆరాధించేవారు ఆయన దైవత్వానికి సాక్ష్యంగా ఈ వచనాన్ని పేర్కొంటున్నారు. అయితే దేవునికి బదులుగా లేదా దేవునితో పాటుగా తనను ఆరాధించమని యేసు ఏనాడూ ప్రజలను ఆహ్వానించలేదు. ఒకవేళ యేసు స్వయంగా పై వచనాలు పలికి ఉంటే, వాటి అర్థం ఇది - 'దైవప్రవక్తలు తెలిపిన మార్గాన్ని అనుసరించి మాత్రమే సృష్టికర్తను ఆరాధించవలెను'. కేవలం తను బోధించిన పద్ధతి ప్రకారమే సృష్టికర్తను ఆరాధించమని యేసు తన శిష్యులకు గట్టిగా చెప్పెను. ఒకవేళ మానవులు సృష్టికర్తను నిజంగా ప్రేమిస్తున్నట్లయితే, వారు తనను (ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) అనుసరించవలసినది గా ఆదేశించమని ఖుర్ఆన్ లోని ఆలె ఇమ్రాన్ లో సృష్టికర్త ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆజ్ఞాపించెను.

قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّونَ اللهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَاللهُ غَفُورٌ رَحِيمٌ

“(ఓ ముహమ్మద్!) ఇలా ప్రకటించు: "ఒకవేళ మీరు నిజంగా అల్లాహ్ ను ప్రేమించేవారే అయితే, నన్ను అనుసరించండి - అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడూ, అపారంగా కరుణించేవాడూనూ." ” ఖుర్ఆన్ 3:31

కేవలం ప్రవక్తల మార్గం మాత్రమే సృష్టికర్త వైపు తీసుకు వెళ్ళే మార్గం. ఎందుకంటే దీనిని సృష్టికర్తయే స్వయంగా నిర్దేశించినాడు. ప్రవక్త బాధ్యత సృష్టికర్త దివ్యసందేశాన్ని మానవుల వరకు చేర్చటం మాత్రమే. ప్రవక్తలు లేకుండా సృష్టికర్తను ఎలా ఆరాధించాలనే విషయాన్ని మానవులు తెలుసుకోలేరు. ఫలితంగా, ప్రవక్తలందరూ తమ సహచరులకు సృష్టికర్తను ఎలా ఆరాధించాలనే విషయాన్ని వివరంగా బోధించినారు. దీనికి వ్యతిరేకంగా అంటే ప్రవక్తలు బోధించిన ధర్మాన్ని తు.చ. తప్పకుండా పాటించకుండా, దానిలో మార్పులు - చేర్పులు చేయటం అతి నీచమైన తప్పు.

ప్రవక్తల కాలం తరువాత ఆ ధర్మంలో మార్పులు – చేర్పులు చేయటమనేది షైతాను చే ప్రేరేపించబడిన ధర్మభష్టత్వాన్ని సూచిస్తుంది. ఈ విషయంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించినట్లు నమోదు చేయబడింది, “ఇస్లాం ధర్మానికి ఎవరైనా ఏవైనా నూతన విషయాలు చేర్చితే, అవి తిరస్కరించ బడును (సృష్టికర్త చే)”[1]. అలాగే యేసు కాలంలో ఆయన బోధించిన

1. సహీహ్ అల్ బుఖారీ, 3వ గ్రంథం, హదీథ్ నెం. 861 మరియు సహీహ్ అల్ ముస్లిం, 3వ గ్రంథం, హదీథ్ నెం. 4266.

మార్గంలో కాకుండా అల్లాహ్ ను వేరే విధంగా ఎవరైనా ఆరాధించినట్లయితే, వారి ఆరాధనలు వృధా అయిపోతాయి.

## యేసు జీవితం

మొట్టమొదట గ్రహించవలసిన విషయం ఏమిటంటే, మర్యం కుమారుడైన యేసు (ఈసా అలైహిస్సలాం) యూద ప్రవక్తలలో చిట్టచివరివారు. మోషే (మూసా అలైహిస్సలాం) ధర్మశాస్త్రమైన తౌరాతును అనుసరించే ఆయన జీవితం సాగించారు మరియు తన సహచరులను కూడా అదేవిధంగా తౌరాతును అనుసరించమని బోధించినారు. 'ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియును గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దాని నుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పు చున్నాను.' మత్తయి 5:17-18

కానీ, దురదృష్టవశాత్తు, జీసస్ పైకి లేపుకోబడిన 5 సంవత్సరములకే, తర్సుస్ కు చెందిన సౌలు అనే యువ రబ్బీ (యూద పండితుడు), యేసు తనకు కలలో కనబడినారని దావా చేసి, యేసు బోధించిన మార్గాన్ని మార్చటం మొదలు పెట్టినాడు. ఆ పౌలు (సౌలు యొక్క రోమను పేరు) కు రోమను తత్వవేత్తం పై ఎనలేని ప్రేమ ఉండినది మరియు అతను తన రోమను పౌరసత్వం గురించి ఎంతో గర్వంగా మాట్లాడేవాడు. క్రైస్తవులుగా మారిన యూదేతరులను తౌరాతుతో ఏవిధంగానూ ఇబ్బంది పెట్టకూడదని అతను అభిప్రాయపడేవాడు. అపోస్తులుల కార్యముల గ్రంథకర్త పౌలు ఇలా పలికినట్లుగా వ్రాసినాడు: 'కాబట్టి సహోదరులారా, మీకు ఈయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్నదనియు, మీరు

మోషే ధర్మశాస్త్రమువలన ఏ విషయములలో నీతిమంతులుగా తీర్చబడలేక పోతిరో ఆ విషయములన్నిటిలో, విశ్వసించు ప్రతివాడును ఈయన వలననే నీతిమంతుడుగా తీర్చబడుననియు మీకు తెలియుగాక.' అపొస్తులుల కార్యములు 13:39. చర్చి ముఖ్యంగా పౌలు ప్రయత్నాల వలననే యూదేతర విధానాన్ని అవలంబించసాగింది. క్రొత్త నిబంధనలోని దాదాపు పత్రికలన్నింటినీ పౌలు[1]యే వ్రాసినాడు. వీటిని చర్చి అధికారిక ఉపదేశములుగా తీసుకున్నది. ఈ పత్రికలు యేసు యొక్క గోస్పెలును భద్రపరచటం లేదు, కనీసం దానిని నివేదించటమూ లేదు;[2] అయితే, పౌలు యేసు బోధనలను హెలెనిక్ (గ్రీకు–రోమను) తత్వంలోనికి మార్చివేసినాడు.

యేసు స్వయంగా ఆచరించిన మరియు బోధించిన కొన్ని ఉదాహరణలు క్రింద ఇవ్వబడినాయి. కానీ, వీటిని క్రమంగా చర్చి వదిలి వేసినది. అయితే, యేసు ప్రవక్త యొక్క అనేక బోధనలు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకు వచ్చిన ఇస్లాం యొక్క అంతిమ సందేశంలో పునరుద్ధరించబడినాయి. నేటికీ, ఇవి ముస్లిముల ధర్మ కార్యాలలోని ముఖ్యాచరణలుగా కొనసాగుతున్నాయి.

## సుంతి (ఒడుగులు)

యేసుకు సుంతి చేయబడింది. పాత నిబంధన ప్రకారం ఈ సంప్రదాయం యూదుడు లేక క్రైస్తవుడు కానటువంటి ప్రవక్త అబ్రహాం నుండి ప్రారంభమైనది. దీని గురించి ఆదికాండములో ఇలా తెలుపబడింది: 'మరియు దేవుడు – నీవును, నీవు మాత్రమే గాక

---

1. జీసస్ కాలం పూర్తయిన 34 సంవత్సరాలకు రోములో అతని తల తీసివేసినారు.
2. Biblical Studies From a Muslim Perspective, p. 18.

నీ తరువాత వారి తరములలో నీ సంతతియు నా నిబంధనను గైకొనవలెను. నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా – మీలో ప్రతి మగవాడును సుంతి పొందవలెను. మీరు మీ గోప్యాంగచర్మమున సుంతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును. ఎనిమిది దినముల వయస్సు గలవాడు, అనగా నీ యింట పుట్టినవాడైనను, నీ సంతానము కాని అన్యుని యొద్ద వెండితో కొనబడినవాడైనను, మీ తరములలో ప్రతి మగవాడు మీలో సుంతి పొందవలెను. నీ యింట పుట్టినవాడును నీ వెండితో కొనబడినవాడును, తప్పక సుంతి పొందవలెను. అప్పుడు నా నిబంధన మీ శరీరమందు నిత్యనిబంధనగా ఉండును. సుంతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగచర్మమున సుంతి చేయబడదో అట్టివాడు తన జనులలో నుండి కొట్టివేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడని అబ్రాహాముతో చెప్పెను' ఆదికాండము 17:9-13

లూకా సువార్త ప్రకారం గోస్పెలులో ఇలా తెలుపబడింది: 'ఆ శిశువునకు సుంతి చేయవలసిన యెనిమిదవ దినము వచ్చినప్పుడు, గర్భమందాయన పడక మునుపు దేవదూతచేత పెట్టబడిన యేసు అను పేరు వారు ఆయనకు పెట్టిరి' లూకా సువార్త 2:21. కాబట్టి, సుంతి చేయించుకోవడమనేది యేసు మార్గం యొక్క ఒక భాగం. అయితే నేటి క్రైస్తవులలో అనేక మంది పౌలు ప్రవేశపెట్టిన నూతన విషయాలను అనుసరించి, సుంతి చేయించుకోవటం లేదు. సుంతి అనేది హృదయంలో చేసుకోవలసిన సుంతి అని అతడు యేసు అసలు ఆదేశాన్ని మార్చివేసినాడు. రోమన్లకు వ్రాసిన లేఖలో అతడు ఇలా వ్రాసినాడు: 'అయితే అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు. మరియు సుంతి హృదయ సంబంధమైనదై

ఆత్మయందు జరుగునదే గాని అక్షరము వలన కలుగునది కాదు.' రోమా 2:29. మరియు పౌలు గలతీయులకు వ్రాసిన లేఖలో ఇలా వ్రాసినాడు:'చూడుడి; మీరు సుంతి పొందిన యెడల క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను[1]' గలతీయులకు పత్రిక 5:2. ఇది పౌలు యొక్క తప్పుడు వ్యాఖ్యానం. మరోవైపు చూస్తే, యేసు హృదయంలో సుంతి చేసుకోలేదు మరియు హృదయ సుంతి గురించి యేసు ఏమీ చెప్పి ఉండలేదు; ఆయన చిరస్థాయి ప్రమాణాన్ని నెలకొల్పినాడు మరియు మర్మాంగ చర్మానికి సుంతి చేయించుకున్నాడు. కాబట్టి, యేసును అనుసరించటంలో ఒక ముఖ్యమైన విధానం సుంతి చేయించు కోవటం.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపినారు: "ఐదు విషయాలు ప్రవక్తల మార్గాన్ని నెలకొల్పుతాయి[2] – సుంతి, మర్మాంగాల మరియు చంకల వెంట్రుకలు తొలగించటం, చేతివ్రేళ్ల మరియు కాలి వ్రేళ్ల గోళ్ళు కత్తిరించడం మరియు మీసాలను కత్తిరించడం"[3]

## పంది మాంసం

యేసు పందిమాంసాన్ని తినలేదు. ఆయన మోషే (మూసా అలైహిస్సలాం) ధర్మశాసనాన్నే అనుసరించినాడు: 'పంది విడిగా నుండు రెండు డెక్కలు గలదిగాని అది నెమరువేయదు గనుక అది

1. గలతీయులకు పత్రికలోని 6:15 ను కూడా చూడండి.
2. ఇక్కడ వాడబడిన అరబీ పదం 'ఫిత్రా' – దీని అర్థం 'సహజ'
3. సహీహ్ అల్ బుఖారీ, 7వ గ్రంథం, హదీథ్ నెం. 777 మరియు సహీహ్ అల్ ముస్లిం, 1వ గ్రంథం,హదీథ్ నెం. 495.

మీకు అపవిత్రం. వాటి మాంసమును మీరు తినకూడదు; వాటి కళేబరాలను ముట్టకూడదు; అవి మీకు అపవిత్రములు'[1] లేవీయకాండము 11:7-8. యేసు జీవితంలో వచ్చిన పందుల ప్రస్తావన; మానవుడిని ఆవరించిన దుష్టాత్మలను, పిశాచాలను, దయ్యాలను ఆయన పందులలోనికి ప్రవేశించమని చేసిన ఆదేశం మాత్రమే ఉంది. అవి పందులలోనికి ప్రవేశించగానే, ఆ పందులు నీటిలోనికి పరుగెత్తికెళ్ళి, దానిలో మునిగి పోయినాయి. అయితే తమను తాను క్రైస్తవులు అని పిలుచుకునే చాలా మంది ప్రజలు పంది మాంసాన్ని తినడమే కాకుండా, పిల్లల గీతాలుగా (నర్సరీ రైమ్స్) పాడుకునేంతగా (ఉదా.. దిస్ లిటిల్ పిగ్గి వెంటు మార్కెట్...) మరియు పిల్లల పిట్టకథలుగా (ఉదా... ది త్రీ లిటిల్ పిగ్స్) దానిని ఇష్టపడుతున్నారు. పోర్కీ పిగ్ అనేది చాలా ప్రసిద్ధి చెందిన కార్టూను పాత్ర మరియు ఈ మధ్య బేబ్ అని పిలవబడే పంది గురించి పూర్తి నిడివి గల సినిమా తీయడం జరిగింది. దీని ద్వారా ఎవరైతే యేసు అనుచరులమని తమను తాము పిలుచుకుంటున్నారో, వారు నిజానికి యేసు మార్గాన్ని అనుసరించటం లేదు.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి ఇస్లామీయ ధర్మంలో పందిమాంసం మరియు దానికి సంబంధించిన అన్ని ఉత్పత్తుల నిషేధం ఖచ్చితంగా అమలు జరుగుతున్నది. ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా తెలుపుతున్నాడు:

**إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ بِهِ لِغَيْرِ اللهِ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَلَا إِثْمَ عَلَيْهِ إِنَّ اللهَ غَفُورٌ رَحِيمٌ (2:173)**

---

1. ఇంకా ద్వితీయోపదేశకాండము 14:8 కూడా చూడండి.

“వాస్తవానికి, ఆయన మీకొరకు నిషేధించినవి – చచ్చిపడి ఉన్న జంతువు, రక్తము, పంది మాంసము మరియు అల్లాహ్ కు గాక ఇతరుల పేర అర్పించినవి మాత్రమే. అయితే, గత్యంతరం లేని స్థితిలో అవిధేయత చూపని మరియు హద్దుమీరని వారిపై ఎలాంటి దోషం లేదు. నిశ్చయంగా, అల్లాహ్ అమితంగా క్షమించేవాడూ, అపార కృపాశీలుడు.”[1] ఖుర్ఆన్ 2:173

## రక్తము

రక్తం కలిగిఉన్న దేనినీ యేసు తినలేదు. అలాగే రక్తాన్ని కూడా యేసు తినలేదు. ప్రవక్త మోషేతో సృష్టికర్త ఇలా పలికినట్లు తౌరాతులో వ్రాయబడి ఉన్నది:

‘మీరు రక్తము మాత్రము తినక దానిని నీళ్లవలె నేలమీద పారబోయవలెను.’ ద్వితీయోపదేశ కాండము 12:16.

‘రక్తము కూడినదేదియు తినకూడదు, శకునములు చూడకూడదు, మంత్రయోగములు చేయకూడదు, మీ నుదుటి వెండ్రుకలను గుండ్రముగా కత్తిరింపకూడదు, నీ గడ్డపు ప్రక్కలను గొరగకూడదు, చచ్చినవారి కొరకు మీ దేహమును చీరుకొనకూడదు, పచ్చబొట్టు మీ దేహమునకు పొడుచుకొనకూడదు.’ లేవీయ కాండము 19:26

ఈ నిషేధాజ్ఞలు ఖుర్ఆన్ లోని అల్ అన్ఆమ్ అధ్యాయంలో కూడా భద్రపరచబడి ఉన్నాయి:

---

1. ఇంకా ఖుర్ఆన్ లోని అల్ మాయిదహ్ 5:3 వచనం కూడా చూడండి.

قُلْ لَا أَجِدُ فِي مَا أُوحِيَ إِلَيَّ مُحَرَّمًا عَلَى طَاعِمٍ يَطْعَمُهُ إِلَّا أَنْ يَكُونَ مَيْتَةً أَوْ دَمًا مَسْفُوحًا أَوْ لَحْمَ خِنْزِيرٍ فَإِنَّهُ رِجْسٌ أَوْ فِسْقًا أُهِلَّ لِغَيْرِ اللهِ بِهِ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَإِنَّ رَبَّكَ غَفُورٌ رَحِيمٌ(6:145)

(ఓ ముహమ్మద్) వారితో ఇలా అను: "నా వైపునకు వహీ చేయబడిన దానిలో తినేవాని కొరకు ఏదైనా తినుట నిషేధించబడినట్లుగా నేను చూడను – అయితే చచ్చిపడి ఉన్న జంతువు లేదా పారుతున్న రక్తం లేదా పంది మాంసం తప్ప - నిస్సందేహంగా అది అశుద్ధమైనది. అలాగే, అవిధేయతకు పాల్పడి, అల్లాహ్ పేరు కాకుండా ఇతరుల పేరు ఉచ్ఛరించబడినది కూడా. అయితే, గత్యంతరం లేని స్థితిలో అవిధేయత చూపని మరియు హద్దుమీరని వారిపై ఎలాంటి దోషం లేదు. నిశ్చయంగా, నీ ప్రభువు అమితంగా క్షమించేవాడూ, అపార కృపాశీలుడు." ఖుర్ఆన్ 6:145

కాబట్టి, వధించబడిన జంతువుల శరీరంలో నుండి వాటి రక్తం మొత్తం దాదాపుగా బయటకు వచ్చేటట్లు వధించే నియమనిబంధనలను, ప్రవక్తలు పంపబడిన సమాజములన్నింటికీ సృష్టికర్త నిర్దేశించినాడు - ఆయన ప్రసాదించిన శుభాలను జ్ఞాపకం చేయటానికి. దీని గురించి ఖుర్ఆన్ లో సృష్టికర్త ఇలా తెలుపుతున్నాడు:

وَلِكُلِّ أُمَّةٍ جَعَلْنَا مَنْسَكًا لِيَذْكُرُوا اسْمَ اللهِ عَلَى مَا رَزَقَهُمْ مِنْ بَهِيمَةِ الأَنْعَامِ فَإِلَهُكُمْ إِلَهٌ وَاحِدٌ فَلَهُ أَسْلِمُوا وَبَشِّرِ الْمُخْبِتِينَ (22:34)

"మరియు ప్రతి సమాజానికి మేము ధర్మఆచారాలు (ఖుర్బానీ పద్ధతి) నిర్ణయించి ఉన్నాము. మేము వారి జీవనోపాధి కొరకు ప్రసాదించిన పశువులను, వారు (వధించేటప్పుడు) అల్లాహ్ పేరును

ఉచ్చరించాలి. ఎందుకంటే మీరందరి ఆరాధ్యదైవం ఆ ఏకైక దేవుడు (అల్లాహ్)! కావున మీరు ఆయనకు మాత్రమే విధేయులై (ముస్లింలై) ఉండండి. మరియు వినయ విధేయతలు గలవారికి శుభవార్త నివ్వు!" ఖుర్ఆన్ 22:34

అల్లాహ్ పేరుతో వధించటం మరియు జంతువుల మెడలో ఉండే పెద్ద నెత్తురు నరాన్ని మాత్రమే కోయటం ద్వారా, ప్రాణం కోల్పోక ముందే, రక్తాన్ని బయటకు పంపించటానికి దాని గుండెకు వీలుకల్పించే విధంగా వధించటం మొదలైన సరైన పద్ధతిని యేసు ప్రవక్త మరియు ఆయన సహచరులు అనుసరించేవారు. అయితే, సృష్టికర్త ఆదేశించిన విధంగా జంతువులను వధించే సరైన పద్ధతికి నేటి క్రైస్తవులు అంతగా ప్రాముఖ్యతనివ్వటం లేదు.

## మద్యపానం

యేసు ప్రవక్త తనకు తానుగా సృష్టికర్తకు సమర్పించుకున్నారు. అందుకని, సంఖ్యాకాండములో ఆజ్ఞాపించినట్లుగా, ఆయన మద్యపానాల నుండి దూరంగా ఉండేవారు. 'మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను– నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము. పురుషుడేగాని స్త్రీయేగాని యెహోవాకు నాజీరగుటకు[1] ఎవరైనను మ్రొక్కుకొని తన్నుతాను ప్రత్యేకించు కొనిన యెడల <u>*వాడు ద్రాక్షారస మద్యములను మానవలెను.*</u> ద్రాక్షారసపు చిరకనైనను మద్యపు చిరకనైనను త్రాగవలదు; ఏ ద్రాక్షారసము నైనను త్రాగవలదు; పచ్చివిగాని యెండినవి గాని ద్రాక్షపండ్లను తినవలదు. అతడు ప్రత్యేకముగా నుండు దినములన్నియు పచ్చి

1. అంటే ఎవరైనా వేరవటం లేదా పరిశుద్ధమవటం.

కాయలేగాని పైతోలేగాని ద్రాక్షా వల్లిని పుట్టిన దేదియు తినవలదు.’ సంఖ్యాకాండము 6:1-4

మద్యపాన నిషేధం గురించి, ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు,

**يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّمَا الخَمْرُ وَالمَيْسِرُ وَالأَنْصَابُ وَالأَزْلَامُ رِجْسٌ مِنْ عَمَلِ الشَّيْطَانِ فَاجْتَنِبُوهُ لَعَلَّكُمْ تُفْلِحُونَ (5:90)**

“ఓ విశ్వాసులారా! నిశ్చయంగా మత్తుపదార్థాలు, జూదము, మిథ్యాదైవాల బలిపీఠాలపై బలి సమర్పించడం, బాణాలు వదిలి శకునం చూడటం - మొదలైనవన్నీ హేయమైన షైతాను చేష్టలు. వాటి నుంచి జాగ్రత్తగా ఉండండి తద్వారా మీరు సాఫల్యం పొందటానికి.”(ఖుర్ఆన్ వచన భావం యొక్క అనువాదం) 5:90

యేసు ప్రవక్త ‘నీటిని మద్యపానంగా మార్చివేసాడు’[1] అనే మహిమ మిగతా మూడు గోస్పెలులతో ఏకరీతిగా విబేధిస్తున్న యోహాను సువార్తలో మాత్రమే కనబడుతుంది. అంతకు పూర్వం తెలిపినట్లుగా, చర్చి ఆరంభకాలంలో యోహాను సువార్త మతభ్రష్ట మైనదిగా వ్యతిరేకించబడి[2], మిగిలిన మూడు గోస్పెలులు, సారాంశ వంతమైన (సైనోప్టిక్) గోస్పెలులుగా పరిగణించబడటం జరిగినది. ఎందుకంటే ఆ మూడు గోస్పెలులలో తెలుపబడినవి యేసు ప్రవక్త జీవితంతో పోలి ఉన్నాయి[3]. కాబట్టి, క్రొత్త నిబంధన పండితులు పై మహిమ యొక్క ప్రామాణికతపై తమ సందేహాన్ని వ్యక్తపరచినారు.

---

1. యోహాను సువార్త 2:1-11
2. The Five Gospels, p. 20.
3. The New Encyclopaedia Britannica, vol. 5, p. 379.

## పరిశుభ్రం చేసుకోవటం

తౌరాతులో తెలిపిన బోధనల ప్రకారం, ప్రార్థించటానికి ముందు ఆనవాతీగా యేసు ప్రవక్త తన అవయవాలను నీటితో శుభ్రపరచుకునేవారు. ప్రవక్త మోషే మరియు ప్రవక్త ఆరోను కూడా అలాగే శుభ్రపరచుకునే వారని నిర్గమకాండములో ఇలా తెలుపబడింది: 'మరియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు ప్రత్యక్షపు గుడారమునకును బలిపీఠమునకును మధ్య గంగాళమును ఉంచి ప్రక్షాళణ కొరకు దానిలో నీళ్లు పోసెను. దాని యొద్ద మోషెయు అహరోనును అతని కుమారులును తమ చేతులును కాళ్లును కడుగుకొనిరి. వారు ప్రత్యక్షపు గుడారము లోనికి వెళ్లునపుడున బలిపీఠమునకు సమీపించు నప్పడును కడుగుకొనిరి.' నిర్గమకాండము 40:30-31

ప్రార్థించటానికి ముందు తమ శరీరావయవాలను పరిశుభ్రపరచు కోవటం గురించి ఖుర్ఆన్ లో కూడా ఇలా తెలుపబడింది.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا قُمْتُمْ إِلَى الصَّلَاةِ فَاغْسِلُوا وُجُوهَكُمْ وَأَيْدِيَكُمْ إِلَى الْمَرَافِقِ وَامْسَحُوا بِرُءُوسِكُمْ وَأَرْجُلَكُمْ إِلَى الْكَعْبَيْنِ وَإِنْ كُنْتُمْ جُنُبًا فَاطَّهَّرُوا وَإِنْ كُنْتُمْ مَرْضَى أَوْ عَلَى سَفَرٍ أَوْ جَاءَ أَحَدٌ مِنْكُمْ مِنَ الْغَائِطِ أَوْ لَامَسْتُمُ النِّسَاءَ فَلَمْ تَجِدُوا مَاءً فَتَيَمَّمُوا صَعِيدًا طَيِّبًا فَامْسَحُوا بِوُجُوهِكُمْ وَأَيْدِيكُمْ مِنْهُ مَا يُرِيدُ اللَّهُ لِيَجْعَلَ عَلَيْكُمْ مِنْ حَرَجٍ وَلَكِنْ يُرِيدُ لِيُطَهِّرَكُمْ وَلِيُتِمَّ نِعْمَتَهُ عَلَيْكُمْ لَعَلَّكُمْ تَشْكُرُونَ(5:6)

"ఓ విశ్వాసులారా! మీరు 'సలాహ్' (నమాజు) ఆచరించుట కొరకు లేచినట్లయితే, మీ ముఖాలనూ మరియు మీ చేతులను మోచేతుల వరకూ కడుక్కోండి. (తడిచేతులతో) మీ తలలను తుడుచుకోండి మరియు మీ కాళ్ళను చీలమండల వరకు కడుక్కోండి. ఒకవేళ

మీరు లైంగికంగా అశుద్ధావస్థకు లోనై ఉంటే, (తల స్నానం చేసి) పరిశుద్ధతను పొందండి. ఒకవేళ మీరు వ్యాధిగ్రస్తులై ఉన్నా లేక ప్రయాణంలో ఉన్నా లేక మీలో ఎవరైనా మలమూత్రవిసర్జన చేసి వచ్చినా లేక మీరు మీస్త్రీలతో సంభోగం జరిపి ఉన్నా – మరి మీకు నీళ్ళు లభించనట్లయితే, పరిశుభ్రమైన మట్టితో తయమ్మము చేసుకోండి. అంటే (మట్టిపై చేతులు తట్టి) దానితో మీ ముఖాలను, చేతులను తుడుచుకోండి. అల్లాహ్ మిమ్మల్ని కష్టపెట్టదలుచు కోలేదు. కానీ, మిమ్మల్ని పరుశుద్ధపరచాలనీ మరియు మీపై తన అనుగ్రహాన్నీ పూర్తి చేయాలనీ అభిలషిస్తున్నాడు – తద్వారా మీరు కృతజ్ఞులై ఉంటారని." ఖుర్ఆన్ 5:6

## సజ్దా చేయటం (సాష్టాంగ పడటం)

ప్రార్థనలో యేసు ప్రవక్త సజ్దా చేసినట్లు (సాష్టాంగపడినట్లు) గోస్పెలులో ఇలా పేర్కొనబడినది. తన సహచరులతో యేసు ప్రవక్త గెత్సేమనే అనే ప్రాంతం వద్దకు వెళ్ళినప్పుడు ఈ సంఘటన జరిగినదని దీని గ్రంథకర్త వివరించినాడు.: 'కొంత దూరము వెళ్లి, సాగిలపడి – నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగి పోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానివ్వమని ప్రార్థించెను.' మత్తయి సువార్త 26:39

నేటి క్రైస్తవులు మోకాళ్లపై మోకరిల్లి, చేతులు కట్టుకోవడం వంటి భంగిమ, ప్రార్థనలో యేసు ప్రవక్త పాటించిన భంగమ కాదు. యేసు ప్రవక్త ప్రార్థనలో చేస్తుండిన సజ్దా (సాష్టాంగం) పద్ధతి, ఆయన స్వంతంగా తయారుచేసుకున్న పద్ధతి కాదు. అది ఆయన కంటే పూర్వం వచ్చిన ప్రవక్తలు పాటించిన పద్ధతి. పాతనిబంధన ఆదికాండము 17:3లో ప్రవక్త అబ్రాహాం తన ముఖాన్ని నేలకు ఆన్చి (సజ్దాలో వలే) ప్రార్థించినట్లు తెలుపబడింది; అలాగే సంఖ్యాకాండము

16:22 & 20:6 వచనాలలో మోషే మరియు ఆరోను ఇరువురూ తమ ముఖాలను నేలకు ఆన్చి (సజ్దాలో వలే) ప్రార్థించినట్లు తెలుపబడింది; యెహోషువా 5:14&7:6 వచనాలలో యెహోషువా తన ముఖాన్ని నేలకు ఆన్చి, (సజ్దాలో వలే) ప్రార్థించినట్లు తెలుపబడింది; 1రాజులు 18:42 వచనంలో ఎలీజా నేలపై వంగి, తన ముఖాన్ని తమ మోకాళ్ళ మధ్య పెట్టినాడని వ్రాయబడి ఉన్నది. ఇది ప్రవక్తల పద్ధతి. వారిని సృష్టికర్త తన దివ్య వాక్కులను ప్రపంచానికి తెలియజేయటానికి ఎంచుకున్నాడు; మరియు మోక్షం పొందటానికి యేసు ప్రవక్తను అనుసరిస్తున్నామని దావా చేసే వారు కూడా అనుసరించివలసిన పద్ధతి ఇదే. ఈ పద్ధతినే యేసు ప్రవక్త గోస్పెలులో బోధించినారు.

ఖుర్ఆన్ 76:25-26 వచనాలలో, తనకు చేసే ఆరాధనలో సజ్దా (సాష్టాంగపడాలని) చేయాలని విశ్వాసుల కొరకు క్రింద ఉదహరించబడిన సృష్టికర్త యొక్క ఆదేశం ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక ఆదేశాలు ఖుర్ఆన్ లో ఉన్నాయి.

وَاذْكُرِ اسْمَ رَبِّكَ بُكْرَةً وَأَصِيلًا(25)وَمِنَ اللَّيْلِ فَاسْجُدْ لَهُ وَسَبِّحْهُ لَيْلًا طَوِيلًا(26)

“మరియు నీ ప్రభువు నామాన్ని ఉదయం మరియు సాయంత్రం స్మరిస్తూ ఉండు. మరియు రాత్రివేళ ఆయన సన్నిధిలో సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉండు మరియు రాత్రివేళ సుదీర్ఘకాలం, ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు.” ఖుర్ఆన్ 76: 25-26

## మేలి ముసుగు, బురఖా, పరదా

అంతకు పూర్వం వచ్చిన ప్రవక్తల సంప్రదాయాన్ని అనుసరించి, యేసు చుట్టూ ఉండిన మహిళలు కూడా తమకు

తాముగా పరదా ధరించేవారు. వారి దుస్తులు వదులుగా ఉండేవి, అవి తమ శరీరాన్ని పూర్తిగా కప్పి వేసేవి మరియు తమ తలవెండ్రుకలు కనబడకుండా, తమ తలపై ముసుగు వేసుకునే వారు. దీని గురించి ఆదికాండములో ఇలా తెలుపబడింది: 'రిబ్కా కన్నులెత్తి ఇస్సాకును చూచి ఒంటె మీద నుండి దిగి – మనల నెదుర్కొనుటకు పొలములో నడుచుచున్న ఆ మనుష్యుడెవరని దాసుని నడుగగా అతడు – ఇతడు నా యజమానుడని చెప్పెను. గనుక ఆమె ముసుకు వేసికొనెను.' ఆదికాండము 24:64-65

ఇంకా పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో ఇలా వ్రాసినాడు: 'ఏ స్త్రీ తల మీద ముసుకు వేసికొనక ప్రార్థన చేయునో లేక ప్రవచించునో, ఆ స్త్రీ తన తలను అవమానపరచును; ఏలయనగా అది ఆమెకు క్షౌరము చేయబడినట్టుగానే యుండును. స్త్రీ ముసుకు వేసికొనని యెడల ఆమె తల వెండ్రుకలు కత్తిరించు కొనవలెను. కత్తిరించుకొనుటయైనను క్షౌరము చేయించుకొనుట యైనను స్త్రీ కవమానమైతే ఆమె ముసుకు వేసికొనవలెను. పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు గనుక తల మీద ముసుకు వేసికొనకూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది. ఏలయనగా స్త్రీ పురుషుని నుండి కలిగెనే గాని పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు. మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు.' 1కొరి 11:5-6. అలా పూర్తిగా ముసుగు వేసుకోవడం ఆ కాలపు సంప్రదాయమై ఉంటుందని కొందరు వాదించవచ్చు. కానీ, అసలు విషయం అది కాదు. ఆయా ప్రాంతాలను శాసించిన రోమను మరియు గ్రీకు సంస్కృతులలో ఆనాడు ప్రసిద్ధి చెందిన దుస్తులు – అతి కురచగా, పొట్టిగా మరియు చేతులు, కాళ్ళు మరియు ఛాతీని ప్రదర్శించే విధంగా ఉండేవి. కేవలం ఫలస్తీనా ప్రాంతంలోని ప్రజలు మాత్రమే బనీ

ఇస్రాయీలుల సంప్రదాయాన్ని అనుసరిస్తూ, హుందాగా, నమ్రతగా తమను తాము పూర్తిగా కప్పుకునేవారు.

రబ్బీ డా. మెనాఛేమ్ మ. బ్రేయర్ (యెషివా విశ్వ విద్యాలయంలో బైబిలు సాహిత్య ఆచార్యుడు) అభిప్రాయం ప్రకారం, బనీ ఇస్రాయీలుల మహిళలు ఏదైనా పని మీద బయట ప్రజలలోనికి వెళ్ళినపుడు, తమ తలపై కప్పుకోవడం ఆనవాయితీగా ఉండేది. కొన్ని సందర్భాలలోనైతే ముఖాన్ని కూడా పూర్తిగా కప్పుకుని, దారి చూడటానికి ఒకే ఒక కంటి రంధ్రాన్ని వదిలేవారు[1]. ఆయన ఇంకా ఇలా పలికినాడు "టన్నైటిక్ కాలంలో, బనీ ఇస్రాయీలు మహిళ తన తలను కప్పుకోకుండా ఉండటాన్ని ఆమె మానమర్యాదలకు అగౌరవమైనది గా భావించేవారు. ఒకవేళ ఆవిడ తన తలను కప్పుకోనట్లయితే, ఆ నేరానికి గాను దాదాపు 400 జుజిముల జరిమానా విధించబడేది[2]."

తొలికాలపు ప్రసిద్ధ క్రైస్తవ ధర్మవేత్త సెయింట్ టెర్టుల్లియన్ (మరణం క్రీ.శ. 220), తన ప్రఖ్యాత గ్రంథములో ఇలా వ్రాసినాడు "నవయువతులారా! వీధులలోనికి వచ్చినప్పుడు మీ ముసుగులను ధరించండి. చర్చీలకు వచ్చినప్పుడు మీ ముసుగులను ధరించండి. అపరిచయస్థుల మధ్య ఉన్నప్పుడు మీ ముసుగులను ధరించండి. మీ సోదరుల మధ్య ఉన్నప్పుడు కూడా మీ ముసుగులను ధరించండి ..... ". కేథలిక్కు చర్చీ యొక్క కానన్ న్యాయచట్టాలలో ఈనాటి వరకు కూడా, చర్చీలలో మహిళలు తమ తలను కప్పుకోవాలనే ఒక చట్టం ఉన్నది[3]. నేటికీ అమీష్ మరియు మెనొమైట్సు వంటి క్రైస్తవ వర్గాలు తమ మహిళలను పరదాలోనే ఉంచుతున్నారు.

---

1. The Jewish Woman in Rabbinic Literature, p. 239.
2. Ibid., p. 139.
3. Clara M. Henning, "Canon Law and the Battle of the Sexex," in Religion and Sexism, p. 272.

విశ్వసించిన మహిళలు తమ అందాలను కప్పుకోవాలని మరియు తమ తలపై మరియు తమ ఛాతీలపై ముసుగు ధరించాలని ఖుర్ఆన్ లోని సూరహ్ అన్నూర్ లో అల్లాహ్ ఇలా ఆదేశించినాడు:

**وَقُلْ لِلْمُؤْمِنَاتِ يَغْضُضْنَ مِنْ أَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوجَهُنَّ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا مَا ظَهَرَ مِنْهَا وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلَى جُيُوبِهِنَّ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا لِبُعُولَتِهِنَّ أَوْ آبَائِهِنَّ أَوْ آبَاءِ بُعُولَتِهِنَّ أَوْ أَبْنَائِهِنَّ أَوْ أَبْنَاءِ بُعُولَتِهِنَّ أَوْ إِخْوَانِهِنَّ أَوْ بَنِي إِخْوَانِهِنَّ أَوْ بَنِي أَخَوَاتِهِنَّ أَوْ نِسَائِهِنَّ أَوْ مَا مَلَكَتْ أَيْمَانُهُنَّ أَوِ التَّابِعِينَ غَيْرِ أُولِي الْإِرْبَةِ مِنَ الرِّجَالِ أَوِ الطِّفْلِ الَّذِينَ لَمْ يَظْهَرُوا عَلَى عَوْرَاتِ النِّسَاءِ وَلَا يَضْرِبْنَ بِأَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِينَ مِنْ زِينَتِهِنَّ وَتُوبُوا إِلَى اللهِ جَمِيعًا أَيُّهَا الْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ**

**(24:31)**

“మరియు విశ్వసించిన స్త్రీలతో కూడా వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. మరియు వారి అలంకరణను ప్రదర్శించవద్దని చెప్పు – (దానంతట అదే) ప్రదర్శనమయ్యేది తప్ప. వారిని, తమ తలమీది దుప్పటిని రొమ్ముల వరకు కప్పుకోమని చెప్పు. వారు తమ అలంకారాన్ని తమ భర్తలకు, తమ తండ్రులకు, తమ భర్తల తండ్రులకు, తమ కుమారులకు, తమ భర్తల కుమారులకు, తమ సోదరులకు, తమ సోదరీమణుల కుమారులకు, తమ (తోటి) స్త్రీలకు, తమ బానిస స్త్రీలకు, లేక కామ ఇచ్ఛలేని మగ సేవకులకు, లేక స్త్రీల గుప్త అంగాలను గురించి తెలియని బాలురకు తప్ప, ఇతరుల ముందు ప్రదర్శించకూడదని మరియు కనబడకుండా ఉన్న తమ అలంకారం తెలియబడేటట్లుగా, వారు తమ పాదాలను నేలపై కొడుతూ నడవకూడదని చెప్పు. మరియు ఓ విశ్వాసులారా!

మీరందరూ కలసి అల్లాహ్ ను క్షమాపణకై వేడుకుంటే, మీరు సాఫల్యం పొందవచ్చు! " ఖుర్ఆన్ 24:31

సూరహ్ అల్ అహ్ జాబ్ 33:59 ఆయతులో ముసుగు ఎందుకు ధరించాలనే ప్రశ్నకు జవాబు ఇవ్వబడినది – మేలిముసుగు విశ్వసించిన మహిళలకు సమాజంలో గౌరవమైన గుర్తింపు నిస్తుందని మరియు సామాజిక హాని, అపాయం, మోసముల నుండి అది వారిని కాపాడుతుందని ఆ ఆయతులో అల్లాహ్ తెలిపినాడు.

## సలాం - అభివాదం

యేసు తన సహచరులను 'మీపై శాంతి కురుయుగాక' అని సలాం చేసెను. యోహాను రచించిన గోస్పెలులో శిలువ వేయబడినాడని ఊహించిన తరువాత యేసు గురించి ఇలా వ్రాసినాడు: 'యేసు వచ్చి మధ్యను నిలిచి – మీకు సమాధానము (శాంతి) కలుగును గాక అని వారితో చెప్పెను. ఆయన ఆలాగు చెప్పి వారికి తన చేతులను ప్రక్కను చూపగా శిష్యులు ప్రభువును చూచి సంతోషించిరి. అప్పుడు యేసు – మరల మీకు సమాధానము (శాంతి) కలుగును గాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను.' యోహాను 20:19. ఈ సలాం పద్ధతి పాతనిబంధనలో తెలిపినట్లుగా ప్రవక్తల పద్ధతిని అనుసరించి ఉన్నది. ఉదారహణకు మొదటి సమాయేలు గ్రంథంలో నబాల్ వద్దకు పంపిన తన దూతలకు ప్రవక్త దావీదు ఇలా ఆజ్ఞాపించినారు: 'నాబాలు గొఱ్ఱెల బొచ్చు కత్తెర వేయించు చున్నాడని అరణ్యమందున్న దావీదు విని, తన పనివారిలో పదిమందిని పిలిచి వారితో ఇట్లనెను – మీరు కర్మెలునకు నాబాలు నొద్దకు పోయి, నా పేరు చెప్పి కుశల ప్రశ్నలడిగి, ఆ భాగ్యవంతునితో

– నీకును నీ యింటికిని నీకు కలిగిన అంతటికిని క్షేమమవును గాక! అని పలికి యీ వర్తమానము తెలియజెప్పవలెను.’ 1సమూయేలు 25:6. ఇంటిలోనికి ప్రవేశించేవారు, ఆ ఇంట్లోని వారి కొరకు శాంతిని కోరుకుంటూ, సలాం చేయాలని ఖుర్ఆన్ ఆజ్ఞాపిస్తున్నది[1]. ఇంకా స్వర్గంలో ప్రవేశించేవారికి కూడా దైవదూతల అలాంటి సలాం అభివాదంతోనే స్వాగతం పలుకబడును[2].

విశ్వాసులు పరస్పరం సలాం చేసుకోవాలని ఖుర్ఆన్ లోని అల్లాహ్ ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు:

**وَإِذَا جَاءَكَ الَّذِينَ يُؤْمِنُونَ بِآيَاتِنَا فَقُلْ سَلَامٌ عَلَيْكُمْ كَتَبَ رَبُّكُمْ عَلَى نَفْسِهِ الرَّحْمَةَ أَنَّهُ مَنْ عَمِلَ مِنْكُمْ سُوءًا بِجَهَالَةٍ ثُمَّ تَابَ مِنْ بَعْدِهِ وَأَصْلَحَ فَأَنَّهُ غَفُورٌ رَحِيمٌ (6:54)**

మరియు (ఓ ముహమ్మద్) ఎవరైతే మా ఆయతులను విశ్వసిస్తారో, వారు నీ వద్దకు వచ్చినపుడు, వారితో ఇలా పలుకు “సలామున్ అలైకుమ్ (మీపై శాంతి కురుయుగాక). మీ ప్రభువు, కారుణ్యాన్ని తనపై (తప్పనిసరి విధిగా) లిఖించేసుకున్నాడు, ఆకారణంగా మీలో ఎవరైతే అజ్ఞానం వలన పాపపు పనికి పాల్బడి, దాని తరువాత పశ్చాత్తాప పడి, తనను తాను సరిదిద్దుకుంటాడో (అలాంటి వారు గ్రహించాలి) - ఆయన అమితంగా క్షమించేవాడూ మరియు అపార కృపాశీలుడూను (అని).” ఖుర్ఆన్ 6:54

ముస్లింలు ఎప్పుడు కలుసుకున్నా, పరస్పరం ఈ సలాం పద్ధతిని అనుసరించే అభివాదం చేసుకుంటారు.

---

1. ఖుర్ఆన్ లోని అన్నూర్ అధ్యాయం 24:27వ వచనం
2 . ఖుర్ఆన్ లోని అల్ అరాఫ్ అధ్యాయం 7:46

## విధిదానం

‘The Tithe - ది తిథ్ (పదవ భాగం)’ అని ప్రసిద్ధి చెందిన విధిదాన వ్యవస్థను యేసు ధృవీకరించియున్నారు. దీనిలో సాంవత్సరిక పంట రాబడి నుండి సృష్టికర్తకు సంతోషపూర్వకంగా నిర్ణీత భాగం సమర్పించ వలసి ఉంటుంది. దీని గురించి ద్వితీయోపదేశకాండములో ఇలా వ్రాయబడి ఉన్నది: ‘ప్రతి సంవత్సరమున నీ విత్తనముల పంటలో దశమ భాగమును అవశ్యముగా వేరుపరచవలెను’ ద్వితీయోపదేశకాండము 14:22

ఖుర్ఆన్ లోని సూరహ్ అల్ అన్ఆమ్ అనే అధ్యాయంలో మొదటి పంట నుండే విధిదానం చెల్లించవలసినదిగా విశ్వాసులకు అల్లాహ్ జ్ఞాపకం చేస్తున్నాడు.

**وَهُوَ الَّذِي أَنْشَأَ جَنَّاتٍ مَعْرُوشَاتٍ وَغَيْرَ مَعْرُوشَاتٍ وَالنَّخْلَ وَالزَّرْعَ مُخْتَلِفًا أُكُلُهُ وَالزَّيْتُونَ وَالرُّمَّانَ مُتَشَابِهًا وَغَيْرَ مُتَشَابِهٍ كُلُوا مِنْ ثَمَرِهِ إِذَا أَثْمَرَ وَآتُوا حَقَّهُ يَوْمَ حَصَادِهِ وَلَا تُسْرِفُوا إِنَّهُ لَا يُحِبُّ الْمُسْرِفِينَ (6:141)**

ఆధారాలపై ప్రాకుతూ ఎదిగే వనాలనూ మరియు ఏ ఆధారమూ లేకుండా ఎదిగే వనాలనూ, అలాగే ఖర్జూరమూ మరియు వివిధ రకాల ఫలాలనిచ్చే పంటనూ, జైతూన్ (ఆలివ్) మరియు దానిమ్మ వనాలనూ, ఒకదానినొకటి పోలియుండే మరియు ఏ మాత్రమూ పోలిక లేని ఫలాలను ఇచ్చే వనాలనూ పుట్టించిన వాడు - ఆయనే. అవి ఫలాలనిచ్చినపుడు, వాటి ఫలాలను తినండి.

మరియు పంట కోసే దినమున దాని హక్కు[1] (జకాత్-విధిదానం) చెల్లించి వేయండి. మరియు దుబారాకు పాల్పడకండి. నిశ్చయంగా ఆయన (అల్లాహ్) దుబారా చేసేవారిని ఇష్టపడడు. ఖుర్ఆన్ 6:141

విధిదాన వ్యవస్థ (జకాత్ విధానం) రొక్కం విషయంలో మరియు ఖరీదైన బంగారం, వెండి, కంచు వంటి లోహాల విషయంలోనూ, వ్యవసాయ ఉత్పత్తులు మరియు పశుసంపదల విషయంలోనూ వేర్వేరు శాతాలలో కట్టుదిట్టంగా స్థాపించబడినది. అంతే ఖుర్ఆన్ లోని సూరహ్ అత్ తౌబహ్ 9:60 ఆయతులో ఎవరెవరు ఈ విధిదానాన్ని స్వీకరించటానికి అర్హులో కూడా వివరంగా నిర్వచించబడినది. ముఖ్యంగా ఇది వేర్వేరు తరగతుల బీదవారిలో పంచిబెట్టబడుతుంది. అంతేగాని మతాధిపతుల, ధర్మవేత్తల సుఖసంతోషాల మరియు సౌకర్యాల కొరకు కాదు.

## ఉపవాసం

గోస్పెలు ప్రకారం యేసు నలుబది దినాలు ఉపవాసం పాటించినారు: 'నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా, ... '[2] మత్తయి 4:2 ఇది కూడా అంతకు పూర్వం వచ్చిన ప్రవక్తల పద్ధతిని అనుసరించే ఉన్నది. నిర్గమకాండములో మోషే కూడా ఉపవాసం పాటించినట్లు తెలుపబడింది: 'అతడు నలుబది రేయింబగళ్లు యెహోవాతో కూడ అక్కడ నుండెను. అతడు భోజనము చేయలేదు నీళ్లు త్రాగలేదు;

1. ఒకవేళ పంట సహజ నీటి వనరులపై ఆధారపడి పండితే 1/10 వ వంతు మరియు ఒకవేళ పంట సహజ నీటి వనరులపై ఆధారపడకుండా అంటే మోటారు పంపు వంటి కృత్రిమ నీటి వసతులపై ఆధారపడి పండితే 1/20 వ వంతు.
2. ఇంకా మత్తయి 6:16 మరియు 17:21 కూడా చూడండి.

అంతలో ఆయన ఆ నిబంధన వాక్యములను అనగా పది ఆజ్ఞలను ఆ పలకల మీద వ్రాసెను.’ నిర్గమకాండము 34:28

ఖుర్ఆన్ లోని సూరహ్ అల్ బఖరహ్ లో విశ్వాసులు తప్పకుండా ఉపవాసం పాటించవలెనని ఇలా ఆదేశించబడినది:

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ

**(2:183)**

“ఓ విశ్వాసులారా! మీ పై ఉపవాసములు విధిగావించబడినవి – ఏవిధంగానైతే మీకన్నా ముందు వారిపై విధిగావించబడినవో – తద్వారా మీరు భయభక్తులు కలిగినవారు అవుతారని.” 2:183

ఉపవాసం పాటించడం ద్వారా దైవభక్తి పెంపొందించుకోవచ్చని తెలుపుతూ, ఉపవాసం యొక్క అసలు ఉద్దేశ్యం కూడా స్పష్టంగా ఇక్కడ నిర్వచించబడినది. ఎవరు అసలు ఉపవాసం పాటిస్తున్నారో, ఎవరు పాటించడం లేదో - సృష్టికర్త మాత్రమే బాగా ఎరుగును. కాబట్టి, ఎవరైతే ఉపవాసం పాటిస్తున్నారో, వారు అల్లాహ్ తమను గమనిస్తున్నాడనే తలంపుతో ఆహార పానీయాలు సేవించడం నుండి ఆగిపోతారు. క్రమం తప్పని ఉపవాసాలు ఆ తలంపును అధికం చేస్తాయి. ఫలితంగా, ధర్మబద్ధత వైపు ఎక్కువగా మొగ్గేటట్లు మార్గదర్శకత్వం వహించబడతారు.

విశ్వాసులు రమదాన్ మాసంలో (అరబీ క్యాలెండరులోని 9వ నెలలో) ప్రాత:కాలం నుండి సూర్యాస్తమయం వరకు నెల మొత్తం ఉపవాసం తప్పనిసరిగా పాటించవలసి ఉంటుంది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించినారు:

“రమదాన్ మాసంలో కాకుండా పాటించే ఉపవాసాలలో అత్యుత్తమమైన ఉపవాసం నా సోదరుడు ప్రవక్త దావూద్ అలైహిస్సలాం పాటించిన రోజు విడిచి రోజు ఉండిన ఉపవాసం.”[1]

## వడ్డీ

ధర్మశాసనాన్ని గౌరవిస్తూ, ప్రవక్త యేసు కూడా వడ్డీకి ఇవ్వడాన్ని మరియు వడ్డీ పుచ్చుకోవడాన్ని వ్యతిరేకించినారు. ఎందుకంటే తౌరాతు ప్రత్యేకంగా వడ్డీని నిషేధించినది. దీని గురించి తౌరాతులో ఇలా ఉన్నది: ‘నీవు వెండినేగాని ఆహారద్రవ్యమునేగాని, వడ్డికి వేయబడు దేనిని[2] నీ సహోదరులకు వడ్డికియ్యకూడదు.[3]’ ద్వితీయోపదేశకాండము 23:19.

అలాగే ఖుర్ఆన్ లో కూడా వడ్డీ ఇలా నిషేధించబడినది:

**يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَذَرُوا مَا بَقِيَ مِنَ الرِّبَا إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ (2:278)**

“ఓ విశ్వాసులారా! అల్లాహ్ కు భయపడండి మరియు రావలసి యున్న వడ్డీని వదిలి వేయండి - మీరు నిజంగానే విశ్వాసులై నట్లయితే!” ఖుర్ఆన్ 2:278

---

1. సహీహ్ బుఖారీ 3వ గ్రంథం, హదీథ్ నెం. 200 మరియు సహీహ్ ముస్లిం 2వ గ్రంథం, హదీథ్ నెం. 2595.

2. ఆహార పదార్థములు లేక ఇతర వస్తువులు

3. కానీ, దీని తరువాతి వచనంలో యూదేతరులకు వడ్డీ నివ్వటాన్ని యూదులు ఇలా ధర్మసమ్మతం చేసుకున్నారు: “అన్యునికి వడ్డికి బదులు ఇయ్యవచ్చును గాని నీవు స్వాధీన పరచుకొనునట్లు చేరబోవుచున్న దేశములో నీ దేవుడైన యెహోవా నీవు చేయు ప్రయత్నములన్నిటి విషయములోను నిన్ను ఆశీర్వదించునట్లు నీ సహోదరులకు వడ్డికి బదులు ఇవ్వకూడదు.” ద్వితీయోపదేశ కాండము 23:20

ఈ దివ్యాజ్ఞలను పూర్తి చేయటానికి, ముస్లింలు వడ్డీలకు అతీతమైన 'ఇస్లామీయ బ్యాంకింగ్' అనే పేరుతో ప్రసిద్ధి చెందిన మరొక సమాంతర బ్యాంకింగ్ వ్యవస్థను తయారు చేసుకున్నారు.

## బహుభార్యాత్వం

ప్రవక్త యేసు బహుభార్యాత్వాన్ని వ్యతిరేకించేవారని నిరూపించే సాక్ష్యాధారాలేమీ లేవు. ఒకవేళ ఆయన అలా చేసి ఉంటే, తన కంటే పూర్వం వచ్చిన ప్రవక్తల విధానాన్ని ఆయన ఖండించిన వారయేవారు. ప్రవక్తల బహుభార్యాత్వం గురించిన అనేక వృత్తాంతాలు తౌరాతులో నమోదు చేయబడి ఉన్నాయి. ఆదికాండం ప్రకారం, ప్రవక్త అబ్రహాంకు ఇద్దరు భార్యలుండేవారు: 'కాబట్టి అబ్రాము కనాను దేశములో పదియేండ్లు కాపురమున్న తరువాత అబ్రాము భార్యయైన శారయి తన దానియైన హాగరను ఐగుప్తీయురాలిని తీసికొని తన పెనిమిటియైన అబ్రామునకు భార్యగా ఉండునట్లు అతనికిచ్చెను.' ఆదికాండము 16:3. అలాగే మొదటి సమూయేలు గ్రంథం ప్రకారం ప్రవక్త దావీదుకు కూడా: 'దావీదు గాతులో ఆకీషునొద్ద చేరగా అతడును అతని వారందరును తమ తమ కుటుంబముల సమేతముగా కాపురముండిరి. యెజ్రెయేలీయు రాలగు అహీనోయము, నాబాలు భార్యయైయుండిన కర్మెలీయు రాలగు అబీగయీలు అను అతని యిద్దరు భార్యలు దావీదుతో కూడా ఉండిరి.' 1 సమూయేలు 27:3. అలాగే మొదటి రాజుల గ్రంథంలో ప్రవక్త సొలొమాను గురించి ఇలా ఉంది: 'అతనికి ఏడువందల మంది రాజకుమార్తెలైన భార్యలును మూడువందల మంది ఉపపత్నులను కలిగియుండిరి' 1 రాజులు 11:3. సొలోమాను కుమారుడైన రెహబాము కూడా అనేక మంది భార్యలు ఉండేవారనే విషయం రెండవ కొరి గ్రంథంలో ఇలా తెలుపబడింది:

'రెహబాము పదునెనిమిది మంది భార్యలను పెండ్లి చేసికొని ఆరువదిమంది ఉపపత్నులను తెచ్చుకొని యిరువది యెనిమిది మంది కుమారులను ఆరువదిమంది కుమార్తెలను కనెను' 2దినవృత్తాంతములు 11:21. వాస్తవానికి బహుభార్యత్వ సందర్భంలో వారసత్వ ఆస్తుపాస్తులు విభజించటానికి పాటించ వలసిన పద్ధతిని కూడా తౌరాతు గ్రంథం ఇలా తెలియజేసింది: 'ప్రేమింపబడునదొకతెయు ద్వేషింపబడునదొకతెయు ఇద్దరు భార్యలు ఒక పురుషునికి కలిగియుండి, ప్రేమింపబడినదియు ద్వేషింపబడినదియు వాని వలన బిడ్డలు కని, జ్యేష్ఠకుమారుడు ద్వేషింపబడినదాని కొడుకైన యెడల, తండ్రి తనకు కలిగినదానిని తన కుమారులకు స్వాస్థ్యముగా ఇచ్చునాడు ద్వేషింపబడినదాని కుమారుడైన జ్యేష్ఠునికి మారుగా ప్రేమింపబడిన దాని కుమారుని జ్యేష్ఠునిగా చేయకూడదు.' ద్వితీయోపదేశ కాండము 21:15-16. లేవీయ కాండములో ఇలా తెలుపబడి నట్లుగా, బహుభార్యత్వానికి విధించిన ఒకే ఒక షరతు ఏమిటంటే, భార్య స్వంత సోదరిని ఆవిడకు సవతిగా చేయకూడదు. 'నీ భార్య బ్రదికి యుండగా ఆమెను పీడించుటకు ఆమె సహోదరి మానాచ్ఛాదనమును తీయుటకు ఈమెను ఆమెతో పెండ్లిచేసి కొనకూడదు.' లేవీయ కాండము 18:18. ప్రవక్త యాకోబునకు నలుగురు భార్యలు ఉండే వారని యూదుల తల్ముద్ ధర్మశాస్త్రం తెలుపుతున్నది[1].

'ఏక పత్నీవ్రతుడిగానే జీవించాలనీ లేదా బహుభార్యాత్వం నిషేధించబడినదనే స్పష్టమైన ఆదేశాలేవీ క్రొత్త నిబంధనలో ఎక్కడా కనబడవు.[2]' అని ఫాదర్ యోగెనె హిల్మాన్ అభిప్రాయపడినారు. ఆయన అంతటితో ఆగక చట్టబద్ధంగా ఒకే భార్యను కలిగిఉండి, అనేక

1. Women in Judaism, p. 148.
2. Polygamy Reconsidered, p. 140.

ఉంపుడుగత్తెలతో మరియు వేశ్యలతో సంబంధాలు కలిగి ఉండటాన్ని ప్రోత్సహించిన గ్రీకు – రోమన్ సంస్కృతిని అనుసరిస్తూ, రోములోని చర్చి బహుభార్యాత్వాన్ని నిషేధించినదనే వాస్తవాన్ని నొక్కి చెప్పినారు[1].

బహుభార్యాత్వాన్ని ఇస్లాం ధర్మం ఏకకాలంలో నలుగురి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండటాన్ని నిషేధించినది. అంతేకాక భార్యలలో ఎవరో ఒకరి వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ, ఇతర భార్యలను నిర్లక్ష్యం చెయ్యకుండా, వారి మధ్య న్యాయమైన సమతుల్యాన్ని పాటించవలెననే కఠిన షరతు బహుభార్యాత్వానికి విధించినది. ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా ప్రకటించినాడు:

**وَإِنْ خِفْتُمْ أَلَّا تُقْسِطُوا فِي الْيَتَامَى فَانْكِحُوا مَا طَابَ لَكُمْ مِنَ النِّسَاءِ مَثْنَى وَثُلَاثَ وَرُبَاعَ فَإِنْ خِفْتُمْ أَلَّا تَعْدِلُوا فَوَاحِدَةً أَوْ مَا مَلَكَتْ أَيْمَانُكُمْ ذَلِكَ أَدْنَى أَلَّا تَعُولُوا (4:3)**

“... ఇతర స్త్రీలలో నుండి మీకు తగిన ఇద్దరిని, ముగ్గురిని లేదా నలుగురిని వివాహమాడండి. కానీ, ఒకవేళ మీరు వారితో న్యాయంగా వ్యవహరించలేమని భయపడితే, ఒక్కరినే వివాహ మాడండి లేదా మీ ఆధీనంలోని బానిస స్త్రీలతో గడపండి. అన్యాయానికి పాల్పడకుండా ఉండటానికి ఇదే మీకు మంచిది.” ఖుర్ఆన్ 4:3

1. Ibid., p. 17.

# ముగింపు

సృష్టికర్త ఒక్కడే. ఆయన సృష్టించిన మానవజాతి అంతా ఒక్కటే. ఆయన వారి వైపు పంపిన సందేశం ఒక్కటే - తన అభీష్టాన్ని అల్లాహ్ కు సమర్పించుకోవటం. అరబీ భాషలో ఇలా తన అభీష్టాన్ని మనస్ఫూర్తిగా అల్లాహ్ కు సమర్పించుకోవటాన్నే 'ఇస్లాం' అంటారు. ఈ ఇస్లాం సందేశమే భూమిపై మొదటి మానవులకు అందజేయబడిన సందేశం మరియు తరతరాలుగా వారి తరువాత వచ్చిన ప్రవక్తలందరిచే ఈ సందేశం ధృవీకరించబడింది. ఇస్లాం సందేశంలోని అసలు విషయం ఏమిటంటే – మానవులు కేవలం ఒకే ఒక ఆరాధ్యుడిని ఆరాధించాలి – ఆయన ఆదేశాలకు విధేయత చూపుతూ; మరియు ఏ పద్ధతిలోనూ, ఏ రూపంలోనూ, ఏ ఆకారంలోనూ సృష్టితాలను అస్సలు ఆరాధించకూడదు.

కన్య అయిన మర్యమ్ కు అల్లాహ్ ఆజ్ఞతో జన్మించిన యేసు అనేక అద్భుతాలు చేసి చూపినారు మరియు తమ కంటే ముందు వచ్చిన ప్రవక్తలందరూ పిలిచిన విధంగానే, సృష్టికర్తకు సమర్పించుకోమనే ఆ సందేశం (ఇస్లాం) వైపునకు ఆయన కూడా ఇశ్రాయేలీలను పిలిచినారు. అంతేగానీ, ఆయనే స్వయంగా దేవుడూ కాదు మరియు దేవుని కుమారుడూ కాదు. కానీ ఆయన ఒక మెస్సయ్యా అంటే అల్లాహ్ యొక్క ఒక నిజమైన, ప్రఖ్యాతి చెందిన సందేశహరుడు. తననే ఆరాధించమని యేసు ప్రజలను ఆహ్వానించలేదు; కానీ, ఆ సృష్టికర్తనే ఆరాధించమని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు మరియు ఆయన కూడా స్వయంగా ఆ సృష్టికర్తనే ఆరాధించినారు. ప్రవక్త మోషే బోధించిన తౌరాతు ధర్మశాస్త్రాన్ని ఆయన ధృవపరచినారు. దానికనుగుణంగానే తన జీవితం గడిపినారు మరియు దానిలోని ఏ ఆజ్ఞనూ వదలకుండా, ఆ

ధర్మశాస్త్రాన్నే తు.చ. తప్పకుండా అనుసరించమని ఆయన తన శిష్యులను ఆదేశించినారు. ఈ ప్రపంచాన్ని వదిలి వెళ్ళే ముందు, తను వెళ్ళిన తరువాత అరబ్ దేశంలో రాబోయే అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఆయన తన శిష్యులకు తెలియజేసి, ఆ అంతిమ ప్రవక్త బోధనలను అనుసరించమని వారిని ఆజ్ఞాపించినారు.

జీసస్ ఈ ప్రపంచాన్ని వీడిన తరువాత, కొన్ని తరాలలోనే ఆయన బోధనలు మార్పులు – చేర్పులకు గురైనాయి మరియు ఆయన దేవుడి స్థాయికి లేపబడినారు. 6 శతాబ్దాలు గడిచిన తరువాత, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రావటం వలన, చివరికి యేసుక్రీస్తు గురించిన వాస్తవాలు వాటి అసలు రూపంలో మరల తెలుపబడినాయి మరియు అవి అంతిమ దివ్యగ్రంథమైన ఖుర్ఆన్ లో శాశ్వతంగా భద్రపరచబడినాయి. అంతేకాక యేసు అనుసరించిన మోషే ధర్మశాస్త్ర ఆజ్ఞలు వాటి స్వచ్ఛమైన రూపంలో మరల పునరుద్ధరించబడినాయి. వాటిలోని కలుషితాలు, మార్పులు - చేర్పులు తొలగించబడినాయి. ఇస్లాం అనే పేరుతో, దివ్యంగా నిర్ధేశింపబడిన అంతిమ జీవిత విధానంలో ఆచరణలోనికి వచ్చాయి.

ప్రవక్తల వాస్తవాలు, వారి ఒకే విధమైన ఏకైక ఆరాధ్య సందేశం, మరియు వారు అనుసరించిన జీవిత విధానం మొదలైనవి కేవలం ఇస్లాం ధర్మంలో మాత్రమే వాటి అసలు రూపంలో భద్రపరచ బడినాయి. సర్వలోక సృష్టి మొత్తం మానవజాతి కొరకు అంతిమంగా నిర్ధేశించిన ఏకైక జీవిత విధానం ఇదే. అంతేకాక కేవలం ముస్లింలు మాత్రమే నేడు యేసును మరియు యేసు యొక్క అసలు సందేశాన్ని అనుసరిస్తున్నారు. ఏ విధంగా చూసినా, నేటి ఆధునిక

క్రైస్తవుల జీవిత విధానం కాకుండా ముస్లింల జీవిత విధానమే యేసు యొక్క జీవిత విధానాన్ని అధికంగా పోలి ఉన్నది. యేసు క్రీస్తును ప్రేమించడం మరియు గౌరవించడమనేది ఇస్లాం ధర్మం యొక్క విశ్వాస (ఈమాన్) అంశాలలోని ఒక ముఖ్యమైన అంశం. యేసును విశ్వసించుట యొక్క ప్రాధాన్యతను గురించి అల్లాహ్ ఖుర్ఆన్ లో అనేక చోట్ల నొక్కిచెప్పినాడు. ఉదాహరణకు, ఖుర్ఆన్ లోని సూరహ్ అన్నిసా అనే అధ్యాయంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు:

وَإِنْ مِنْ أَهْلِ الْكِتَابِ إِلَّا لَيُؤْمِنَنَّ بِهِ قَبْلَ مَوْتِهِ وَيَوْمَ الْقِيَامَةِ يَكُونُ عَلَيْهِمْ شَهِيدًا

"మరియు గ్రంథ ప్రజల్లో ఎవడు కూడా అతనిని (ఈసాను), అతని మరణానికి పూర్వం (అతను, అల్లాహ్ యొక్క సందేశహరుడు మరియు ఒక మానవుడని), విశ్వసించకుండా ఉండడు. మరియు పునరుత్థాన దినాన అతను వారిపై సాక్షిగా ఉంటాడు." 4:159

## యేసు పునరాగమనం

క్రైస్తవులు ఎదురు చూస్తున్న యేసు పునరాగమన సంఘటన కూడా ఇస్లామీయ మూలవిశ్వాసాలలోని ఒక ముఖ్యమైన భాగం. అయితే ఆధునిక క్రైస్తవులు నమ్ముతున్నట్లుగా తీర్పు చేయడానికి ఆయన ఈ ప్రపంచానికి మరలిరావటం లేదు. ఎందుకంటే 'తీర్పు' చేసే అధికారం కేవలం అల్లాహ్ కు మాత్రమే ఉంది. యేసును యూదులు చంపలేదని, ఆయన సజీవంగా ఆకాశాలలోనికి పైకెత్తబడినారని ఖుర్ఆన్ బోధిస్తున్నది:

وَقَوْلِهِمْ إِنَّا قَتَلْنَا الْمَسِيحَ عِيسَى ابْنَ مَرْيَمَ رَسُولَ اللَّهِ وَمَا قَتَلُوهُ وَمَا صَلَبُوهُ وَلَـٰكِن شُبِّهَ لَهُمْ ۚ وَإِنَّ الَّذِينَ اخْتَلَفُوا فِيهِ لَفِي شَكٍّ مِّنْهُ ۚ مَا لَهُم بِهِ مِنْ عِلْمٍ إِلَّا اتِّبَاعَ الظَّنِّ ۚ وَمَا قَتَلُوهُ يَقِينًا .بَلْ رَفَعَهُ اللهُ إِلَيْهِ وَكَانَ اللهُ عَزِيزًا حَكِيمًا (4:157-158)

“మరియు వారు: “నిశ్చయంగా, మేము అల్లాహ్ యొక్క సందేశహరుడు, మర్యమ్ కుమారుడైన, ఈసా మసీహ్ ను (ఏసుక్రీస్తును) చంపాము.” అని అన్నందుకు. మరియు వారు అతనిని చంపనూ లేదు మరియు శిలువపై ఎక్కించనూ లేదు, కాని, వారు భ్రమకు గురిచేయబడ్డారు. నిశ్చయంగా ఈ విషయాన్ని గురించి అభిప్రాయ భేదం ఉన్న వారు దీనిని గురించి సంశయగ్రస్తులై ఉన్నారు. ఈ విషయం గురించి వారికి నిశ్చిత జ్ఞానం లేదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. నిశ్చయంగా వారు అతనిని చంపలేదు. వాస్తవానికి, అల్లాహ్ అతనిని (ఈసాను) తన వైపునకు ఎత్తుకున్నాడు. మరియు అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు, మహా వివేకవంతుడూను.” ఖుర్ఆన్ 4:157-158

ప్రవక్త ఈసా అలైహిస్సలాం (యేసుక్రీస్తు) పునరాగమనం గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారని ప్రామాణిక హదీథు గ్రంథంలో నమోదు చేయబడి ఉన్నది: “నాకూ మరియు ఈసా (యేసుక్రీస్తు) కూ మధ్య వేరే ఏ ప్రవక్తా లేరు మరియు ఆయన (భూమిపైకి) తిరిగి వస్తారు. ఆయన మరలి వచ్చినప్పుడు మీరు ఆయనను గుర్తిస్తారు. ఆరోగ్యవంతమైన శరీరం కలిగి, ఎర్రని రంగులో ఆయన ఉంటారు. ఆయన రెండు ముక్కలలో ఉన్న దుస్తులు ధరించి ఉంటారు. నీరు తాకక పోయినా, ఆయన తలవెంట్రుకలు తడిగా ఉంటాయి. ఇస్లాం ధర్మాన్ని స్థాపించటం కొరకు ఆయన జనులతో పోరాడతారు మరియు ఆయన శిలువను

విరిచివేస్తారు, పందిని చంపుతారు మరియు జిజియా[1] పన్నును రద్దు చేస్తారు. ఆయన కాలంలో, అల్లాహ్ ఇస్లాం ధర్మాన్ని వదిలి ఇతర ధర్మాలన్నింటినీ నాశనం చేసివేస్తాడు మరియు యేసుక్రీస్తు వలే నమ్మింపజేసిన నకిలీ యేసు (యాంటీ క్రైస్టు) చంపబడతాడు. యేసు భూమిపై దాదాపు నలుబది సంవత్సరాలు ఉంటారు. మరియు ఆయన చనిపోయినప్పుడు, ముస్లింలు ఆయన కొరకు అంతిమ నమాజు (జనాజ నమాజు) చదువుతారు[2]."

**యేసు పునరాగమనం అంతిమ దినం సమీపించినదని తెలిపే సంకేతాలలోని ఒక దృఢమైన సంకేతం.**

---

1. ఇస్లామీయ ప్రభుత్వ పరిపాలనలో నివసించే ముస్లిమేతరులు, జకాహ్ కు (విధిదానానికి) బదులుగా మరియు ముస్లిం ప్రభుత్వ సైనిక రక్షణా సేవలకు బదులుగా చెల్లించవలసిన పన్ను.
2. సునన్ అబూ దావూద్, 3వ గ్రంథం, హదీథ్ నెం. 4310 మరియు సహీహ్ సునన్ అబూ దావూద్, 3వ గ్రంథం, హదీథ్ నెం 3635 లో ప్రామాణికమైనదిగా పేర్కొనబడినది.

# Bibliography

Arberry, Arthur J., The Koran Interpreted, London: George Allen & Unwin, 1980.

Barr, James, “Abba Isn’t ‘Daddy’,” in Journal of Theological Studies, vol. 39, 1988.

------------, “Abba, Father”, in Theology, vol. 91, no. 741, 1988.

Brayer, Menachem M., The Jewish Woman in Rabbinic Literature: A Psychosocial Perspective, Hoboken, N.J: Ktav Publishing House, 1986.

Burton, John, An Introduction to the Hadith, UK: Edingurgh University Press, 1994.

------------, The Collection of the Qur’an, Cambridge: Cambridge University Press, 1977.

Cragg, Kenneth, The Mind of the Qur’an, London: George Allen & Unwin, 1973.

Deedat, Ahmed, Christ in Islam, Durban, South Africa: The Islamic Propagation Centre, n.d.

Dunn, James, Christology in the Making, London: SCM Press, and Philadelphia: Westminster Press, 1980.

Friedman, Richard, Who Wrote the Bible?, U.S.A.: Summit Books, 1987.

Funk, Robert W., Roy W. Hoover and The Jesus Seminar, The Five Gospels, New York: Polebridge Press, Macmillan Publishing Co., 1993.

Graham, William, Beyond the Written Word, UK: Cambridge University Press, 1993.

Hamidullah, Mohammed, Muhammad Rasullullah, Lahore, Pakistan: Idara-e-islamiat, n.d.

Hasan, Ahmad, Sunan Abu Dawud, (English Trans.), Lahore: Sh. Muhammad Ashraf Publishers, 1st ed., 1987.

Hastings, J., Dictionary of the Bible, New York: Chas. Scribner's Sons, revised ed., 1963.

Hebblethwai, Brian, The Incarnation, England: Cambridge University Press, 1987.

Hick John, ed., The Myth of God Incarnate, London: SCM Press Ltd, 1977.

------------, The Metaphor of God Incarnate, London: SCM Press Ltd, 1993.

Hillman, Eugene, Polygamy Reconsidered: African Plural Marriage and the Christian Churches, New York: Orbis Books, 1975.

Hornby, A.S., The Oxford Advanced Learner's Dictionary, England: Oxford University Press, 4th ed., 1989.

Khan, Muhammad Muhsin, Sahih Al-Bukhari, (Arabic-English), Lahore: Kazi Publications, 6th ed., 1986.

Gibb, H.A.R. and J.H. Kramers, Shorter Encyclopaedia of Islam, Ithaca, New York: Cornell University Press, 1953.

Maccoby, Hyam, The Myth-maker: Paul and the Invention of Christianity, New York: Harper & Row, 1987.

Mayfield, Joseph H., Beacon Bible Commentary, Kansas City: Beacon Hill Press, 1965.

Moule, C.F.D., The Origin of Christology, U.K.: Cambridge University Press, 1977.

Mufassir, Sulayman Shahid, Biblical Studies from a Muslim Perspective, Washington: The Islamic Center, 1973.

------------, Jesus, A Prophet of Islam, Indianapolis: American Trust Publications, 1980.

Nicholson, Reynold A., Literary History of the Arabs, Cambridge: Cambridge University Press.

Philips, Abu Ameenah Bilal, The Purpose of Creation, Sharjah, U.A.E.: Dar Al Fatah, 1995.

Ramsey, Michael, Jesus and the Living Past, UK: Oxford University Press, 1980.

Ruether, Rosemary R., ed., Religion and Sexism: Images of Woman in the Jewish and Christian Traditions, New York: Simon and Schuster, 1974.

Spray, Lisa, Jesus, Tucson, AZ : Renaissance Productions, 1987

Siddiqi, Abdul Hamid, Sahih Muslim, (English Trans.) Lahore: Sh. Muhammad Ashraf Publishers, 1987.

The New Encyclopaedia Britannica, Chicago: Encyclopaedia Britannica, Inc., 15th Edition, 1991.

The World Book Encyclopedia, Chicago: World Book, Inc., 1987.

# రమదాన్ సాంస్కృతిక పోటీ షరతులు

1. క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు ఈ పుస్తకంలో నుండే సరైన జవాబు ఎన్నుకోవలెను.

2. మీ సమాధానములను రబ్వహ్ ఆఫీసులో స్వయంగా గాని లేదా, telugu@islamhouse.com కు ఈ మెయిల్ ద్వారా గాని లేదా, p.o.box 29465, Riyadh 11457 కు ఉత్తరం ద్వారా గాని 29/10/1431 హిజ్రీ – 08/10/2010 లోపుగా చేర్చవలెను.

3. మీ పేరు, ఫోన్ నెంబరు, ఈమెయిలు, మొబైల్ నెంబరు స్పష్టంగా వ్రాయవలెను.

4. ఇన్షా అల్లాహ్ విజేతల పేర్లు రబ్వహ్ ప్రచార కేంద్రంలో 1431హి దిల్ ఖాయిదహ్ (నవంబరు 2010) నెలలో ప్రకటింపబడును. www.islamhouse.com లో అన్ని భాషల ఫలితాలు ఉంచబడును.

5. మీ సమాధానములను స్పష్టమైన చేతి వ్రాతలో గాని లేక నీటుగా టైపు చేసి గాని పంపవలెను. ప్రతి ప్రశ్న యొక్క క్రమసంఖ్య మరియు దాని జవాబు (a,b,c,d,e లలో సరైన జవాబు) సూచిస్తే సరిపోతుంది. ఉదా: 1 – a, 2 – b,

6. చీటింగ్ ఇస్లాంలో నిషేధించబడినది. మక్కీకి మక్కీ ఒకేలా ఉండే సమాధానాలు అనర్హమైనవిగా పరిగణింపబడును.

7. విజేతలు బహుమతులు తీసుకోవటానికి 1431హి దిల్ హజ్జ్ నెల 29వ తేదీ ఆఖరి రోజు. (కారణాలేమైనాసరే) **దీని తర్వాత విజేతలు బహుమతి పొందే హక్కును కోల్పోతారు**

**బహుమతులు**

1. మొదటి బహుమతి : 1,500 సౌదీ రియాల్స్
2. రెండవ బహుమతి : 1,250 సౌదీ రియాల్స్
3. మూడవ బహుమతి : 1,000 సౌదీ రియాల్స్
4. నాలుగవ బహుమతి : నాలుగు నుండి పదవ విజేత వరకు – ప్రతి ఒక్కరికి 300 సౌదీ రియాల్స్ i.e., 7x300SR
5. ఐదో బహుమతి : పదకొండు నుండి ఇరవైవ విజేత వరకు – ప్రతి ఒక్కరికి 200 సౌదీ రియాల్స్ i.e., 10x200SR

## ప్రశ్నలు

1. మార్కు, మత్తయి, లూకా, యోహాను గ్రంథ రచయితలు ఎవరు?

   a) ఎవరికీ తెలీని అజ్ఞాన వ్యక్తులు
   b) జీసస్ సహచరులు మాత్రం కాదు
   c) తమ రచనలు ప్రామాణికత పొందుట కొరకు జీసస్ సహచరుల పేర్లను వాడుకున్న ఇతరులు.
   d) వేరే అజ్ఞాన పండితులచే వాటికి ఆ పేర్లు ఇవ్వబడినవి.
   e) పై వన్నీ సరైనవే

2. క్రింది వాటిలో ఏది సరైనది?

   a) బైబిలు పండితులలో పాత నిబంధన మరియు గోస్పెలు గ్రంథాల రచయితల గురించి సందేహాలున్నాయి.
   b) వివరణలకు అందని అనేక వ్యత్యాసములు పాత మరియు క్రొత్త నిబంధనలలో ఉన్నాయి.
   c) పాత మరియు క్రొత్త నిబంధనల గ్రంథకర్తృత్వం ప్రశ్నార్థకమైనది.
   d) పైవన్నీ సరైన జవాబులే
   e) పై వాటిలో ఏదీ సరైన జవాబు లేదు

3. ప్రపంచం నలుమూలల నుండి వివిధ కాలాలకు చెందిన 42 వేల ప్రతులను ఒకచోటకు చేర్చి, క్షుణ్ణంగా పరిశీలించగా, వాటిలో అసలెలాంటి వ్యత్యాసాలూ గుర్తించబడలేదు – ఈ పరిశోధన ఏ దివ్యగ్రంథం పై చేయబడింది:

a) ఖుర్ఆన్

b) పాత నిబంధన

c) క్రొత్త నిబంధన

d) పైవన్నీ సరైన జవాబులే

e) పై వాటిలో ఏదీ సరైన జవాబు లేదు

4. జీసస్ ఎవరు మరియు ఆయన యొక్క అసలు సందేశం ఏమిటి అనే ముఖ్యాంశాలు నిర్ధారించటానికి, క్రింది వాటిలో ఏ దివ్యగ్రంథం ప్రామాణికంగా ఉపయోగపడుతుంది?

a) పాత నిబంధన

b) క్రొత్త నిబంధన

c) పై రెండు జవాబులూ సరైనవే

d) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

5. ఖుర్ఆన్ కంటే పూర్వం అవతరించబడిన దివ్యగ్రంథాలన్నీ -

a) అవి అవతరించిన నాటి అసలు రూపంలో లేవు

b) తమ అభీష్టాలకు అనుగుణంగా ప్రజలు వాటిని మార్చివేసినారు

c) పై రెండు జవాబులు సరైనవే

d) పై రెండు జవాబులు సరైనవి కావు

6. ఖుర్ఆన్ మరియు బైబిలు -

a) జీసస్ ఒక సందేశహరుడనీ మరియు ఒక ప్రవక్త అనీ ధృవీకరిస్తున్నాయి

b) జీసస్ దైవత్వాన్ని తిరస్కరిస్తున్నాయి

c) ఉయ్యాలలోనుండే మాట్లాడటం వంటి జీసస్ యొక్క అనేక మహిమలను ధృవీకరిస్తున్నాయి

d) పైవన్నీ సరైన జవాబులే

e) పైవాటిలో a మరియు b మాత్రమే సరైన జవాబులు

7. జీసస్ ఏదైనా మహిమ చేసినప్పుడు, దాని గురించి ప్రజలకు ఇలా తెలిపేవారు

a) ఈ మహిమను స్వయంగా నా శక్తిసామర్థ్యాలతోనే చేస్తున్నాను

b) ఈ మహిమ సర్వలోక సృష్టికర్త అనుమతితో జరుగుతున్నది

c) ఈ మహిమలు నా దైవత్వానికి స్పష్టమైన నిదర్శనాలు

d) పై వన్నీ సరైన జవాబులే

e) కేవలం a మరియు c మాత్రమే సరైన జవాబులు

8. బైబిలు ప్రకారం, అతి తక్కువ రొట్టెతో ఎంతో మంది భుజించేటట్లు చేయటం, అంధులకు దృష్టి ప్రసాదించటం మరియు మృతులను తిరిగి లేపటం వంటి మహిమలను ఎవరు చేసినారు

a) జీసస్

b) ఎలీషా

c) మోసెస్

d) కేవలం a మరియు b మాత్రమే సరైన జవాబులు

e) పై వన్నీ సరైన జవాబులే

9. క్రింది వాటిలో ఏది జీసస్ దైవత్వాన్ని నిరూపిస్తుంది

a) ఆయన అల్ఫా మరియు ఒమెగా. భూమిపై రాక మునుపై ఉనికిలో ఉన్నాడు
b) 'దేవుని కుమారుడు' అనే ఉపనామము మరియు దేవుని అవతారం అని గుర్తింపబడటం
c) సహచరులచే ఆయన ఆరాధింపబడటం
d) ఆరంభంలో ఉండిన 'వాక్కు' ....
e) పై వన్నీ సరైన జవాబులే
f) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

10. చర్చీ ఆఫ్ ఇంగ్లండు సుప్రసిద్ధ బిషప్పులలో, ఇంగ్లండులోని దుర్హామ్ చర్చీ బిషప్ రెవరెండు ప్రొఫెసర్ డేవిడ్ జెన్కిన్సు ఇలా ప్రకటించినాడు ...

a) జీసస్ దేవుడు
b) జీసస్ దేవుని కుమారుడు
c) జీసస్ దేవుడు కాదు
d) కేవలం a మరియు b మాత్రమే సరైన జవాబులు
e) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

11. జీసస్ సందేశంలో బోధింపడిన ధర్మం; వాస్తవమైన ఏకైక సృష్టికర్త ఆదేశాలకు విధేయత చూపుతూ, ఆయన అభీష్టానికి పూర్తిగా సమర్పించుకోవటం

a) పై వాక్యం అసత్యమైనది

b) పై వాక్యం సత్యమైనది

c) జీసస్ సహచరుడినని దావా చేసిన పౌలు, క్రమంగా జీసస్ బోధనలను మార్చివేసినాడు.

d) ప్రవక్త మోసెస్ మరియు పూర్వ ప్రవక్తల చట్టాల్ని రద్దు చేయటమే జీసస్ యొక్క అసలు లక్ష్యమైన ఉండినది.

e) కేవలం b మరియు c మాత్రమే సరైన జవాబులు

12. జీసస్ ఈ లోకాన్ని వీడిన తరువాత, ఆయన సందేశం మార్పులు చేర్పులకు గురైనది. దీనికి ముఖ్యకారణం

a) జీసస్ బోధించిన స్వచ్ఛమైన మరియు సులభతరమైన సందేశాన్ని, పౌలు వంటి జీసస్ సహచరులు క్లిష్టమైన త్రిత్వ సిద్ధాంతంగా (ట్రినిటీ) మార్చివేయటం

b) జీసస్ అనుచరులు జీసస్ మరియు ఆయన తల్లి మేరీమాతల ఆరాధనను ధర్మసమ్మతం చేయటం

c) ఆయన అనుచరులు దైవదూతలు మరియు సెయింటుల ఆరాధనలను ధర్మసమ్మతం చేయటం

d) పై వన్నీ సరైన జవాబులే

e) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

13. "పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమి క్రింద నీళ్లయందే గాని యుండు దేని రూపమునయినను విగ్రహాము నయినను నీవు చేసికొనకూడదు. వాటికి సాగిలపడకూడదు. వాటిని పూజింపకూడదు."

a) ఇది నిర్గమకాండములో తెలుబడిన దివ్యోపదేశం
b) అంచెలంచెలుగా సృష్టికర్త ఆరాధన బలహీనపడి, సృష్టితాల ఆరాధనలోనికి దారితీయకుండా ఉండటానికే దేవుడి చిత్రపటాల, విగ్రహాల తయారీ నిషేధించబడినది
c) దేవుడి విగ్రహాల మరియు చిత్రపటాల వాడకం తొలికాలపు క్రైస్తవులచే తీవ్రంగా వ్యతిరేకించబడినది
d) క్రైస్తవ ధర్మం యొక్క ఆరంభ కాలంలో జీసస్, సెయింటుల విగ్రహాలు మరియు చిత్రపటాలు తీవ్రంగా వ్యతిరేకించబడినాయి.
e) పై వన్నీ సరైన జవాబులే

14. క్రింది వాటిలో ఏది సరైనది కాదు

a) ప్రవక్త బోధించిన ఉపదేశాలకు మార్పులు – చేర్పులు చేయటం ధర్మసమ్మతం కాదు
b) ప్రవక్త కాలం తరువాత ఆయన బోధించిన ధర్మంలో మార్పులు చేర్పులు చేయటమనేది షైతానుచే ప్రేరేపించబడిన చర్య
c) సృష్టికర్త ఆదేశాలను మానవాళికి అందజేయటమే ప్రవక్తల ముఖ్యకార్యం. సృష్టికర్తను ఆరాధించే పద్ధతిని ప్రవక్తలు లేకుండా ప్రజలు తెలుసుకోలేక పోయేవారు
d) పై వన్నీ సరైన జవాబులే
e) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

15. క్రింది వాటిలో ఏది సరైనది కాదు

a) జీసస్ కాలం గడిచిన 5 సంవత్సరాల తరువాత, తారసుకు చెందిన సౌలు (రోమను పేరు పౌలు) జీసస్ సందేశాలను మార్చటం ప్రారంభించినాడు
b) రోమను సిద్ధాంతాలను పౌలు ఎక్కువగా గౌరవించేవాడు మరియు తన రోమను జాతీయతపై చాలా గర్వపడేవాడు. అలాంటి పౌలు తీవ్రప్రయత్నాల కారణంగా, చర్చీ యూదేతర పద్ధతిని అవలంబించసాగింది.
c) పౌలు, జీసస్ బోధనలను భద్రపరచటానికి బదులు హెలెనిక్ సిద్ధాంతాలలోనికి మార్చివేసినాడు
d) పై వన్నీ సరైన జవాబులే
e) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

16. క్రింది వాటిలో జీసస్ బోధించిన మరియు స్వయంగా ఆచరించిన ఏయే ఉపదేశాలను, తరువాత కాలంలో చర్చీ క్రమంగా వదిలివేసింది.

a) ప్రవక్త అబ్రహాంను అనుసరిస్తూ, జీసస్ కు జరిగిన సుంతీ సంప్రదాయం
b) ప్రవక్త మోసెస్ ధర్మాదేశాలను అనుసరించి జీసస్ పంది మాంసాన్ని బహిష్కరించటం.
c) జీసస్ మరియు తొలికాలపు ఆయన అనుచరులు సృష్టికర్త తెలిపిన పద్ధతిలోనే జంతువులను వధించటం
d) జీసస్ మద్యపానాన్ని బహిష్కరించటం
e) పై వన్నీ సరైన జవాబులే

17. వడ్డీ

a) జీసస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించినారు
b) తౌరాహ్ లో నిషేధించబడినది. 'నీవు వెండినే గాని ఆహార ద్రవ్యమునే గాని, వడ్డికి వేయబడు దేనిని నీ సహోదరులకు వడ్డికియ్యకూడదు.' ద్వితీయోపదేశకాండము 23:19.
c) యూదులు దీని తరువాతి వచనంలో, యూదేతరుల నుండి వడ్డీ తీసుకోవటాన్ని ధర్మసమ్మతం చేసుకున్నారు
d) ఖుర్ఆన్ లోని 2:278 వచనంలో వడ్డీ పూర్తిగా నిషేధించబడినది. అందుకని ముస్లింలు వడ్డీతో సంబంధంలేని ఇస్లామీయ బ్యాంకు వ్యవస్థను తయారు చేసుకున్నారు.
e) పై వన్నీ సరైన జవాబులే

18. క్రింది వాటిలో ఏది సరైనది

a) జీసస్ పైకి లేపబడిన తరువాతి తరాలలో, ఆయన బోధనలు కలుషితం చేయబడి, ఆయనను సృష్టికర్త స్థాయికి చేర్చినారు.
b) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిన తరువాత, జీసస్ గురించిన అసలు నిజం మరల వెలుగులోనికి వచ్చినది మరియు అది ఇక ఎన్నటికీ కలుషితం కాని విధంగా ఖుర్ఆన్ లో భద్రపరచబడినది.
c) జీసస్ అనుసరించిన మోసెస్ ధర్మాదేశాలు వాటి అసలు రూపంలో, మరల కలుషితం కాని విధంగా పునరుద్ధరించబడి, అంతిమంగా అవతరించబడిన ఖుర్ఆన్ మరియు ఇస్లామీయ జీవన విధానం రూపాలలో జాగ్రత్తగా భద్రపరచబడినాయి.

d) ప్రవక్తల గురించిన వాస్తవికత, వారి ఒకే విధమైన సందేశం మరియు వారి జీవన విధానం మొదలైనవి ప్రామాణికంగా కేవలం ఇస్లాంలోనే భద్రపరచబడటం వలన, ముస్లింలు మాత్రమే అంతిమ ప్రవక్త బోధించిన విధంగా అబ్రహాం, మోసెస్, జీసస్ మొదలైన ప్రవక్తలను మరియు వారి అసలు బోధనలను అనుసరించి జీవితం గడుపుతూ, సృష్టికర్తకు విధేయతగా సమర్పించుకుని జీవితం గడుపుతున్నారని స్పష్టమవుతున్నది

e) పై వన్నీ సరైన జవాబులే

19. జీసస్ హత్య గావించబడనూ లేదు మరియు శిలువ వేయబడనూ లేదు, అయితే సృష్టికర్త ద్వారా సజీవంగా స్వర్గంలోనికి లేపుకోబడినారు – ఈ ప్రకటన ఏ గ్రంథంలో ఉన్నది?

a) పాత నిబంధన
b) క్రొత్త నిబంధన
c) ఖుర్ఆన్
d) పై వన్నీ సరైన జవాబులే
e) పై వాటిలో ఏదీ సరైన జవాబు కాదు

20. జీసస్ (అలైహిస్సలాం) గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపినారు –

a) ఇస్లాం ధర్మాన్ని స్థాపించేందుకు జీసస్ ప్రజలతో యుద్ధం చేస్తారు, శిలువను విరిచేస్తారు, పందిని చంపుతారు.

b) ఆయన కాలంలో, ఇస్లాంను వదిలి ఇతర ధర్మాలన్నింటినీ అల్లాహ్ నాశనం చేసివేస్తాడు
c) జీసస్ యాంటీ క్రైస్టు (క్రీస్తు విరోధిని) ను చంపుతారు
d) జీసస్ ఈ భూలోకంలో 40 సంవత్సరాలుండి, ఖుర్ఆన్ బోధనలను అనుసరిస్తూ జీవిస్తారు మరియు ఆయన మరణించినప్పుడు, ముస్లింలు ఆయన జనాజ నమాజు చేస్తారు
e) పై వన్నీ సరైన జవాబులే

సమాధాన పత్రం:

పేరు: తండ్రిపేరు:

మొబైల్ నెం: ఈమెయిల్:

చిరునామా:

రియాద్ లో లేని వారు IBN నెంబరుతో సహా తమ బ్యాంకు వివరములు స్పష్టంగా వ్రాయవలెను.

సమాధానములు:

| | |
|---|---|
| 01: - | 11: - |
| 02: - | 12: - |
| 03: - | 13: - |
| 04: - | 14: - |
| 05: - | 15: - |
| 06: - | 16: - |
| 07: - | 17: - |
| 08: - | 18: - |
| 09: - | 19: - |
| 10: - | 20: - |

ఇవ్వబడిన వాటిలో నుండి కేవలం మీ జవాబును సూచించే అక్షరాన్ని (A, B, C, D, E లలో నుండి) మాత్రమే వ్రాస్తే సరిపోతుంది, జవాబు మొత్తం వ్రాయనక్కరలేదు.